సీ॥ గంభీరభీకర గర్జారవంబున బ్రహ్మాండభాండ కర్పరమువగుల
చంచలసటాచ్ఛటా చలనసంజాత ప్రచండవాతాహతిన్ కొండలగదల
కాలానలాక్షిల కీలాభజిహ్వ ప్రభావళింజగమెల్ల చేవ్రరింప
తళుకొందు భాను ప్రస్ఫుటనఖచ్ఛాయలు మొలమిన్కుడు లనువెన్నెలలుగాయ

గీ. [illegible] భాగంబునను
[illegible] నా [illegible]
[illegible]

గీ. [illegible] దనుజనాథు
[illegible] దాటితి
[illegible]

మ. [illegible]
[illegible] చేసి హింసించి [illegible]
[illegible]
[illegible].

వచ. అని పలికిన రమాదేవియు [illegible]-

సీ. ప్రళయప్రభాకర [illegible] గాని ఘోర [illegible] మోహముగాదు
జ్వాలనుద్దీపితులు నావెలయుచున్న [illegible] మూర్తి ప్రసన్న భాసురముగాదు
భయద [illegible] గానరాదు
భీమదంష్ట్రాయుతాఖిల [illegible] ముగాని చిరునవ్వు నుంచుక నరయరాదు
ఇట్టి [illegible] దేవి [illegible] యదియుగాదు
యిపుడు [illegible] శాంతించు నెటుక [illegible] దేవి [illegible]

వచ. అంత కమలాసన, రుద్ర, దేవేంద్ర, ఋషి, పితృదేవత, సిద్ధ, సాధ్య
విద్యాధర భుజంగ మనుగంధర్వ చారణయక్షకిన్నరకింపురుష వైతాళి
కాదులు నరహరిం బ్రార్థించి నిరాశులైన ప్రహ్లాదుం [illegible]-

గీ. [illegible] నరహరి [illegible]! మనకు భయపడువాడనే వినుము
[illegible]; మాయ [illegible] మహిమ కేమి! జడియుదే గాని
[illegible]

వచ. అంత శ్రీహరి ప్రసన్నుండై ప్రహ్లాదునకు వరంబులొసంగి అంతర్ధా
నము [illegible] యోగీంద్రు డెరిగించిన విధి
శ్రీమహాభాగవతంబునకు రత్నప్రాయంబగు సప్తమస్కంధము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.



శ్రీరస్తు—శుభమస్తు.

శ్రీ కృష్ణపరబ్రహ్మణేనమః.

శ్రీ కృష్ణ భాగవతము.

(హరికథ) అష్టమ స్కంధము

———౧.———

౧. గజేంద్రమోక్షము.

సీ॥ ఘనతనొప్పారు త్రికూటాద్రి యనునొక్క
పర్వత మున్నది పాలకడలి
పొంగుచు దివ్యమగు సెలయేరుల
కిన్నరాళిచెలంగు చున్నదంబు॥

వచ॥ వెండియు సమ్మోహకరంబు మాతులుంగ లవంగలుంగ చూత కేతకీ మందార భల్లాత కామ్రాతక సరళపనస బదరీవకుళ మందారజంబీర వటాల కుటజకురువక కురువక కోవిదార నారికేళ ఖర్జూర జంబు మొదలగు నానావిధ వృక్షసమూహ సంయుతంబును తుహినకర కాంత వజ్ర వైడూర్య నీలగోమేధిక పుష్యరాగ మనోహర కనక కలధౌత శిఖరంబును సింహగజగవయ గండభేరుండ ఖడ్గకంఠీరవ శరభ శార్దూల శశచమర శల్యభల్లూక సారంగ వృకవరాహ మహిష మర్కట మహోరగ మార్జాలాది మృగసంకుల సంరంభ సంయుతంబును నై వెలయునద్దాన-

మంజ—కరిణీసంఘము నాథుండై । యొకగజరాజం దలరారుచు
వరబలసాహాయ్యంబున । వనమృగవర్గంబును దగమీరుచు

[illegible]

సీ॥ ఫలపుష్పసమూహంబు [illegible] ఘల్లాకములు గుహాపటల [illegible]
[illegible]ములు [illegible] కోటులు అడవి [illegible] చయము
[illegible] కంటకిములబాలికపికులమ్ము
[illegible]కములు [illegible] నెమిళులెల్ల
[illegible] సర్వజంతులెంతో [illegible]
[illegible] కొలచుగాంచి [illegible]
[illegible]
[illegible]

[illegible]

ప॥ జలములవిరిగ జములుకను । కలకలంబు [illegible] । జల ।
అ॥ పలు తెరగుల తరగలుచివి । [illegible]మును । జల ।
2 కడుభయంకరంబుగ [illegible] రవమునప్పుడు
చెడి నక్రగ్రాహకోటి । చెదిరి పలుగెలంకులజన । జల ।

సీ॥ తనకుంభకాంత్య తరుణోదయంగనా జనస్తనంబులు పైట చాటుజేర
తనయానలగ్న నిదానంబుగని యువతీయానముర్వినం జెలనుగోర
తనవంతరుచిగని తలిరుబోడుల హాస మాముఖచంద్రుని యందజేర
తనకరంబులకాంతి గనుగొని బాలల తొడలు మెఖలకాంతి తోడజేర
దనరదిగ్గజరాజ [illegible] నిరంతు
[illegible] జలధినుండి
[illegible]
[illegible] నాగజముగు ।

మంజ—తనుచుట్టినమకరంబుతో । జంపఁదలచి యమ్మదగజంబు
పెనుబలమున పదకరములఁ । దాఁకింపఁగ నాజలచరంబు॥

వచ. పట్టినపట్టును విడకున్న నాజలచరద్వయంబు నన్యోన్యజిగీషాయత్త
చిత్తంబున సహస్రాబ్దంబెక్కుడినంబులు పోరిన—

గీ। అన్నపానీయములు లేమినలసిగజము । చిక్కె సగమయ్యె జలచరంబుక్కు
మిగిలె; స్థానబలమున నెవ్వారికైన స్థాన । బలమె బలముగుతన భుజ
బలముతగదు।

వచ। అంతనగ్గజేంద్రుఁడు సమ్మోహితుఁడై నీరాటంబునకోడి తనరక్షణకుకర్త
శ్రీమన్నారాయణుఁడె యని తలంచి కరంబెత్తి భక్తిరసావేశంబున—

పూర్వికల్యాణి—చతురశ్రగతి.

ప। కరుణించవరా । కనకచేలా ॥క॥

అ। పరమోదారా । స్వామి శ్రీహరి ॥క॥

1 జలచరమునకుచిక్కి । చావనుంటినిటు
తలచినోప్పునింక । ధామోద్ధారి ॥కరు॥

మ॥ బలమారస్నగిలెన్ తలంబులెడలెన్ ప్రాణానిలంబుల్ నిషూ
ర్పులు హెచ్చెన్ తనువన్నసన్నగిలె మూర్ఛాదేహికముల్ గ్రమ్మె బం
ధులు సర్వుల్ చనిపోండు చోటులకు తోఁతోఁ నన్నురక్షింపు శ్రీ
లలనాధీశ త్వమేవ యద్గ్య నయితిన్ లక్ష్మీసమేతంబుగాన్॥

మంజ—అలవైకుంఠపురంబునవగరులో । అతులపూవసంబునను
జలజేక్షణలక్ష్మీదేవితో । సౌఖ్యంబు గనుచుండగను
2 కాసారంబుననుండియేన్చు । నగ్గజపతి మొరవినుపింపఁ
చేసెదనాహేయంబని । హరిలేచెను జనయనుకంపన్॥

అఠాణా—రూపకం.

ప॥ వడిచనుదెంచెను శ్రీహరి । వారణపతిగాపాడగ ॥వడి॥

అ। కడువడిరమచేలచెరగు । కరమునవగిలినవీడక ॥వడి॥

1 సిరికిఁజెప్పకచక్రము । చేతదాల్చి కురువడితన
పరివారంబునుజీరక । వైనతేయుపయి నెక్కక ॥వడి॥

వి తనవెంటన్ దిరుగాడిన దనుజవరోధ జనంబా
వెనుకనునక్రందుస్త వెను వెంటన్ పాదక్రములురా ॥వడి॥

వ॥ ఇట్లు మహేంద్రుడు హరిశాపాదంబునవిూడించి గజేంద్రుని వెనుకకుముని
సహస్రనేత్రుండై యారిని—

మంజ—మకరంబుచుడు హాహుమూతిగజపతిని । మనుపుమనుచుచక్రంబు
మకరాలయమున వైచినమొసలిని । మర్దించెనుసర్వక్రంబు॥

కం॥ ఆ కాటంబువిహాతమైనయా గ్రాహంబు హూహూ యనుగంధర్వా
కారంబునవడి వెలువడి శ్రీరమణీనాథునిగడి చేరెనుదివికిన్॥

వచ॥ గజపతియును యింద్రద్యుమ్ను నామ భూపాలుండై విష్ణునిం బ్రా
ర్థించి పాండ్యదేశంబునకధిప. హరిలక్ష్మీసహితుండై గరుడ
వాహనం బెక్కించి వైకుంఠంబునకు జనిన ఇట్టివిష్ణుమహారాజ్య శుకునిం
జూచి ఆమహారాజ కేశవుని గజపతికంబువె సనకుకుండిట్లనియె—

మ॥ ధరణీనాథుండు పూర్వము యింద్రద్యుమ్న భూపాలుడై
స్వర్గసంభూమిద్వయ దత్తచిత్తమున కశ్వాద్యాగ సంయుక్తి మా
నరతిన్నుంచనగస్త్యమునియ్యేడకురా నాతండు కోపండై తం
చరుడాయత్తత శాపమిచ్చెన్నృపుడిట్టు గజంబౌనటుల్॥

వచ॥ ఆశాపంబీహరి దర్శనస్పర్శనంబున దీరె. అవగాక సముద్రమథనం
బున శ్రీహరి గావించిన లీల లవంతంబుల నవిరుకింగించుమనన వ్యా
సాత్మజుండిట్లనియె—

సీ॥ వాసవునకు దుర్వాసుడొక్కపుడేగు మంజులపుష్పదామంబొసంగ
సద్దానినైరావతాగ్రకుంభస్థలి నుంచగానదిదాని ద్రుంచివైచె
మునికోపితుండై యిట్టులనియె స్వర్లోక సంపదలంబునిధియందుబడునటంచు
నదికతంబుగ లోకమైశ్వర్యములబాసి కాటకంబున గడు గాసిలగని
దితిజులమరావతిం బట్టి గలిసిహీను
లగుచు దారసులారమా మగని చేరి
విష్ణుని మునుకొప్ప శ్రీరాద్ధవిభవగతుల
తమవిపత్కథలు నిక్కుకనియె.

మంజ—సురలందరు తన్మధనో। పాయము మురవిరోధివలన ॥ .
నెరిగివెలిజలనుడాసి । వైరమువిమరచి మైత్రికలనై

వచ॥ మంచిగావించుకొని యందరుంగలసి మందరాచలంబతియత్నంబున పెకలించి తెచ్చి క్షీరాబ్ధియందునిచి వాసుకినింబట్టి రజ్జువుగానమర్చి ఓషధులువెక్కుటినందువైచి సర్పశిరంబు దనుజులును, పుచ్ఛంబు నమరులునుబట్టి, బలంబుమని, కుడియెడమల, యెడమకుడికిందిప్పు చుండ శేషుండుబాధభరింపజాలక తోకలాగికొన దేవతలచేతులు జారి మందరగిరియుఅంబునుగ జలంబులమునింగె. నంత దేవాసురులు వెలవెలంబోయి చేయునది లేకముకుందుని ప్రార్థింప నతండు కూర్మా కృతిందాల్చి మందరంబు పెకలు వైచరించి పైకిలేపిన—

చ॥ సురలసురుల్ పయోనిధిని చుట్టి మధింపజనించినట్టి భీ
కరతరకాలకూటమును గాంచిభరించి ముఖాముఖెల్ల ని
ర్జరులునుతింప శంభునుబిరాన విసంబునుమింగిలోకముల్
కరుణదలిర్పగాచిహరి గౌరవపూజలునందియేగినన్॥

వచ॥ హాలాహలాపహరణానంతర మప్పాలకుప్పయందు యజ్ఞిజనరక్షణా సక్తినమృతంబు జల్లుజల్లునజల్లించు స్తనచతుష్కంబుగలవేల్పుటావు దవ్వుజనించె. దానినిండమయాగాది కంబులకువలయు సంచారంబు లొసగుననుపేరాసం దేవమునులుచేపట్టిరి. ఆపైవిపక్షయుతయగుచు నుచ్చైశ్శ్రవంబను హయరాజంబును నాపెరుందకల్పవృక్షమును నా పైని శ్వేతకాంతుల నెవదజల్లునైరావతంబను మదగజంబును, అమిత సుందరులగు రంభోర్వశీమేనకాద్యప్సరసాతండంబును, శీతకరుండును జనించి రనంతర మప్పాలవెల్లిలో—

సీ॥ తేటలాకరినాచుదాటులానీలంపు గూటులాకరిమబ్బుదాటులొకొ
కల్వలాకరిపుల్లు చెల్వలానెరిమీను చెల్వలాతుమ్మెద చెల్వలొకొ
పంకులాబంగారుగిండులా కొండమ్మిచెండులా జక్కవగండులొకొ
మించులాపవడపుసంచులాదిక్కులమించులా హరిదీవసంచులొకొ

యశము కీర్తి లోకమున మాకు యెంతయు నొసఁగి
కుశలముగను సౌఖ్యకాంతి కలుగఁ జేయు
సత్యలోకైకనాథ శ్రీనాథుఁడైన
శ్రీలవెలసిన తోయజాక్షుఁ దలఁతు

రాగ — పతశ్రి ౭

ప॥ పరిణయమాడెను శ్రీకృష్ణుఁడు భూమిజాసుదతిని। పాండవవంశాగ్రణీజనవర॥ పరి

అ॥ సురముని నికరము జోహారనగా । సురకాంతలు పైసేసలు జల్లఁగ ॥పరి॥

చి॥ మురిసె బంధువులు మెల్లఁగ । తోరపుమోతలు లోకంబులనిండఁగ
పరమాత్ముఁడు జగన్మాతయని । భక్తజనులమది యుల్లసిల్లఁగ ॥పరి॥

చ॥ జగములకన్నులపండువగు చక్రియు జానకియు మాతనిందరకు
దగదనుచు మోహనంపు వాద్యములెల్ల సంపదల్
మరుగుచెలంగె నాకమున మంజులమై తగు కోలాహలంబు వా
నాగినిజ నష్టరాజ్య మునమొందెను సజ్జనకుసుమభక్తితో॥

వచ॥ ఆపై నాసముద్రంబున నారాయణుఁడు నామంబున పెద్దమ్మజన్మించె
నావల కొంతతడవు దనువ-

అఠాణ — రూపకం.

ప॥ పుట్టెనమృతకలశమును । చేపట్టి ధన్వంతరి పుట్టె॥

అ॥ పట్టినామము పీతాంబర । ముట్టిపడఁగ నవయవ్వను

చి॥ పట్టియున్నతోరస్కుఁ । డగు శాస్త్రం సమరవెజ్జ
డిట్టాయుర్వేదపావనుఁడు । దీర్ఘబాహాంతమలయూర్తి॥ పుట్టె॥

౨ చిక్కిలికె తటకమున సుర లొక్కమొగిని నిక్కమాక
రక్కసు లమృతముపికి । చిక్కింతు మని యనితలంప

చి॥ నొక్కటబాములుసర్వముచుం । దోలనెను నాకటంచు
తక్కక వాసుకిదలంప । తామరసాక్షుఁడు మెచ్చఁగ ॥ పుట్టె॥

వచ॥ అయ్యమృతకలశం బసురులు లాగికొని సురలకీయ రెండు తెగలకు
పోరుల సమయంబయ్యె. నంత శ్రీహరి-

గీ॥ అమరకుండల కేయూర హారకంక
ణాదులై పాదమంజీర నాదమొలయ
నల్ల వన్నెలపద్మ దళాక్షుడసుర
పతులనడిగింప నాడురూపంబుదాల్చె॥

మ॥ ఇటులనోమ్మోహినిరూపమూని దనుజాళిన్మాయలో ముంచి యా
ఘటముంగైకొని మాయభావమునుచుం గాడంచి వాల్గాపులం
దిటముల్ దూల్చి సుధాళికింపోక కొలంకింజాక్షి సర్వంబు మీ
కిటుపైతావగ బోతునంచని యమ ర్త్యశ్రేణి కిన్నిట్లనున్॥

మంజ—అమరులార మీరంపకొక్కయెడ। నధివసించవలయు
కరిమత నమృతము పంచిమీకిడెద గాన దావవలయు॥

వచ॥ అని అమృతంబంతయు సురలకే పంచుచుండ. రాహు కేతువులను రక్కసులుగ్రహించి సురలలో మారురూపంబుల దాల్చి సుధం గ్రాఁవుచుండ సూర్యచంద్రులెఱిగించ హరి చక్రంబున వారినివధించె. వారలు గ్రహంబులై పర్వంబుల సూర్యచంద్రులంబట్టి బాధించు చుండిరంత. మోహిని యమృతంబంతయు దేవతల కొసగి యంతర్ధానంబైన సురారులు దివిజులపైగవిసి సంగరంబాచరించ నమరులగుల విష్ణుతేజయించిరి. యివ్విధంబంతయు నారదువలన శంకరుండాలించి హరిండడిగెసి-

చక్రవాకరాగం—రూపకం

ప॥ చూపవేముకుందనీదు। సుందరమోహినిరూపము॥ చూప॥

అ॥ పాపవే మత్సందియము। కృపాపర జగదాధార॥ చూప॥

చ॥ యీపల్లను నారదుండు। యెఱిగించెభవన్లీలలు
తేపకు సందియము బా। ధించుచుండె నమ్మజాల। చూప॥

2 పరమపురుషుడనగ నీ। ప్రపంచమెల్ల గావుచు
సరసిజాక్షివై దనుజుల। సంభ్రమాప్తెయుంచితెల్లు

చ॥ మురవిరోధి కామారినినను। మోహపరచగలదేమాత్రము
సురమునియో గి . . తెర . గుర। సుంద . . . గవా . . . . కో . చూ . ప॥

వచ [illegible] నుక్షంపేలయుని యనపి [illegible] మన్ఫ్రభా [illegible] యుంచి యుంచుక [illegible] నెమ్మొగంబును, [illegible] చెక్కులును సంపగి పూప్రుంబూను [illegible] కంబు కంఠంబును, యున్నత [illegible] హస్తంబులును, [illegible] రంభోరు యుగళయు, [illegible] జంఘులును పద్మపదంబులును గల్గి మూర్తీభవించిన [illegible] గాత్రంబున [illegible] శ్రీస్వాయి గ్రామమూర్ఛన [illegible] పంచమ షష్టమ్మైకక నిషాదాది స్వర [illegible] షట్త్రింశద్రాగంబుల నాటించి [illegible] గావించు సంగీతమునకు విపంచికా జంత్రములపై నాట్యంబుసల్పు కరంబులందలి కంకణ ఝుణఝుణత్కారంబు [illegible] నిరువైపుల నలరు తిరులకు తోరణంబులుగట్టుచు నిల్చియున్న జగన్మోహిని విలకించి ధైర్యంబుమాలి యప్పశుపతి యిట్లనియె॥

గీ॥ మదనునేరమునంగ మహేజెల్లునిన్ను వో
యిందునదనపివ్వ మొవ్వరితవు
నామ మేమియుంచు నపెయూపే [illegible]
కతమువెల్పుమనగ కలికిబలికె॥

వరలి [illegible] — రూపకం.

ప॥ మునిరంజన ఖలభంజన। మునితాఖిలలోకజన॥ ముని॥

అ। వినుకించెద మచ్చరితము। వేధాత్మజనవనిరక్ష॥ ముని॥

చ॥ దనుజాదినిశ్శక్తిగా। వినుతిసేయువేడ్కగా
వనమందిటులుంటిగా। ఫలములుగొని వింటగా॥ ముని॥

2 అవివాహితకన్యా నే । నదిరిథకుని గోరియుంటి
 పరిమిల సుమములకొరకు । బరగిరి నాచెలులవని
మి॥ భవితం బేవిధని । బరగునో యెవరా రసిరి
 తవదర్శన భాగ్యంబిది । దరమే నుతిసేయనన్నా । ముని॥

వచ। అను మోహినింగాంచి కామాతురుండై వెంటందగిలిన శంకరునకు యాపె యిట్లనియె-

సీ॥ ఉండకొంపయు లేక పండమంచము లేక కొండపై కాటియం దుండినావు
 కట్టపాతయు లేక పెట్టసొమ్ములు లేక పులితోలు పాముల బూన్చినావు
 యెక్కతత్తడి లేక నెక్కజోలెయు లేక పసుకపాలంబుల బట్టినావు
 పెట్టుకున్నాలికి కట్టుకున్నాలికి పరముతనువు నెరజేశినావు
  యిట్టినీవెంట సౌఖ్యంబు లెచ్చు టెంత
  చాలు మగతనమన సగపాలుగావె
  మదనునకు నీకు వైరంబు గద యిక్కెక్కి
  సుఖమొసంగెదు మదికేళి జొచ్చినాకు॥

వచ॥ అను మోహినిం వెంటందవిలిన శంకరుంజూచి నీబిగికౌగిటం జిక్కునన్నా కాలాహాలులు విషానల తప్తం జేయువే. ఘనసార చందనలేపనంబున నలనారు నుద్దేహాలతికి పాటుబాటిదె యలమదే. నివేడ నేనేడ సంపర్కంబెట నో కాటిరేడ నలకిట్ట యడియాస మానుమని కొంతదవ్వున కరిగి తనవెంటంబరతెంచు శివునకెంతో యాసగాల్పుచు, రమ్మా అబలతో నడువజాలవా అర్ధనారివిగాబోలునని మేలమాడుచు అందకాడా! నీయందిమేమి. నీనిశ్చయంబారయ నింతకాల యాపన మాచరించితినిగాని వేరుగాదురమ్మా రమాలింగనాభాగ్యంబు ప్రసాదింపుమనుచు సమీపించు శంకరుని చెంపపై నొకదెబ్బందగిలించి పరువిడుమ్మోహినికై శంకరుండు గుట్టలనక, పుట్టలనక పరువిడుచు రొమురురాళ్ళతాకున బోరగిలంబడుచు లేచుచు కైలాసప్రాంతమ్మునకరుగ పార్వతిగాంచి కోపించి మోహినింబట్టుకొనయిరువురకు కయ్యంబుదొడరె. నందుపార్వతి—

[illegible] —ఆది.

ప॥ ఎవ్వరితడె [illegible] [illegible] [illegible] ॥ఎవ్వ॥

అ॥ యిప్పుడినా[illegible], [illegible]నావె

చ॥ [illegible] [illegible] లోకము

లిప్పుడు ధాత్రిలముండ[illegible]లదే [illegible]నామములు[illegible]నవో ॥యెవ్వ॥

మోహిని:—

2 చాలు[illegible] [illegible] [illegible]

[illegible] మూచి[illegible]లేదు

మి॥ [illegible] [illegible] [illegible]

కేల[illegible] నాకీప్పు [illegible] ॥ఎవ్వ॥

గీ. [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

[illegible] [illegible] [illegible]

[illegible] [illegible]

వచ॥ అంత వెలవెలంబోవు [illegible], చూచితివా నామోహిని రూపంబని యొదిగించె. నావల శ్రీహరి వామనావతారంబున బలిం దున్నిని రసాతలంబునకనిచి లోకంబుల గాపాడెనన పరీక్షన్మహారాజు శుకమహర్షి కిట్లనియె—

మంజరి—యేకారణమున హరి వామనుడై : నెవ్వరికుదయించె

నాకెఱిగింపవె [illegible]ముగ , నాపని మునివరియించె॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.



8. వామన చరిత్ర

మంజ—దేవేంద్రాదికోటిబలియనెడు । దితిసుతుండొకనాడు
భావంబున దలంచి మిక్కిలియుద్ధ । ధ్వంసమగవిదెంక నాకు

సీ. దేవ, గురుని సరకుగొనక చేసెగ్గ
శాపలీల చేయునదితి వేక జిలికివచ్చి
యున్నబలమంతి పిరికినొక్క తెంచ
మాపుడని వాస్తవమొగ్గ శుకుడు తలచి।

వచ: బలీంద్రు విశ్వజిద్యాగంబు నిర్విఘ్నంబుగా సేయంజాలుదు వేని
నీకెల్లెడల జయంబొసఁగు నాడు కలవన నతం డట్లాని నాచరించి కృపీట-
యోని వలన హయరథగజ శాస్త్రకాది సాధనంబులం బొంది దేవాది
ముల్లోకంబుల జయించి ఏకచ్ఛత్రాధిపత్యంబుగా చక్రవర్తియై
పాలించె.

సీ॥ అమరులు నాకనాము లడవి పటిముని
యాలకించి కొన్ని సాక్ష్యబ్రహ్మ
మంత్రనంబు కేరి మహనియనాప్టే
లసురవరులచేత నగడుపడిరి॥

నవరోజ—త్రిశ్రగతి.

ప॥ నాథా వినుమా। నా వెతగనుమా॥ నాథా॥
అ॥ సాధు దేవనిర్జరుల। బాధలరయుమా॥ నాథా॥
1 దితిసుతు లతిశయ। తేజోనిధులై
వెతలందించెద। రేమి సేయుదును॥ నాథా॥

వచ॥ ఇది నా కుమారులకే గాక ముల్లోకంబులకును భరింపరాని కష్ట
ములు గల్గించుచున్నది యిందు కేదేని తెరవుం జూపవే యని ప్రార్థించిన

ఝంజ—తెరవా నారాయణమంత్రంబును దెల్పెద నీత్రరి వినుమా
మరువక సతతము భజించినందను మానితనిర్జరుగనుమా॥

గీ॥ అనుచు నారాయణంబను నష్టమంత్ర
రాజ మొసగంగ నదితి పరమమగు

చిత్తమున జనించిన సిగ్గున్ వనితపదవ
మాసమునకొక్క చిన్ని కుమారుగనియెన్॥

వచ॥ అట్టి బాలుడు కనుపట్టినాడికట వామనుండను నామం బిడి వెనువెంట దినదిన ప్రవర్ధమానుండై-

ఓడాళి — రూపకం

ప॥ అంతట నెనిమిదియేండ్లు । యాబాలకునకునిండెన్ ॥ అంత ॥

అ॥ స్వాంతములను విప్రులు । వంతబాసిమునమంద్రగ॥ నంత॥

చ॥ బాలక్రీడలుజరుపుచునతి । బాలురతోనాడుకొనుచు
లీలజనని ముద్దులుగొనుచు । ప్రేమదనరి మెలగుచుండు॥ నంత॥

వచ అంత నబ్బాలునకు కశ్యపుండు మహాత్ములంగలసి యుపనయన కర్మంబు నిర్వర్తించిన సవితసావిత్రీ మంత్రంబుపదేశించె. బృహస్పతి యజ్ఞోపవీతంబొసంగె. కశ్యపుండు ముంజియు అదితి కౌపీనంబును భూదేవి కృష్ణాజినంబును, సోముండు దండంబును, ఆకాశదేవత ఛత్రంబును బ్రహ్మ కమండలువును సరస్వతి యక్షమాలయు, సప్తర్షులు కుశ పవిత్రంబులు నొసంగిరి—

*కం॥ భిక్షాపాత్రికనిచ్చెను । యక్షేశుడు వామనునకు నక్షయమనుచున్
సాక్షాత్కరించి పెట్టెను। భిక్షునకు భవానిపూర్ణ భిక్షనరేంద్రా॥

వచ॥ ఇట్లుచితకర్మ నిర్వర్తితుండై యమ్మాణవకుం డున్నయెడ-

మంజ—బలియొనరించెను జన్నంబునకా । పారులుజను నెడగాంచి
పలికెమీర లెటకేగెద రెచ్చట పన్నంబిపుడెంచి॥

వచ॥ అనిన నాభూసుర లర్భకా భూలోకంబున నెందరో వదాన్యులు గలరు అర్థులం దన్పుచుందురు గాని బలిచక్రవర్తియంత వాడెందును లేడు—

కం॥ అడుగుటమొదల వర్థుల। మడిచొప్పున భాగ్యమణులనుగ్రహించున్
నడతును పలుచరుయాతని। కడకుఁ జనాటితు విప్రకాండమువింటే॥

మంజ—లోకంబులరక్షింపగ : వామనుడాకర్ణించి తనకర్తల్
తేరువజనని జనకుల। ధ్యానతితో కదలెనువీరన్

2 మార్గమధ్యమున పావనినగు । నిర్మలవనధిని వరించెఁ
స్వర్గమాటపుల వాలెయుత్తరము । తోరణజనితగగాంచెఁ ।

కాంభోజి—ఆది.

ప॥ బలియజ్ఞవాటము । పావనము జనకవాటము । బలి ॥

అ॥ విలసితమంత్రాకరము । వివిధవస్తు సంకలితము । బలి ॥

1 అతిశయ హోమాన్వితము । యాజ్యగంధవహము ప్రమో
దితయుద్ధిజనాళిదీన । నతిశివి మారుమ్రోగెను । బలి ।

వచ: కవిశాయంబోవు నక్కుహానాపటుని ఇలకించి యచటివారలు-

సీ: శంభుఁడో? కాఁడు యాచస్థానబిముశోలమునక్షేత్రయముపోచదవ్యోగాన
విష్ణుఁడో? కాఁడు దీపితసుదర్శనశంఖ ములుకౌస్తుభముగన బోదుగాన
ధాతయో? కాఁడు సంతత వేద వాదన ముఖచతుష్టయముండ బోదుగాన
చండాంశుఁడో? కాఁడు సర్వజనాక్షితా కారుఁడై యలరారుగాన
యింక నెవ్వరో కిమమహానియుశితుఁడ
టంచు చూపరు లానందమందుచుండ
సామగానంబులాలించి చని బలిగని
చిరుతపాపండు యిట్టులాశీర్వదించె॥

మంజ—స్వస్తిజగత్త్రయ విజయునకును । సర్వామరవినుతునకు
స్వస్తిమునీంద్రనుతాకర యజ్ఞనిర్వర్తిత సద్గుణగణికి-

మ॥ అని దీవించిన యవ్వటుంగని మహాత్మా యెవ్వరివాఁడు నీ
కను వౌతావు యిటేలవచ్చితిని నీ యాకారమత్యంత హ
ర్షనవిన్మ్యంచెను తల్లిదండ్రులెవరో సర్వాంబధిష్టించి పా
వనతంజల్పుము నాదుకర్ణముల నాబాలుండు దానిట్లనుఁ ।

నవరోజు—చతురశ్రగతి.

ప॥ ఎవ్వరివాఁడనం । చేమని తెల్పుదు

అ॥ ఎవ్వరికైనానే । నేగతిజూమి ॥యెవ్వ॥

1 ఒరులుగారునాకు । యొరులకునేనెామ
ధరణియంతకునేన । తల్లిదండ్రిసేమ

మి: [illegible] నాకు
[illegible] ।మెవ్వ।
2 [illegible]
[illegible]
మి: [illegible] వాసము [illegible] సజనుల మొసి
పదిలంబుగ [illegible] వక్షీ[illegible] యాచింపగ ।మెవ్వ।
మంజ—[illegible] చేలంబులో మూటలో ఫలములో । వస్త్రంబులో గోవ్రలనో
[illegible] రత్నములో కాంచనమో । అన్న మొకస్థలనో
2 కనులకో [illegible] నిలయంబుల గ్రామంబుల భూములనో
ధరణీఖండమొ మొసకీగానెను । ధాత్రీసురయుర్వ్యానో—
గీ: అనిపనువెన్నెసకుభోజనదిమొ మీను
లంబువారిలో నెన్నినలభియ యన ను
నుంపోకంప్రైపగలంబే మునుప్రహిరణ్య
కశ్యపునిపుత్రు [illegible] లేని ఖ్యాతిగన్న
వచ॥ అదిగాక మీమూడవతాత హిరణ్యాక్షుండు గదాయుధ ధరుండై ముల్లోకంబులజయించి సాటిలేనిమేటియన నలరారుచుండ హరి వరాహాకారంబున బొలియించిన యతనియగ్రజుండు భ్రాతృవైరంబుం దీర్ప నాహరికొరకై లెసలవెదకి తుదకు వికుంఠముం జేరిన యతనికి భయమందిఁ శ్రీమన్నారాయణుండతని గర్భకుహరంబునం జొరబారె నతండు మీకొండితాతమహుండు—
మంజ—పురుహూతాదులు వేడిన । జీవంబులు మీజనకుండొసగెగా
చిరకీర్తిని యాచంద్రార్కముగా ధరణినిల్పి మొసగెగా॥
ఉ' అట్టికులంబునం బొడమి యత్యధికోన్నతి నంది వైరులన్
గొట్టి త్రిలోకముల్ గొకట గూరిచి ధర్మము గాగ నేలుచు
న్నట్టి నినున్నుతింపవగు నాఫలదాతవు నిన్నుకోరగా
నెట్టివరంబునైన కృపనీయవె కోరెద దానవేశ్వరా॥
వచ॥ మట్టపశక్యంబులు లేక నిలువనీడ లేక యేకాకినై యలరారు నాకు నివసించుటకై మూడడుగుల మేర భూమినొసంగినం జాలు బ్రాహ్మం

[illegible]

సీ. అనిన వామనునకు [illegible]
[illegible]
[illegible]
[illegible]

నాదనామక్రియ—రూపకం

ప: ఏటికి త్రిలోకస్థులు దాన [illegible] నాకు తగవుగాదు [illegible]
అ: చాలు బ్రహ్మాండాది [illegible] ఏల [illegible] ఏల!
చ: చాలదె మూడడుగులు ' జపమాలకేల బూదితోప్పు
గోలుదె యోగులటుంచు ' ప్రదమితిగడి [illegible] నేల!
2 వనుచున్న నాకేమియు! వలదు కిరంపట్టులు
గొనుచో జన్మదమో నాకు! న్యాయంపేను మదిచర్మము
చ: నదియును తెలగానికి [illegible] వాంఛలు దూరమహాయగజ
మణిమాణిక్యంబులవేటికి! అడుగులుమూడిమ్ము చాలు! ఏల!
వచ అనిన నాబాలభూసురు వచనంబులకలరి బలి పదత్రయం బొసంగ
సిద్ధమైయుండ శుక్రుండిట్లనియె-
మంజ—పొట్టివాడు అడిగిన యీ! వరమెట్టులునిత్తువు దీనన్
గట్టువడికోలికపై వచ్చిన! కంజాక్షుండితడీదనన్॥
మ॥ సురసామ్రాజ్యమునంది యింద్రుని రణక్షోణిన్ విదిర్జించు నీ
చిరకీర్తిన్ వినయచ్యుతుం డిటులునిన్ జేరెన్ పదంబుల్ త్రయం
బురయంబొప్పు గ్రహించిలోకముల నామూటికిన్ హరింపంగలం
డెరుగంజాలవు నాహితోక్తిని నీవిదాన మీబోకుమా॥
గీ॥ అనినబలియును గురునకు నంతవాడు
లోకనాథుండునను గోర నీక మాను
టెట్లు రాజ్యంబు కొరకునై యిట్టివేళ
నవ్రతమాడంగ నోడుదు నార్యవర్య!

కేదార—త్రిశ్రగతి

ప. సకలనాథునికిదానమిచ్చెదనిదేమేలు॥ గు॥

1 పరమాత్ముడిట్లు నోరుగాని క్షితిమా రాజ్యాధిభోగములు
తిరమా కిలకాలముక్కనెతి। జనుపు కీర్తికైనగాని। గురు॥

2 కాలే మునురాజులు। యీకే యన్నులకునుగోర్కెలు
వాకే యెవనికియుంపరె। వేకేయిల నిలచునాని। గురు॥

మంజ—నిరయంబైన నిబంధమైన ధరణీ। నిర్మూలనమైనన
మరణంబైన కులాంతమైననే। మాటలదిరుగజాలన॥

గీ॥ అనుచు గురునకు మారాడితనసతి జల
కలశముగొని కిన్నోయుగా వటునకు
అర్ఘ్యపాద్యంబులనిచ్చి యమలభక్తి
నూనిమదిని మూడడుగుల దానమిచ్చె.

వచ॥ గురుడు దానకలశ రంధ్రంబున కడ్డువడిన జలంబురామి నమ్మా
యావటుండు గ్రహించి కుశనొండుగొని యందునంబొడువ భార్గవుని
కన్నొకండుపొంగె దానంబుపరిగ్రహించి బలింగని వామను డిట్లనియె॥

గీ॥ భళిరదాతవనంగ నోబలిక్షితిసుత
నీకయేచెల్లు నాపదా వీకమొగిని
కొలచిగ్రహియింతు నంచని కుమారవటుడు
పాద్ధిమెయినంత విశ్వరూపంబునాల్చె॥

కేదార—త్రిశ్రగతి

ప॥ హరివిశ్వరూప। మపుడుదాల్చెను॥ హరి॥

అ॥ సురగరుడోరగ ముని। సంస్తుతులు మిన్నుముట్టుచుండ॥ హరి॥

1 ఇంతింతైవటు। డింతయుంతయై
అంతుగానరాక బెరుగుచు। నభముకంతనై। హరి॥

2 వనునాలుగుభువనంబులు దాటి
తుదిలేని వాక్యైత సూత్రంబయి॥ హరి॥

వచ॥ భూలోకాంతరికంబాదిగ భువర్లోకంబునిరాడి సువర్లోకంబు దాటి,

మహర్లోకంబుగఁ జేసి జనోలోకంబునకు మీఁదై తపోలోకంబు నతిక్ర మించి సత్యలోకోన్నతుండై చరణతలంబు రసాతలంబును పాదంబు లధఃపాతాళంబును జంఘలు మహీధ్రంబులును జానువులమును ద్రుణం బులును, గుహ్యంబున ప్రజాపతులును, జఘనంబున దానవులును, నాభితలంబున నభంబును, ఉదరంబున సప్తసముద్రంబులును ఉరంబున తారాగణంబును, హృదయంబున ధర్మంబును, స్తనంబుల ఋతుసత్యం బులును, మనంబున చంద్రుండును, వక్షంబున లక్ష్మియు, కంఠంబున చతుర్వేదంబులును, భుజంబుల నింద్రాదిదేవతలును, కర్ణంబుల దిక్కు లును, శిరంబున నాకంబును, శిరోజంబుల మేఘంబులును, నాసిక యందు వాయువును, నేత్రంబుల సూర్యచంద్రులును, ముఖంబున నగ్నియు, వాక్కున నఖిలఛందోవికారంబులును, రోమంబుల నోష ధులును, నఖంబుల శిలలును, బుద్ధి నజాతియు, గాత్రంబు నఖిలజం గమస్థావరసంఘంబులును. విలసిల్లి శంఖచక్రగదాఖడ్గ అక్షయబాణ తూణీర విభ్రాజితుండును, మకరకుండలకేయూర కిరీటముక్తాహార కంకణకౌస్తుభ మణిమేఖలాంబర విరాజితుండునై విజృంభించి—

మంజ—ఒకపాదంబున నుర్వియంతయును । నొప్పుమీరఁగఁ గ్రహియించి
యొకపాదంబున నభోతలంబును । యొగి దాఁ బూరియించి ।

గీ॥ మరలవామనుఁడై బలీశ్వరునిచూచి
భూమియంబరములు చెల్లిపోయె పాద
ద్వితయమున నింకమూఁడవదేమిగలదు
సత్వరముచూపుమో బలిసార్వభౌమ॥

వచ॥ అనిన బలీంద్రుండు హరిమాయావిధి నెఱింగి తరించితినని దలంచి దేవా నీవే సర్వమున్నీవుగాని దేమిగలదు. నీపదత్రయంబున కీనశ్వర లోకాదులుచాలవు మదీయతను మనధనంబులు నర్పించితి నైనను భవదీయ తృతీయపాదంబు మదీయశిరోగ్ర తలంబలంకరించి నన్ను భవత్కింకరునిగా కృపంజూడవే యనునంత ప్రహ్లాదాదిపరమభాగ వత శిఖామణులరుదెంచి హరింబ్రార్థించిన వామనుండు—

మ. [illegible]
[illegible]
[illegible]
[illegible]

వచ అతనితో [illegible] శ్రీ
హరి [illegible] యుండేదిలచెనని శుకుండు పరీక్షన్మహా
రాజునకు వామనచరిత్ర చెప్పినపిదప మత్స్యావ
తారంబెవిధంబుగ [illegible] ముత్తుకల్పాంతవేళ—

మంజ—[illegible] దేశమును పాలించెను । లోకభారసేవయుండు
[illegible]
2 కృతమాలికయను [illegible] జలంబున । కృతిస్నాతుండై హరిని
మతికేయుచు [illegible] । [illegible] మీనమునుగని॥

వచ మరల జలమధ్యంబున విడువ నమ్మీనార్భకంబు—

గీ॥ జ్ఞాతిఘాతులు యీజల [illegible]
చిరుతనగు నన్ను చంపనెంచెదరు నీకు
దోయిటం జేరి రక్షింప కోరుకొనెద
నీటదోయుదు వేమడి నెనరు లేదె॥

వచ॥ అదిగాక జాలరులు వలలగాలంబులంబట్టి మ్రింగెదరు. దీనజనా
వనుండవని నీయందు జేరితినని మనుజభాషణంబులవచియింప నాసత్య
వ్రతుండాశ్చర్యంబున నాశకుల [illegible] కమండలువున నిడు
కొని నెలవునకుంచేరె. నదిమొక్క రాత్రింబున కాకమండలువునిండి
తనకుండనిమ్మ చాలమి నారాజన్యున కిట్లనియె—

మంజ—హా నావరనేనుండుట । కీకుండిక చాలదు వేరొకచో
భావించియు విడనాడుము । నానరపాలుడు గనిదానొకచో॥

సీ॥ గండికంబునను పెట్టనిండుకలశంబున విడచెనయ్యదియును పాడవు చాల
కున్న చో మడుగునకుం జేర్చెనదిచాలదని స్రహదంబునరాజు మీను చేర్చె

నాకిదిక్కెవ్వ[illegible]దేవుండ [illegible] చాలదనంగ నృపతిదాని
[illegible] మత్స్య[illegible] వంతినామీనంబు నరపాల మేలెయున్ని
[illegible]
[illegible]
యనగసత్యవ్రతుండు యత్యంత భక్తి
భరితమానసుఁడై యంత [illegible]

వచ॥ దేవా పరాత్పరా! నీమాయల నెఱుంగ నాతరంబుగాదని యెంత
యో ప్రార్థింప నామీనాకారః శ్రీహరియిట్లనియె. నరపాలా నేటి
కేడవదినంబున రాత్రి [illegible] పగలు సంధ్య నాకతంబున
ముల్లోకంబులు విలయాంభోధిని మున్గి [illegible]యంతయు జలార్ణవం
[illegible] నాపయిఁ [illegible]చుచు నావయందే దానియందు
దోషధులును, బీజములును, సప్తమహర్షులును యుండెదరు.
ఆనావ [illegible] తాపాహతి మునుఁగకుండ [illegible]కింద దూరి
నాతల్పంబగు శేషుని నాదంబున నాతంబును హరింప చేయుచు
కాపాడుదును. నీవును ఆసరికిం దరువెంచి దానినెక్కుమని మీనంబు
జలరాశిమధ్యంబునం దూరె నంత సత్యవ్రతుండు నగరంబుచేరి దర్భ
శయ్యయందు తూర్పుతలగడగాని యమితకాలంబున కెదురుచూచు
చుండె—

మంజ—అంబరమున మేఘంబులుదారెను! యమితచీకటులుగ్రమ్మెఁ
అంబుధారలొక విధిగా కేబవ లమితమ్ముగ దాగుటియెఁ॥

గీ॥ కడలులన్నియు చెలియలికట్టదాటి
మిట్టపల్లంబు లేకమై మేదినీ త
లంబు లేకుండవల్పె జగంబుసృష్టి
చేయుటలుమాని కనుమూసె సృష్టికర్త॥

కం॥ అపుడు హాయగ్రీవుఁడుదా। కపటతనో తెంచిధాత కడవేదంబుల్
కృపణత గొనిచనిజలనిధి। నపుడే దూర హరిమహామీనంబై॥

[illegible]

[illegible] కేశవా [illegible]

దాంచి వేదములను [illegible]

[illegible]

వచ॥ అంత సత్యవ్రతుండు [illegible] యానావపై నెక్కి సుఖంబుండె మునులుం దాను [illegible] మూర్తిగాంచి-

[illegible]

ప॥ సకలలోకావనా, సత్యశిక్షాపాలనా। సక॥

అ॥ వికసితాబ్జనేత్ర సుపవిత్ర విమలగాత్ర నుతపాత్రా। సక॥

చ॥ [illegible]

కర్మసాక్ష గరుడగమన, కనకచేల [illegible] సక॥

వచ॥ అని ప్రార్థించిన వారి సత్యవ్రతా నీవిక వివస్వతుండన బరగు సూర్యునకు శ్రాద్ధదేవుండను పేరునంజనించి వైవస్వతుండను పేర నేడవ మనువు గాగలవు అని బోధించె. నంత పెద్దకాలంబునకు విధాత మేల్కాంచ ప్రళయంబంతరించె. జలమంతయునింకి మేదిని గనంబడియె నపుడు శ్రీహరి మీనాకారంబు వదలి వేదంబులు విధాత కొసంగి మునిజన నుతుండై యంతర్హితుం డయ్యెనని శుకమహర్షి పరీక్షిన్మహారాజా యిది శ్రీమహాభాగవతము అష్టమస్కంధము దీని నాలించిన పఠించిన చిరమోక్షంబు లభించునని యెరిగించిన-ఆవలి కథావిధానం బానతీయవేయన-

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.





శ్రీరస్తు — శుభమస్తు.

శ్రీగురుపరబ్రహ్మణేనమః.

శ్రీకృష్ణభాగవతము.

(హరికథ) నవమస్కంధము

———:o.———

9. అంబరీషోపాఖ్యానము.

మంజ — మునుపరీక్షిన్నృపవరునకు । శుకమునినాథుండిట్లనియె
వినుముసూర్యవంశంబెరిగించెద విష్ణువుధాతనుగనియె
2 ధాతకుమరీచి నాబరగునుండు । తనయుండై జన్మించెన్
ఆతనికొమరుడు కశ్యపుండు । నానవనిని జగచెన్నొందెన్ ॥

వచ॥ ఆకశ్యపుండు దక్షునిపుత్రియగునదితివలన సూర్యునిగాంచె. నయ్యా
దిత్యుడు సంజ్ఞాదేవియందు శ్రాద్ధదేవుండను మనువునుగనియె. నతం
డు శ్రద్ధయను సతివలన సంతానవిరహితుండై-

గీ॥ కులగురుండు వశిష్ఠుండు కూర్చినముని
గణముమెచ్చగ సంతానకాంక్షమఖము
సల్పనాతనికొకపుత్రి జననమందె
నేల పుత్రికయని రాజు జాలిదూలె॥

వచ॥ వసిష్ఠుండదిగాంచి తపోబలంబునాయిలాబాలను సుద్యుమ్నుండు
గామార్చిన యబ్బాలుడు పెద్దయై రాజ్యంబుచేయుచు-

మంజ — ఒకనాడొకతరి ఘోరాటవిమృగముల నొంచుకాంక్షచేరేగ
దండిసైనికుల గొనిచనిదునిమెను । దరిమెనుఘోరతజూపు

వచ॥ అట్టిరణ్యంబున చనిచని కుమారవనంబు చొచ్చినంత-

క. హాయను ... మయ్యె ... లైరి ...
శాంతుని ... రమణీయమ్మై
... వాని ... నా
... కేళింకే నా వాసమ్ము।

వచ: ఇట్లు సుద్యుమ్నుండు లోకపతి శార్యాతియు నళప్రింతు నవ్వనంబున విహరించుచుండి మును లచ్చోటి ప్రవేశించి చెనుపడిగిచని రతికారణా బుగా శివవనంబునకొచ్చిన వారెవ్వరైన నబల లగుదురు గాకయని పార్వతి శాపంబిచ్చె నాకతంబున సుద్యుమ్నాదులు తరుణులై రల్లు కాంతలై విహరించుచుండె-

మంజ—చంద్రసుతుం డగు బుధుఁ డొక్కెడ। నాసుందరాంగిఁ బొడగాంచి
మోహమువశుఁడై సురతసౌఖ్యముల। చేలఁగె నాసిఁ గాంచి
2 యిలయును మదనోద్రేకంబున। నా బుధుని తనయుఁగోరి
వలపించుచు కేళిరతులు మఱల। వాసంబొనరించెను మీరి॥

వచ: వారలకు పురూరవుండను కుమారుండుదయించి చంద్రవంశము నకు మూలకందంబయ్యె. నట్లు సుద్యుమ్నుండు యటవీకరుగు కతన మనువు మరల యజ్ఞంబొనరించి యిక్ష్వాకుడు, నృగుడు, శర్యాతి దిష్టుడు, ధృష్టుడు, కరూశకుడు, నరిష్యంతుడు, పృషధ్రుండు, నభగుండు కవియను కుమారులంగాంచెను. వారివారివంశంబులు వేరువేరుగా పొసవైన వంశ దిష్టునికులం బెరిగించెద నాలింపుడు—

మంజ—ఆదిష్టునిగర్భంబున బుట్టెను। యా భాగుండను వాడు
నాదటకర్మవశంబున। వైశ్యుండై చెలంగెననతడు॥

వ: నాభాగునకు భాలంధనుడు, అతనికి వత్సప్రీతియు, నతనికి ప్రాంశువు నతనికి ప్రమతి, యతనికి ఖనిత్రుడు, వానికి చాక్షుషుండు, వానికి వివింశతి. వానికి రంభుడు, వానికి ఖనినేత్రుండు, వానికి కరంధముడు, అతనికి యవిక్షిత్తు. వానికి మరుత్తను చక్రవర్తియు, నతనికి దముడు, నతనికి రాజవర్ధనుండు, అతనికి సుధృతి, యతనికి సౌధృతేయుడు, వానికి కేవ

లుడు, వానికి పుష్పవంతుడు. వానికి దేవవంతుడు, వానికి బంధుడును, వానికి తృణబిందుప్రభుండు నడబిడ యనుకన్యకయు విశ్రవసు బ్రహ్మ మహర్షికి యిచ్చెను. తరువాత శర్యాతివంశం బాలింపుము.

మ. మనువంశ్యాత్మ శర్యాతి నృపాలునాత్మసుత సౌందర్యైక శోభాజనక
వనులందు విహరించుచు సుకన్యకమహావల్మీకమునందు దా
నన నన్యాద్భుత కాంతి గాంచి తృణముం గొని కొంచు గుచ్చె నా ధరా
జనసంఘంబు విమూత్ర యుదఘంబుల నిండంబు చిత్రంబుగాన్॥

వచ॥ నృపాలుం డొకనాడు తిరిగి మూలాయతని విచారించి గతం దెలిసికొని వల్మీకంబునందు యున్న తపోధనుండగు చ్యవనమునిం గని నమస్కరించి తన కుమారికను నాయనకు యొసంగగ నాయన ముని పాలించగ సమ్మోదించి యా బాలికం గూడి కాపురంబు చేసె నశ్వినీదేవత లరుదెంచి యాతని ధ్యానంబువలనకి యమ్మునిని నవయౌవన విలాసునిగా వించిరి. ఆశర్యాతి నృపాలునకు ఆనర్తుడు, ఆతనికి రైవతుండు, వానికి రేవతీయను బాలిక జనింప నామెను బలరామునకొసంగెను. నంతతో వానివంశ మంతరించెను. ఋశనాభగునికి నాభాగుండును, వానికి విష్ణుభక్తుడైన యంబరీషుడు ముదయించె నతనిపట్ల విప్రశాపంబును రిత్త యయ్యె నవ్విధానం బాలింపుము.

పూరికల్యాణి—త్రిశ్రగతి

ప॥ అంబరీషునిచరితము । పాతకహరితము రసభరితము॥ అంబ॥
అ. అంబరచరవినుతము ఘ । నంబగు మోక్షాకరము॥ అంబ॥
1 వారిభజనామలము । అతిపావనతరము భీ
కర దురితహరము భక్త । తతివినుతంబగున॥ య్యంబ॥
గీ॥ చిత్తమబ్జాక్షుపాద సంసేవయందు
మాటలామురవైరి శ్రీనామమందు
కరములా పద్మనాభుని కార్యమందు
నిల్పుసతతంబు యాధరానేత నిజము॥

మ॥ హాయమేఘంబులొనర్చె పెక్కుఁరమునుల్ యచ్చించె నారాయణుం
డె యటంచెంచి సమస్తధర్మముల దానెమ్మినొప్పనర్చెఁ మదిఁ
బ్రియకాంతాసుత బాంధవప్రితతి యుర్వీభోగముల్ మిధ్యయం
చు మెదన్నెంచును నంబరీష విభునెచ్చోసాటి వారుందురే॥

మంజ—ఆవిభుడేకాదశీవ్రిత। మొకడాచరించు నెపుడుఁ
దేవరుతంబుగ యర్థులెల్ల। భూదేవులుసంతసమందఁ॥

గీ॥ అదియెట్టులటన్న వినుము ప్రితిదశమిని యొ
కపదిని భుజించి యవల యేకాదశి నుప
వాసమొనరించి ద్వాదశి పారణ యొన
రించునారాజునిచ్చలు ప్రేమమీర॥

మంజ—కాళిందీతీరమ్మున వ్రితమును। గడపుచుండనొకనాడు
బాళిముకోఁపి మాసింమృిషు, దూర్వాసుడు యటజనినాడు॥

జంజోటి—రూపకం

ప॥ దేవా ధన్యులమైతిమి। తావకాగమనముననో॥ దేవా॥

అ॥ పావనతంగాంచెనాడు। భవమువ్రితము భవనమును॥ దేవా॥

మి॥ నీవిపుల కృపానిభూతి। నెన్నతరమెయజునకైన
సేవించెదమీపదములు। శ్రీకాకరమనితలంచి॥ దేవా॥

2 ఏకాదశీవ్రితంబు। నేనొనర్పుచుంటినేడే
చేకూరెనుద్వాదశియిక। చేయవలయు పారణము

మి॥ లోకస్తుత్యప్రిభావుడ।. ఏకరణి లభించితిదయ
చేకొన్నిమాతిధ్యము। నాశీర్వదించి చనుడయ్యా॥ దేవా॥

మ॥ అనిప్రార్థించిన వల్లెయంచు ముని స్నానార్థంబు కాళిందికిఁ
జనిస్నాతుండయి ముక్కుమూసుకొని యజ్ఞాధీశునింగూర్చి ప్రా
ర్థనలంజల్పుచు నుండ ద్వాదశియు నంతంబందుకాలంబు డా
సిన రాజేంద్రుడు వ్యర్థమౌవ్రతము నేజేయంగ నేమున్నదో॥

వచ॥ అని విచారించుచుండ కాలాతిక్రమంబగుచుండె నిక ద్వాదశి రెండు
ఘడియలకాలంబు మాత్రంబుండె నాలో పారణగావలె-

రాగవర్ధని—త్రిశ్రగతి

ప॥ ఎట్టిఘోరసంకటము నీశ్వరా। నమకూర్చితివో॥ యె॥

అ॥ కిట్టాముని రాడుపోయి। కాళిందీనదికిమరలి॥ యెట్టి॥

2 ద్వాదశిఘటికలుయన్ని। దాటిపోవుచుండెవ్రతము

ఖేదమొసగె పారణ యిం। కెటులుజరుగు భయముగల్గు॥ నెట్టి॥

సీ॥ కడుపావనంబు యేకాదశీవ్రతము జీవితకాలమొనరుపబీ)తిగంటి

దూర్వాసుడారాడుతుదియయ్యె ద్వాదశి పారణసల్పమిః పాపమొదవు

మునివీడిపారణ మునుజల్పగారాదు యిదియును పాతక హేతువెయగు

నవనీసురులుత్క్షుధ నాగజాలకపంక్తులందీర్చి కూర్చుండ్రిముందునాకు

నాయి. వెనుకకుదిరిగిన గోయిపగిది

యయ్యె పారణసేయుటా యాగుటా యి

కేమిగావింతునని విచారించు నంబరీ

షునకు నెల్ల వేత్తలీ కీతినని॥

మంజ—ఓయి నృపాలా యోచించుచు। నటులూరకుండ దవిదేలా

పోయినద్వాదశి వ్రతభంగంబగు పొద్దుపుచ్చగా నేలా

2 ద్వాదశిఘడియల జలపానంబున। పారణసేయుటచాలు

యాదటదూర్వాసుని తోభోజన। మారగించుటలు మేలు॥

గీ॥ యిట్లుగావింపనుభయుల కెగ్గులేదు

వ్రతఫలంబును ప్రాప్తించు పరమహాని

రామిభుజియింప కుంటను లగ్గుగాదు

యనగసరియని జలపాన మాచరించె॥

వచ॥ ఇట్లు జలపానంబున ద్వాదశీపారణ మాచరించిన కొంతవడికి యా దూర్వాసుండరుదెంచి—

ఉ॥ ద్వాదశిమీరిపోవుటలు పారణసల్పుటలో నెరింగి యే

కాదురితాత్మ కావరము బ్రాహ్మణశక్తి నెరుంగవాక్కొనక

సాదము మెక్కరమ్మని విశంకటవృత్తి ననుత్యజించి నీ

వాదట పారణన్సలుప భావ్యమెనిర్భయ ఖింత చెల్లునే॥

వచ॥ అనికోపించి యెందఱెన్నిగతుల విన్నవించినను నాలింపక నాశక్తి
నిం దలంపవే యదే నిన్ను హతమొనరింతును గాకయని—

మంజ—జటనొకండు దాపెఱికి మునీంద్రుడు । కృత్యాపాలుదెసవదలఁ
పటపటార్భటుల ఘోరశక్తి । సంభవమై నృపులెకదవులఁ ॥

గీ॥ విప్రతండంబు చెదర పీన్వాధినుండి
హరి సుదర్శన చక్రంబు నంబరీషు
రక్షణ నిమిత్త మంపగా తక్షణంబు
వచ్చి మునిజట శక్తిని వ్రచ్చివైచి॥

వచ॥ శ్రీహరి భక్తులకుం గీడాచరింపం దలంతువాయని దూర్వాసు
వెంటనంటిన నతండతిభయ విహ్వల మానసుండై బిరబిర—

మంజ—దిశదిశాదూరం దివిదూరువనుల । యందేగిన వానితోనేగు
భువిలోచొచ్చిన చొచ్చునెట । జనబూనిన గనితోనేగు॥

గీ॥ యిట్లు చక్రంబు వెన్నంటి యేగుదేర
మానివరుడాత్మ జీవితాశాని పీడి
తాత్ముడై సత్యలోకంబు నరగి భార
తీ మనోహరునిట్లు ప్రార్థింప దొడరె॥

మ॥ అనఘా విష్ణుసుదర్శనంబిదె మహోగ్రజ్వాలలఁ గ్రక్కుచుఁ
ననువెన్నాడె వధింప నీపదములే నాకింకదిక్కంచు భీ
తిని మీసన్నిధి చేరితిన్ గరుణ నీదీనాత్ము చక్రానలం
బున జానీకయనుగ్రహింపవె స్వయంభూ భక్తసంరక్షణా॥

వచ॥ అని ప్రార్థించు నమ్మునికి విరించి యిట్లనియె—

గీ॥ విష్ణుచక్రంబు వారించు వెరవునాకు
గలదెయాతని పుత్రుండ కమలనాభు
కరుణ సృష్టిని గావింప గల్గినాడ
వెరువనేటికి పొమ్ము శ్రీవిష్ణుకడకు॥

మంజ—అనియెఱింగించిన హరిపాలిటికిక । నరిగిన లాభంబేమి
దునుమ చక్రమంపినవాడే । విధిననుపాలించునుబూనీ॥

గీ॥ దివిజవాహిని భరియించు దేవుడింక
దిక్కునాకని దూర్వాసు డొక్కపరుగు
తోన కైలాసమరిగి యెంతో భయంబు
గసురశంభుసిగాంచి యిట్లనియె వించె.

ఘనహరప్రియ—రూపకం

ప॥ పరమేశ్వర కరుణాకరనిను। శరణంటెనిరా
అ॥ దురితాటవి దమనాముని। తోషితవరప్రదాన॥ పర॥
1 హరిచక్రానల జ్వాలను। హతముగాగనుంటిని
కరుణింపుమునీదాసుడ। కనకాచల కార్ముకహార॥ పర॥
2 నీవెనాదిక్కుసకల। నిర్జరవందితపాద
దేవాభక్తుడమానిత। దేవగణాదుర్వాసుడ॥ పర॥
గీ॥ అనుచుప్రార్థించు దుర్వాసుకనియె మునివ
రా హరికివిజంకిన సినుర క్షసేయు
శక్తియేరికి గలదు యిట్లమలికేల
పొమ్మ శ్రీహరినిండాసి మ్రొక్కుకొరకు॥

వచ॥ శరణాగతత్రాణ బిరుదాంకితుండగుట తప్పక రక్షింపగలడు అని యెరిగించిన మునికులగరిష్టుండగు దుర్వాసుండు వైకుంఠముంజేరి హరినిగని-

ఉ॥ నీమహిమార్ణవంబు తుదినిం గనజాలగ శక్తిలేక నీ
ప్రేమనుగన్న భక్తులను గ్రించుదనంబొనరింప నెగ్గు లె
న్నో మహనీయు సల్పితిని యుమ్మలికంబును బొందిదేవ నీ
నామమునమ్మినచ్చితి ననాధకృపాకర నన్నుబ్రోవవే॥

కం॥ తవచక్రానలజ్వాలల। భువనంబులు భస్మమంద బోయెను నను నీ
వవిరళప్రేమంబునగను। మవనీధవభక్తపాల నాహరియనుచున్॥

వచ॥ప్రార్థించిన శ్రీహరి తాపసాబుద్ధిమంతులగు నాభక్తులు నన్ను భక్తి పాశంబులం బంధించివైతురు. భర్తలెందుజనినను గోవు వెంటదగులు కోడెవిధంబున యనుసరింతును. తను మనధనంబులు నాయధీనం

బాచరించి దారాసుతాదులయందు మమకారంబుపేక్షి నన్ను నమ్మి భజించినవారిని పేసంజాలను పంచేంద్రియంబులు వర్జించి షడ్వికారంబులడంచి నన్నెల్లప్పుడు స్మరించువారికి నాకు నావంతయును భేదంబులేదు. గాన నివ్విధంబుగా నేనతండై యలరారు నంబరీషునకీ చక్రంబు స్వాధీనంబైనది గాన వాని నాశ్రయింపుము నేనతండగుట నిన్ను రక్షింపగలడు—

మంజ—అనియొరిగించిన శ్రీహరివచనం। బాలించిమునీందుృండు
వెనుదవిలిన చక్రానలమున కతి। భీతియుతుండై ముందు

2 బిరబిరపరువిడి యంబరీషనృప। వరునిపాదముల చెంతగా
నొరిగిశరణుకాపాడుమునన్న ని। యున్నవానిగనియంతగా॥

గీ॥ అంబరీషుండు కరుణ నయ్యవనిసురుని
లేవగాదీసి మిమ్ముగారించినట్టి
తప్పునైపుము మునినాథ దయదలిర్ప
నింక చక్రానలమునుభీతి యేలతమకు॥

వచ॥ అని యూరడించి సుదర్శనంబునుచూచి హేచక్రరాజమా! సమస్తంబును నీవయే నీశక్తి నెరుగ నేరితరంబు నిదురలో నినుగాంచి దనుజులు వెండియు తెలివింగనక దీర్ఘనిద్రంగాంతురు. నీపాదభక్తుండనగు నన్నుమన్నించి యీ మహానివర్యుగాపాడి హరిమందిరంబు చేరుమని పార్థించిన రక్కసుల గొంగయగు చక్రంబు యంతర్హితంబయ్యె. నంత దుర్వాసుడు అంబరీషునిగాంచి—

సామ—ఏకతాళం.

ప॥ అతుల దివిజసన్నుత మిహాచరితము। అంబరీష సార్వభౌమ ॥అతు॥
అ॥ నుతియింపగ దరమే నీ। స్థితి శ్రీహరిభక్తి రతి ॥అతు॥

1 అకలములు నములుచువను। లందు పెద్దకాలముండి
జోక తపమొనర్చుమమ్ము। గాకనిన్ను పొగడ శ్రీహరి ॥అతు॥

2 నీపవిత్రచరితవార్తయునేని। చదువ విననేని
పాపశరధి గడచి విష్ణు। పదమును చేకొందుభువి ॥అతు॥

వచ॥ అని వినుతించి యాతిథ్యంబంది యథేచ్ఛం జనియె. నయ్యంబరీషు నకు విరూపాది తనయు లుదయించి వంశంబు నభివృద్ధిగావించిరి. యింక నిక్ష్వాకు వంశంబాలింపుము. ఇక్ష్వాకునకు కుక్షియు, వానికి గకుత్స్థుడు, అతనికి నేనసుడు, వానికి పృథుండు, వానికి విశ్వ గంధుడు, వానికి చంద్రుడు, వానికి యవనాశ్వుండు, వానికి శవస్తుండు వానికి బృహదశ్వుడు, వానికిం గువలయాశ్వుడు, వానికి ధృతాశ్వు డు, వానికి హర్యశ్వుండు, వానికి నికుంభుడు, వానికి బర్హిణాశ్వుడు వానికి గృతాశ్వుడు, వానికి సేనజిత్తు, అతనికి యువనాశ్వుడు జన్మించిరి—

మంజ—అతడు సంతానార్థియై యొక్కయాగంబును గావించెఁ
　　బ్రీతి మంత్రజలకలశము సతికిడ గాదలంచిదగదాచెఁ॥

గీ॥ దప్పిగల్గినృపుడు దాని నెరుంగక
　　త్రావివిడిప నేగి తల్లడిల్లి
　　చూలుమోసిపొట్ట వ్రీలిచచ్చిన బాలు
　　డుద్భవించె చిత్రమొప్పునట్లు॥

వచ॥ అంత నింద్రుండదరుదెంచి నృపాలుని బ్రదికించి బాలుని యాకలిదీర నోర దన వ్రేలిడిన కతన నతండు మాంధాతయనంబరగె. నామాంధా తకు శశిబిందుని కూతురగు బిందుమతియందు పురుకుత్సుడు, అంబ రీషుడు, ముచికుందుడు నను ముగ్గురుతనయులును యేబదిమంది కూతులుంగలిగిరి. ఆబాలికలందరు యమునానదిం జలకంబులాడు సౌభరిమునింగోరి వరించిరి, మాంధాతకుమారుండగు పురుకుత్సుడు నర్మదయను నాగాంగనను వరించి నాగలోకంబున పెద్దకాలంబుండి మరలివచ్చి దస్యుని గాంచె. నతనికి అరణ్యుండు వానికి హర్య శ్వుండు వానికి అరణుండు వానికి త్రిబంధనుండు వానికి త్రిశంకుండు జన్మించెను. అతండు గురుండగు వశిష్టు శాపకతంబున చండాలుడై విశ్వామిత్రు నాశ్రయంబున దేవలోకంబేగి వారిచే తిరస్కరింపబడి తలక్రిందుగా నాకసంబున నిలచె. నాత్రిశంకునకు హరిశ్చంద్రుడు జనించెను-అతండు—

సీ॥ అన్నృతమాడగలేక యఖిలధరాతలం బలకౌశికునికిచ్చి యడవి జొచ్చి
గాథేయకృత ఘోరకష్టముల్ దాటి కాశీపురమ్మున తనచెలువనమ్మి
చండాలదాసుడైచని ఋణముక్తుడై బాధలు దలగి యీశ్వరునికృపను
మరల ధరాతలపరుడై సుఖంబున్న యంత వశిష్ఠుండు నాగ్రహమున
కౌశికునిజూచి పరపాలు గాసిపెట్టి
తౌర గృధ్రము రూపుగొమ్మంచు తిట్ట
గాధిసూనుడు యతని బకంబుగాగ
కోపమున నోడలెరుగక శాపమిచ్చె॥

మంజ—శాపంబుల కతమున నిర్వురు। పక్షులు గల్గియంతట
చూపోపక పోరాడుచునుండిరి। చూడచిత్రముగ నెంతట॥

వచ॥ అంత హరిశ్చంద్రుడు సంతానార్థియై యాగాదు లాచరించి నిష్ఫలుండై వరుణుగూర్చి తపంబాచరించ నతండు వరదుండై నీకు సంతాన ఫలంబులేదు. ఐన నీకు వరంబొసంగనిచ్చ యాడముటంజేసి కుమారునొసంగుదు నతని యాగమంబాచరింప నొప్పుదేయన సంతానాసక్తు డగుట వల్లెయన వరుణు డంతర్హితుండయ్యె—

గీ॥ చంద్రమతి సూలుదాల్చి పక్షిజ్ఞావివేక
వంతు పదియవనెల నొక్క బాలునిగనె
పౌరులెల్లరు సంతస భరితులగుచు
పబ్బమొనరించి రావిభుండుబ్బిపొదల॥

మంజ—పురిటిలోపలనె వచ్చివరుణుండు। పుత్రువేల్వుమనియెట
ధరణీశుడు యాహరిశ్చంద్రు। డత్యంత శోకముంగనియెట॥

వచ॥ పుత్రీమణాబద్ధుడై త్రిశంకునందనుండు పురుడు వెళ్ళనిది పనికి రాదని వరుణుం బుచ్చెనంత—

మంజ—పురుడువెళ్ళినంతవచ్చి వరుణుడు। పుత్రువేల్పు మంచనియెట
నరనాథుడు పలురాకయున్న। యన్యాయంబా నంచనియెట
2 పలువచ్చిన వెనుకనుయా వరుణుడు। బాలువేల్వు మంచనియెట
యిలపతి విద్యావిహీను వేల్వగ। నెట్టులు తగునంచనియెట

3 చదువుకున్న పయివచ్చియింకయిన । సల్పుము హోమంబనియెన్
కదనంబులు గావించి జయంబును । గనమిలాభ మేమనియెన్॥

వచ॥ ఇట్లు పుత్రప్రేమంబున జరుపు తండ్రిని గని లోహితుండు వని కరిగె. నంత హరిశ్చంద్రుడు వరుణపీడితుండై మహోదర వ్యాధిపీడితుండయ్యె. నదికర్ణాకర్ణి గావిని—లోహితుండు అజీగర్తు మధ్యమ తనయుండగు శునశ్శేపుని యాగపశువుగాగొనివచ్చి యాగమాచరించిన వరుణుండు వరదుండైన కతన హరిశ్చంద్రుడు రోగబాధా నివారితుండై విశ్వామిత్ర వశిష్ఠుల శాపంబులుదీర్చి లోహితుని రాజ్యాధికారిం గావించి యోగముద్రాంకితుండై యెరుకను వర్జించి పరిపూర్ణంబెరిగి నిర్వికార సమాధియందు పునర్జన్మ రహితుండై చెలగె—

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ.

—:O:—

10. సీతాకళ్యాణము (హరికథ)

మంజ—యీవిధి భాగవత కథా। కలనేచ్ఛదవిలి నృపవరుడా
దేవా యీవలి సూర్య। వంశమును దెల్పుదు వేనాకిపుడు॥

వచ॥ అనిన శుకుండిట్లనియె. నాలోహితునకు హారితుండు వానికి జంపనామకుడు వానికి సుదేవుడు వానికి విజయుండు వానికి రురుకుండు అతనికి వృకుండు వానికి బాహుకుండు జనించి రాతడు—

గీ॥ రాజ్యమెల్ల శత్రురాజులు హరియింప
సతులతోడ వనుల చాలకాల
ముండి కాల వశతను సుతులు దొరగెను
కర్మగతిని దాటగలరె యెందు॥

వచ॥ అతని పట్టమహిషి సహగమనం బాచరింప నుండ యౌర్వమునీంద్రుడు గర్భవతివగు నీకిది యొప్పదని వారించె. నంత కొంతకాలం

బున కామెసవతు లోర్వలి సన్నంబున విసంబు గల్పిపెట్టినం జావక ద్దానితో వెలికరుదెంచు కతన సగరుండన నప్పాతుిండలరె. నతండు పితృవిరోధనంబునంజేసి శతృలగు హైహయాదుల నిర్జించి వాజిమేధం బాచరించుచున్నంత నిందుిడా హయంబునుగొని రసాతలంబున కపిలమానిదరి నిల్పిన——

మంజ——సగరుడు హయంబుగనగాబంపెను । చారుల కొమరుల నెల్లరను
జగతీతల మెల్ల వెదకి దానిని । గనజాలక వారందరును॥

గీ॥ పటుబలంబున భూమినొక్కట పెకల్చి
నాగలోకంబునందు రంగంబు గాంచి
దొంగమునియని తలచి నొవ్వంగజేయ
మూసికనులు దెరువగా వారు బూదెమైరి॥

వచ॥ యీ వార్త నారదుమూలంబున సగరుండెరింగి మనుమండగు నంశుమంతునింబంప నతండు తండుిలు దివ్విన బిలమార్గంబున నాగలోకంబునకరిగి కపిలమహర్షింబార్థించి తురగంబుదెచ్చి యాగంబు పూర్తిగావించె. నంతతండుిల భస్మరాసులమీాది కనిమిషనదిందెత్తునని తపంబు గావించుచు నంశుమంతునుదీరె అతని కుమారుండగు దిలీపుడు నల్లె కాలగతింబొందె. నతని తనయుండగు భగీరథుండు తపంబున గంగనుమెప్పించి శివుని జటాజూటమునుండి యిలయందు ప్రపితామహుల భస్మరాసులలై పారించె నిట్లు——

మంజ——భగీరథుని యత్నంబున భూమిని । పారుచున్న కతమునను
జగమున భాగీరథియన మునిసన్నుతమై యున్నదితనరు॥

వచ॥ ఆ భగీరథునకు శృతుండు వానికాభావరుండు వానికి సింధుద్వీపుండు వానికి యుతాయువు వానికి ఋతుపర్ణుడు జనించినలుని పోషించి యతనికడ నశ్వహృదయంబను విద్యవడసె. వానికి సర్వకాముండు నతనికి సుదాసుడు పుట్టె——

సీ॥ ఆసుదాసుడు వేటకరిగి వనంబున నొక్కరక్కసుగని యుక్కడంచె
వానితమ్ముడునడ బాలవర్తనమున నరపాలు నింటనుండగ నొకతరి

గురుడగు వసిష్ఠుగుడుపచేయగవలెవని తెల్పవాడుబ్రాహ్మణునిజంపి
వండివడ్డించిన వాశిష్టు డెరిగి కోపించి శపించె భూమీశసురాక్షు
సుండవగు మనియాతండు స్తుతినొనర్ప
గరగి పదిరెండుయేండ్లు రక్కసుడవగుము
నాగనట్టులెయని రక్కసాకృతిగొని
అడవులచరించె నారాజు యపుడెగదవి॥

వచ॥ ఒకానొకతరి ఆకటమాడుచు విప్రదంపతులం గని మగనింబట్టి భక్షింపనున్న సతిదుఃఖంబున ప్రార్థించినను వినక మృగంబుచందంబున నతనింభక్షించిన నాపతివ్రత నీవు సతింగలయువేళ మృతినందుదువు గాతయని మరణించె. నది కతన శాపవిమోచనానంతరంబు సంతానంబులేమి వందుర వశిష్ఠుంపాక కుమారు ననుగ్రహించె. నతండు పరశురామ వీరవిహారకాలంబున స్త్రీరూపధరుండై దాగుకతన నారీకవచుండన బరగె. నతనికి విశ్వసహుండుపుట్టె. అతనికి ఖట్వాంగు డుదయించి మరణకాలంబున రెండుగడియలు హరినామ స్మరణంబాచరించి వైకుంఠము చేరె. నతనికి దీర్ఘ బాహుండును వానికి రఘువు వానికి పృధుశ్రివుడు వానికి అజుండు వానికి దశరధుండును జన్మించెను.

మంజ—ఆనరపాలుడు వరియించెను। మహిళామణుల న్శుభగుణులర్
మానిత పాతివ్రతలర్ సుందర। మంజులదేహాల ముగ్ధ్వరనుర్

2 కౌసల్యయు సుమిత్రికైకన। గాబడుపేరులవారిర్
భాసమాన సద్గుణులనుదివిజ। భాములనగ దగువారిర్॥

గీ॥ పెద్దకాలంబు వారితో తద్దయుసుఖ
ములనుగాంచియు సంతానముం గనకతి
దుఃఖమునుబొంది గురుహితోక్తులను నొక్క
యాగమును పుత్రికామేష్టి యనగసల్పె॥

వచ॥ ఆయాగవహ్నినుండి పాయసంబువడసి దానినిసతులకొసంగె. వారలద్దానినిభుజించి నెలలుదప్పి-

సీ॥ నవమాసములు నిండినంత చైత్రశుక్లనవమిఁ పునర్వసుతారపగలుకోస
లాత్మజగర్భంబు నందుండి శ్రీవిష్ణు మాయావిలాసంపు మహిమరామ
చంద్రుఁడై జనియించె సరవి కేకయరాజ నందనమరునాఁడు సుందరాంగు
భరతునిగనియె నావల సుమిత్రకుమారు లంగనెలక్ష్మణు రాజతయుకు
డైన శత్రుఘ్ను దశరథుం డతులముదము
నందెలంగగ వారు నానాటఁబెరిగి
పెద్దవారయి సకలమౌ విద్యలెరిగి
యువలనుపనీతులై యుండిరంతమీఁద॥

మంజ—ఒక్క దినంబు నృపాలుఁడు। కొల్వున నున్న వేళ నయ్యెడమున
అక్కటికంబు దలిర్ప। కౌశికుండరుగు దెంచె మేలునమున॥

జ్యోతిస్వరూపిణి—రూపకం.

ప॥ కుశికాత్మజ ధన్యమునా। కులము జన్మమును నిక్కము ॥కుశి॥
అ॥ కుశలమెనీ ఛాత్రతతికి। కూర్చునే మోదంబుమదికి॥ కుశి॥
మి॥ పశుపతి నిన్మెప్పించిన। పరమతపోధనులుమీరు
విశదమయ్యె తనమహిమం బేరికి। సాధ్యంబౌను॥ కుశి॥
2 నాకుజనించిరి యీలోనీ। నందనులుఁ దిలకించుడు
మీకు మొక్కుచుండిరిదే। యమేయు గుణాదీవించుడు
మి॥ నాకోర్కెలు తమదర్శనంబు। కతనదీరిపోవె
నోకౌశిక నాపనియె మున్నదో। తెల్పుడౌనరింతు॥ కుశి॥

గీ॥ అనుచు పూజించి ప్రార్థింపు నధిపునకనె
గాధినందను డేనుయజ్ఞంబొకండు
బూనిగావించు నపుడెల్ల మూర్ఖదనుజు
లెరిగి చెరచుట సాగదు ధరణినాథ॥

రామప్రియ—ఖండగతి.

ప॥ ధరణీశ శ్రీరాము। దనుజ వధార్థము బంపుము ॥ధర॥
అ॥ చిరుతవాడని తలపకు। చిరకీర్తినార్జించు ॥ధర॥
1 రక్కసులనుదుమాడి। వ్రతముసాంగముగదీర్చి
పెక్కులోకములగాచి। యిక్కడకుచనుదెంచు॥ ధర॥

చం॥ అనితనుగోరు కౌశికుని యాస్యముచీసిత ద్రోపజూచి యి
ట్లను ధరణీశుడోముని వరాకడు బాలుడు రాముడేడ దు
ర్జనులగు రక్కసాధముల జంపుటదేడ నిటుల్ వచింప మీ
మన మెటులొప్పెనాకు ననుమానముభీతి జనించుచున్నదిటా॥
గీ॥ వలయు నెడనేనె వచ్చి దుర్వారగర్వ
మున చెలంగెడు రక్కసులనువధింతు
ననిన గాధేయుడతిమంద హాసమునను
దశరథాచాలు భయమేల తలగుమనిన.

హిం॥ ముఖారి—త్రిశ్రగతి

ప॥ పంపజాలను । మునినాథ రాముని॥ పంప॥

అ॥ చెంపగారు పాలు । చిన్నిముద్దు బాలు॥ పంప॥

మి॥ గంపిలెనాదేహము । మీరంపునున్న మాతిర్రమున నే
తెంపరినై దానవులకు తినుమని బలియీనొల్లను॥ పంప॥

2 యిట్టికోర్కెగోర । హితమా నెమీకు
కట్టడినై యెట్లు గావీడియుండుదును

మి॥ ఎట్టులైన నేనెవచ్చి యీ । కార్యము దీర్చెదనే
గిట్టినచో చింత లేదు కేవల । మె వృద్ధుడనిక॥ పంప॥
గీ॥ అనుచుశ్రీరాముపంప లేనంచుబలుకు
దశరథునకను నగ్గాధి తనయుడార
యినకులంబున జన్మించి యిట్టులాడి
తప్పదేమంచి దేగెద ధరణినాథ॥

మంజ—అనికోపించి చనంగనున్నయెడ నత్తాపసివారించి
మునినాథుండు వశిష్ఠుండిట్లనె భూనాయకునిదిలకించి॥

చం॥ జనవర రాముబంపుము నిశాటులద్రుంచి మునీంద్రుయజ్ఞముక్
మనిచి శుభంబునం జెలగి మానితినిర్జరులై పురంబు జే
రును భయమేల శ్రీహరియె లోకముల న్మనుపంగనిట్టులన్
జననమునందె కౌశికుడ సాధ్యుడుసంతస పెట్టిపంపుమా॥

వచ॥ అని వశిష్ఠుండు కలతెరగెరింగింప గాధినందనుడు కోరినట్లు శ్రీరామ
లక్ష్మణుల నలంకృతుల నొనర్చి సభాగారంబునకు రప్పించి ముద్దాడి
దశరథుడిట్లనియె.

సావేరి—చతురశ్రగతి.

ప॥ పోయిరండు తనయులార। మునినాథునితోడవనికి॥ పోయి॥
అ॥ శ్రేయమలర దనుజులవధ। జేశి సవనమునుగావగ॥ పోయి॥
1 లేక లేక జన్మించిన। లోకనుతులు మిముబీడగ
లేకయుంటిపనులుదీర్చి। రేపకడ నాకడజేరుడి॥ పోయి॥

గీ॥ అనుచుముద్దాడి రామలక్ష్మణులబంప
వారు కుశికాత్మజుని వెంట వనులజొచ్చి
చిత్రములగాంచి కొంతహర్షించి మౌని
సేవతో దండకారణ్య సీమ జేర॥

ఉ॥ అంతట గాధినందనుడు హర్షముతోడుత రామచంద్రు స్నా
నాంతమునందుజేరి దనుజాళి నడంపగ శస్త్రరాజి న
త్యంతఫలప్రదంబగు మహామనుసంఘ మొసంగివారితో
కొంతజనంగతాటకను క్రూరసురద్విష కాంతయొక్క—చో॥

మంజ—భీకరాట్టహాసమున కౌశికుడు వెరగుపడగ పరువిడుచుగ
శీఘ్రకరులగు నారామలక్ష్మణుల చెంతజేరగా గనుచుగ॥

వచ॥ గాధేయుండు శ్రీరామచంద్రా యిదే సవనవిఘ్నకారిణి ముందు
దీనిం గడతేర్పుమన దేవా! స్త్రీహత్యాపాతకంబున కెట్లు సహింతు
నని యించుకవిచారించి మునీంద్రుని త్వరంగని సునిశితాస్త్రంబునం
జానింగూల్చె—

గీ॥ అంతశ్రీరామలక్ష్మణు లడవిగడచి
కౌశికాశ్రమముండాసి గాధితనయు
సవనదీక్షితుగావించి జాగరూకు
లై గనుచునుండ జన్నంబుసాగుచుండె॥

ఉ॥ తాటకచావెరింగికడు దర్పముతోడ సుబాహుదుర్ నిరా
ఘాటశరుంపు మారిచుడు కౌశికుజన్నము ధ్వంసనుంద ము
మ్మాటికొనర్తు మంచువడి మాంసమురక్తము దెచ్చివ్రేయ మం
దేటున నిల్చిసర్ గనిరి యెంతయురాముడు లక్ష్మణుండొగిన్॥
మంజ—శ్రీరాముంపుసుబాహుయుమపురము చేర్చెగ్రూరశర మొకటన్
పారావారము లోమారీచుని బడవైచెను వేరొకటన్॥
వచ॥ అంత నయ్యాగంబున సమ్యగ్విధానంబునం బూర్తియయ్యె నాదట
కౌశికుడు రామలక్ష్మణులంగని-
మ॥ తిలకింపంజనబోలునేడు మిథిలాధీశుండు గావించు ను
జ్వలజన్నంబని వారిదోడ్కొని మహావన్యాంతముంగాంచి వా
నులవాసంబులజూపి చిత్రముల నెన్నో చెప్పుచున్ బోవగా
శిలయొక్కండది రాముపాద రజసంశ్లేషంబునన్ సాధ్వియై॥

ఆనందభైరవి—ఆట.

ప॥ రామరాక్షసభీమ రవికులాంబుధసోమ। నీమహిమ దెలియతరమా॥శ్రీ
అ॥ కామితార్థఫలద గజరాజవరద। శ్యామలాంగా మునిసన్నుత చరణా
చ॥ వేమరునీపదముల మది। లోమరువక భజియించెద
కామజనక నానేరము। గణియింపక పాహిపాహి॥ రామ॥

గీ॥ అనుచుప్రార్థించు మునికాంత నరసిరాము
డమ్మరో యెవ్వరీవు యిట్లగుటకేమి
కతమునామంబదేమి నా సతియినకుల
రత్నమావిను గౌతము పత్ని నేను॥
మ॥ పతినానేరమి కోర్వలే కరుడచే పాషాణమౌనట్లు నా
నతులన్మెచ్చకశాపమిచ్చి పయినీనాపిట్లు శాపాంతమా
యతిలోకావనచెల్వ దానవహరంబై నీదయన్ ధర్మ సం
గతిముల్లోకము న్వేలుంగు ఖగరాట్కంభాణ శ్రీరాఘవా॥
వచ॥ అను నాయహల్యం గరుణించి గౌతముంజేర్చి యనేకజనపదారణ్య
ములు నిర్గమించి మిథిలానగరంబు సమీపించిన॥

మంజ—జనకభూవిభుం డెకుడై వారలసత్కరించి యిట్లనియెన్
మునివరతవదరిశనమున జన్మము పుణ్యతమంబై మనియెన్॥

గీ॥ అనుచుకౌశికుపూజించి యతులతేజు
లీరలెవరన యోనిధిశేశ దశర
థాత్మజులు రామలక్ష్మణు లనుపమాన
విక్రములుసర్వపూజ్యులు శక్రినుతులు॥

వచ॥ అని యెరిగించిన సంతసించి తగిన వసతులుగావించి జన్నంబు సమాప్తింగావించి పేరోలగంబునం దుండి జనకమహారాజు సకల ధరాపాలురం గాంచి యిట్లనియె॥

చ॥ నరవరులారమున్ను సవనంబొనరింప దలంచినేను యీ
ధరణిని నాగటింజొనుప దానితుదిన్నొక భవ్యపేటి కాం
తరమున నున్న బాలికగ నంబడ సంతతిలేమి జేసి నిం
దిరవరుడిచ్చె నంచుగొని తెచ్చితి పెంచితి కూర్మిపెంపునన్॥

గీ॥ ఆమెకిప్డు స్వయంవరం బాచరింప
దలచి యీగార్ధమెల్లర బిలచినాడ
నాగృహంబునగలదు పినాకివిల్లు
దానినెక్కిడువానికీ తన్విచ్చిత్తు॥

మంజ—యేటికిట్టిపణ మేనుపరచెనం చెంచవలదువినుడు
బోటులతోపాచికలాడుచు మత్పుత్రిక మున్నొకనాడు
2 విలుగలమందిరముం జేరగ వారలపాచిక యొక్కండు
విలుక్రిందికి బోవగదీసెను సుతయా విలునెత్తివినుండు॥

వచ॥ గాన నావిలు నెత్తువానికీ సీతనొసంగి పాణిగ్రహణంబు నిర్వర్తింతు నందుల కఖలరాజన్యలోకంబున సమర్థులు రెండు. నంత నారాజ కుమారులు—

సీ॥ ఇదియెంతన్నాకని యెదపొంగివిలుడాసి భీతిచేపిరిదికి వెడలునొకడు
బిరుసుమీసాలుకేల పెనవైచివిలుబూని కదలింపగాలేక కదలునొకడు
నాకంటెబలుడు యీలోకమందెవడని జనిచూచిచల్లగాజారునొకడు
శివువిల్లుదీనిని చేబూనరాదని అంజలిగావించి యరుగునొకడు

ఇట్లు లోకైకశూరుడే విల్లునెత్తునాశ
పూని యత్నించి సిగ్గును పొందుచుండ
గాంచి దశకంఠు డద్రిరాకాంతనాథు
డె యటంచని విలుడాసి చేయిజాపి॥

గీ॥ విల్లు చేబూని దంష్ట్రలు పెటపెటమన
బొమలు ముడివైచి హుంకృతిని భూమియదర
పదములందట్టి బలమున పైకినెత్తి
నిలుపజాలక పుడమిపైని బడెనతండు॥

మంజ——త్రైలోక్య వీరుండగు రావణు తరముగానిచో నకట
యేలీలను మనవశమౌనని నృపులెల్లరూరకుండిరి యకట॥

వచ॥ విశ్వామిత్రుడు శ్రీరామచంద్రున కిట్లనియె।

శహాన——రూపకం.

ప॥ నాయనా శ్రీరామచంద్ర। నయగుణసాంద్రా వినుము॥ నాయ॥

అ॥ నీయనూన బలముజూప। నేటికిత గు సమయమబ్బె॥ నా॥

చ॥ శ్రేయముపొసగించునట్టి। శివవిలు నెత్తుము జానకి
చేయిపట్టు మీనృపులు। చెల్లరు నీవేతగుదువు॥ నా॥

2 వీరవరులమంచుగర్వత। మేరమీరిన రాజలోక
మారసిగ్గున తలలువంప। అధికముదము మాకునింప

చ॥ కూరిమిసుతనొసగిజనక। కుంభినీశు డుబ్బిపొదల
గారవమున మునులాశీస్సులు। గావింపగదరియబ్బెను॥ నాయ॥

వచ॥ అను కౌశికునకు శ్రీరామచంద్రమూర్తి నమస్కరించి కులగురుం
డగు వశిష్టు నెదలోదలంచిమ్రొక్కి శివధనువుదరికరిగి నమస్కరించి

మంజ——కేలనుదాలిచి విల్లునెత్తిడా। కేలబట్టి యంతటను
శూలినిమదిలో దలంచివారిని చూచి సవరించగాను

2 విల్లువంచగను పాతదాటచే। పెళపెళయనుధ్వనితోడను
యుల్లమమ్రుపడగ విరిగెనుకౌశికు। డుబ్బిజనకునింజూడగ॥

వచ॥ రాజలోకంబెల్ల సిగ్గిలి తలలువంచిరి. కొందరు నిలువనోడి యుం

గిరినగరునందుండి యావిధంబాతయు నీక్షించు సీత, మాండవి,
యూర్మిళాశ్రుతకీర్తులలో సీతంజూచి కడమవారలిట్లనిరి॥

గీ॥ అక్క నీనాథుడనగా మేల్చక్కదనము
నీలజీమూతదేహుండు నీరజాక్షు
డసమవిక్రము డతనిభార్య వగుటయది
నీదుపూర్వ సుకృతమన రాదెనిజము॥

ఉ॥ ఎంతయదృష్టమో సుదతి యింతసురూప విభాసిశౌర్య దు
ర్దాంత దినేశవంశజుని దైతుని గా గ్రహియించినావు మే
మెంతయు నీసపర్యల ఘటించినవారము గానమమ్ము నీ
స్వాంతములో తలంచుము కృపామతితోడ నొకప్పుడేనియున్॥

వచ॥ ఇట్లు నర్మోక్తులాడుచుండ సీత చిరునగవున తలవంచి సిగ్గిలునంతలో
చేటియురుదెంచి అమ్మా! జనకమహీపతి మిమ్ముం గొనిరమ్మని
పంపిరన సభంజేరి తండ్రికివందనంబాచరించిన జానకింజూచి మిథిలా
ధీశ్వరుండు-

గీ॥ అమ్మ నీవెత్తువిల్లును యశ్రమమున
విరచెనీతండు సాకేత విభునిసుతుడు
రామచంద్రుండు పూలహారంబుతోడ
కరముయలరించు మీతని గళమునిపుడు-

కల్యాణి—త్రిశ్ర

ప॥ పూలదండశ్రీరామ। భూవిభుమెడనిడియె జానకి॥ పూ॥

అ॥ మేలగుసంపగిజాజుల। మిగులనందమొప్పారెను॥ పూల॥

1 సకలవాద్యనాదంబులు। సందడింపగా భూసుర
ప్రకరముదీవింపగమునిl వరులు మోదమునుబొందగ॥ పూల॥

2 అంగన లందరుహారతు। లందిముందు నిలువగాయక
సంగీతము దెసలబర్వ। సర్వలోకముల్లసిల్ల॥ పూల॥

వచ॥ జనకుండు దశరథునకు శుభలేఖనువ్రాసి భూమిసురుల బుత్తెంచిన
వారలు కతిపయ దిన ప్రయాణంబుల నయోధ్యజేరి పంక్తిరథు

నాశీర్వదించి యప్పత్రింబొసంగిన వది వశిష్టుగాని చదువ—

సీ॥ రాజశ్రీదశరధరాజేంద్రునకు మిధి లేశుండు మ్రొక్కి పూజించి వ్రాయు
శుభలేఖకౌశికుతో భద్రయశులునీతనయుండు శ్రీరామ ఘనుడుగదలి
తాటకబరిమార్చి దనుజులదుంచి జన్నము దీర్చిరాతిని నాతిజేసి
వచ్చికా పుత్రికపణముగానున్న శంకరువిల్లువిరిచి దాకరముబట్టె
గానవీరికి కల్యాణకార్యమేను
జలుపనుంటినిగాన మీాసపరివార
బంధుయాజక యుతముగా వచ్చినన్ను
దనుపుదురుగాతయని నమ్మితిని జనవర॥

వచ॥ అని చదివి నరపాలా వింటివా! శ్రీరాము బాహుబలాతి శయము
లెమ్మ ప్రియాణంబాచరింపుమన బంధుమిత్ర పరివారయుతంబుగా
నయోధ్యంగదలి మిధిలానగరంబు సమీాపించ జనకుడు-

గీ॥ యెదురుగానేగి తోడ్తెచ్చి ముదము గదుర
ఘనసపర్యలొసర్చి రామునకు సీత
నిచ్చిశుభలగ్నమునను పాణిగ్రహణము
దీర్చిన కుశధ్వజుండన్న దిక్కుజూచి॥

నవరోజు—త్రిశ్ర

ప॥ అన్నా వినుమా। విన్నవించెదను ॥అన్నా॥

అ॥ ఎన్నదరమె మనభాగ్యము। యీాదశరధు బంధుత్వము
వన్నెగ మనవంశమునంత। పావిత్ర్యము నంచెను యిక

మి॥ నున్నదొక్క కోరికేమన। కన్నియలందర నాతని
పిన్న కొమరులకు నిత్తము। పన్నెవాశినిం గాంతము ॥అన్నా॥

గీ॥ అట్టులేయని యామిధిలావనీశు
డధికముదమున సోదరు నాత్మజలను
మాండవీ శ్రుతకీర్తుల మహితగుణుల
భరత శత్రుఘ్నుల కొసంగె బాగుమీార॥

మ॥ జానకినాదరంబుమెయి సాకినపై జనకుండుగాంచె వి
ద్యానిలయుఁ గుణాలయ సుమాస్త్రసతీ సమరూపనూర్మిళా
మానిని నాపెలక్ష్మణుని మానినిగా నొనరించె భూమిపుల్
మానులుమెచ్చ నమ్మిథిల మండనుడత్యధి కోత్సవంబుగాఁ॥

వచ॥ అంతవలయు శుభకృత్యంబులు దీర్చి శ్రీ సీతారామ, ఊర్మిళా లక్ష్మణ, మాండవీభరత, శ్రుతకీర్తి శత్రుఘ్నులం దీవించి యరణంబులనొసంగి యయోధ్యకుం బుత్తెంచిన మార్గమధ్యంబున-

గీ॥ పరశురాముండు సర్వభూపాల హనన
కృతప్రతిజ్ఞుడు విలుబూని కేరిభవుని
విల్లువిరచినతోనె వెన్వెరుడై తె
రమ్ము నాపసగనుపింతు రణమునందు॥

మంజ—రాజవంశమును సర్వంబును। మారణముజేయు తలపూని
నేజనియించితి నని పై గవిసిన। యింతుక చిరునగవూని॥

వచ॥ సామంబున చక్కంబడకున్న వానివిలుతో దుర్బలుగా గ్రహించి విడచిన నతండు దేవాదిదేవా! నీమహిమ దెలియనైతిని క్షమింపుమని ప్రార్థించి మహేంద్రపర్వతంబున తపోనియతింబూని నివసించె నంత శ్రీరాముండు సాకేతంబుచేరి నగరప్రవేశంబుచేసి సుఖంబుండిరని యెరింగించిన—

మంజ—శుకయోగింగని పరీక్షితుండనె। సుదినంబీతరి చూడఁ
అకలంకంబగు సీతాసతి। కల్యాణంబును వినినాడఁ॥

వచ॥ ఆవలి కథావిధానం బెరిగించుడు నావుడు-

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

———:0:———

11. శ్రీరామవిజయము (హరికథ)



గీ॥ అట్లు దశరథనందను లతులవైభ
వాన్వితులునై యున్న కొంతకాలమ్మునరియె
నృపతికుంతులలతో నిట్లనె ధరణినిక
రామునకుఁగూర్చి గంచు విశ్రాంతినేను॥

వచ॥ వసిష్ఠుండెల్లి సుముహూర్తంబని నిర్ణయించిన ప్రకారం బలంకరించిరి యెల్లరహృదయంబులును వికసించె. నివ్వార్త కేకయాత్మజ దాసి యగు మందరయను వక్రగామిని విని—

మంజ——వేకువజామున నే కేకయసుత । ప్రేమతోఁ దగనబోయి
నీకనిద్దురను నున్నయా ఖమను । భీతివిడీయి దెచేయి.

మ॥ నిదురింపందగు కాలమాయిది యయో నీనిద్ర భద్రంబుగా
నెదురైరేకష్టపరంపరల్ గని నీవేలాగువర్తింతువో
ముదితా నీవొకదాసివైవి నిను సంపూజించువారెరి పో
వుదవా రాజపురంధ్రిసేనలకు లెమ్మా కేకరాట్టందనీ॥

హిం॥ తోడి——త్రిశ్ర

ప॥ లెమ్మాలెమ్మా మూఢురాలా । లెమ్మాసర్వమాయెనే॥ లెమ్మా॥

అ॥ సమ్మదమ్మానంజానకి । చరణసేవకై పోదము॥ లెమ్మా॥

1 సీతనయుం డాధరణీ । నేతయుడుగులంబట్టగ
నోతల్లీ కోసలాత్మజ । నొగిగొల్తువుగానియింక॥ లెమ్మా॥

వచ॥ అనినం గైకేయి గతంబాలించి యాశ్చర్య చకితయై మందరా యేమిదియని గుచ్చిగుచ్చియడిగి శ్రీరామపట్టాభిషేక విధంబెరిగి యిట్లు వితర్కించె.

గీ॥ రాముడే ధరణీశుడై ప్రబలునేని
సంతసమెకాని దానరాక్షసవినాశ
మెట్లులగునున్న దెల్పె వశిష్టుడిది వి
నాశనము చేయకున్న యన్యాయ మొనవు॥

వచ॥ వనితలంచి మంథర బోధనంబున వృద్ధనృపాలుని మోసగించి శం
బరాసుర వధాసమయదత్త వరంబులను వినుతో—

మంజ— రాముని సతితో పదునాల్గేడు లరణ్యవాస మొనరింపగ
భూమీధవుడై భరతుడు। ప్రజలను పోషణంబు గావింపగ॥

గీ॥ వరములను గోరుటన్ సత్యవాక్య బద్ధ
చిత్తుడై పంక్తిరథుడట్లు సెలవసంగ
సీతతో లక్ష్మణునితోడ చింతదక్కి
పయనమై తల్లులకు మ్రొక్కి వనికినరిగె॥

వచ॥ సరయూనదిందరిసి యందలి బల్లకట్టకంబు నడపునిషాద పతియగు
గుహునింగని తమపయనం బెరింగించి నదిందాటింపుమన నతం
డిట్లనియె—

చం॥ యొడయడసిన్నబాబును యెటో దొరసానిని జేర్తునోడ నా
పడవలో నీవు కాలిడగ వద్దుయదేమన చట్టుబండయే
పడతిగనయ్యె నీచరణపద్మముసోకిన బీదవాడ నా
పడతికెనా కెబువ్వ కరవాయెను యెక్కడదెత్తు చెప్పవా॥

వచ॥ మైత నీపాదధూళిచే శిల సతిగామారె నందురుగాన నీపదంబులు
కడగి తడియొత్తి పడవయందు కూర్చుండబెట్టుదునని శ్రీరాముని
పదంబులు శుభ్రంబుగా గడిగి తడియొత్తి నావపైనెక్కించి
ఆవలం జేర్చిన దాశరథి సంతసించి గుహుడా నీకేమీగలమన వతని
మనోవాక్కాయంబులు పవిత్రంబులై యున్నరదున శ్రీరామా.

మంజ—కులమువారికడ నేమిగొందుమో। కుంభినీధవుడ వినుము
జలధి దాటగాచేసితీవు। భవ జలధిదాటింపగనేము॥

గీ॥ అనుచు మ్రొక్కెడ నతనిమోహా స్తనెరిగి
సంతసిలిరామ చంద్రుండు స్వర్గతలము
చూరగొనుమని దీవించిచేర్రె దండ
కావనంబును సీతలక్ష్మణులతోడ॥

గీ॥ ఆకుటీల్లోకంబు నమరించికొని సుటు
తాత్రిర్మజుండు ఫలములంది తెచ్చి
దంపతుల కొసంగ తగుకీతి భుజియించి
వానప్రస్థ నియతి బూనిరంత॥

వచ॥ ఆవనంబు దశగ్రీవుండు సోదరియగు శూర్పనఖకు పసుపుకుంకుమలకు కాన్కగానిచ్చినదగుట భర్తృహీనయగు శూర్పనఖపుత్త్రులగు ఖరదూషణ త్రిశరులతో వారియనుచరులతో నందువసించియుండె.

మంజ—ఒకదినంబు (శ్రీ)రామచంద్రు। మదినొప్పారం దిలకించి
మకరాంకుని బారింబడి దానొక। మానిని రూపువహించి॥

వచ॥ (శ్రీ)రామునిండాసి యిట్లనియె—

జంజోటి—త్రిశ్రగతి.

ప॥ వన్నెకాడ నిన్నుప్రేమ। గన్నదాన వేగరారా ॥వన్నె॥
అ॥ కన్నియను చిన్నదాన। కౌగిలొసగి బ్రోవరా ॥వన్నె॥
2 నవమోహనాంగ నీకే। యువిదనొట్లు తగునురా
తవిలె నాదుమదికినీకు। తనురుచి వరియింపరా ॥వన్నె॥

మ॥ అనిపైరాదిలకించి రాముడను కాంతా వ్యర్థమీకోర్కె చక్కనిదో కాదో లభించె నీకరిత మత్కాలంబునం కొంత దాజనె నాపైభ్రమవీడి వేరొకని ప్రజ్ఞాశాలినిం భర్తగాగొనిసౌఖ్యంబుల నందుమంచనిన నక్రూరాత్మ దానిట్లనున్॥

గీ॥ వలచివచ్చిన నచుబోటివారి పీడ
కలతమునప్పుడు గల్గు సుఖంబు జూడ
కెలమి నోరెటులాడె నీకిట్టులాడ
చెక్కిలినొక్కి శతిదన్ను చెలమికాడ॥

వచ॥ అనిన (శ్రీ)రామచంద్రుడు దీనిమదమడంపమి ఫలంబు సున్నయని తలంచి—

మంజ—అతివా నేనొకసతితో సుఖముల। నందుచుంటి నిటుగనుము
సతిలేకొంటిగ చరించు తమ్ముని జాయపై యింకమనుమా॥

తోడి—రూపకం.

ప॥ రామసోదర వినుగోరితి। కారనన్ను దరిజేర్పర ॥రామ॥
అ॥ కాముని బారికి నోర్వను। కౌగిటనను దనియింపర ॥రామ॥
చ॥ నేముల్లోకంబుల నొక్కట। నేలురావణుని చెల్లెల
నీమెయి దేవాదులకున్నను। యేలిక చేసెద దశరథ ॥రామ॥
2 అన్న యేమి యనునోయని। యడిలవలదు మనకూటమి
కెన్నో విధముల మెచ్చెను। యిటువొమ్మని నను బుచ్చెను
చ॥ నన్ను తాంగ కొక్కోకము। సర్వమెరిగి యున్న నన్ను
వెన్ననిసుతు కూటమిలో। వినుతింతువు కామింతువు ॥రామ॥
వచ॥ అనిన లక్ష్మణుండు శ్రీరాముని మనోగతంబెరిగి కరవాలంబున నక్కపటచేడియ ముక్కుచెవుల చెక్కిన నది విలపించుచు చని తన కుమారులగు ఖరదూషణాదుల కెరిగింప—
మంజ—యిరువది వేల్బలగంబుతో వారలు। యేతెంచిన బోడగాంచి
యిరువురు నిమిషంబుల వధియించిరి। వీరతతో కదుమించి॥
గీ॥ ముక్కుచెవులు లేక రక్కసవీనులు
సుతులు లేక దుఃఖమతి యగుటను
లంకకేగి భీతి రావణుగనియేడ్చి
శూర్పనఖ యిటులనె నేర్పుమీర॥
శా॥ అన్నా రావణ చూచితే నరుడు రామాభిఖ్యతో పత్నితో
మున్నం జేరెను దండకావనము నన్మాన్యాక్షుల నైత్యులన్
యెన్నో వేలను చంపె నాకొమరులున్ హీనంబుగా చచ్చి రా
పైనన్నుం దగ దుంపనెంచిరిక నాపాట్లెల్ల గన్గొంటివే॥
వచ॥ అని యెరిగించిన నతండాపె నోదార్చి పుచ్చి కర్తవ్యాంశంబు నిర్ణయించుకొని సమస్త మాయాకవచుండగు మారీచుండాసి—
సీ॥ వింటివేనీవు ముక్కంటి విల్ దునిమి నాకవమాన మొదగూర్చినట్టి బాలిసుండు
దారనుగూడి దండకారణ్యవాసము జేసిమనవారి చండబలుల

వధియించుటే కాక పరమసుందరి నాదు చెలియలి ముక్కు_ను చెవులుగోసి
ఆయమబిడ్డల హతమార్చినట్టివాని కావరంబడగింప గావలెనిపు
డతని జాయ సురూపయుతా నటందాని
చెరను గొననెంచె నీవు శాంబరిని జూపి
అన్నదమ్ముల నిలువెళ్ళ నట్లొనర్పు
మనగ మారీచుడనియె నాతనికి గడగి॥

శ్రీరాగము—రూపకం.

ప॥ శ్రీరామున కపకారము। చేయన్యాయమకానే బళి ॥శ్రీరా॥
అ॥ యోరావణ దుష్టబుద్ధి। నొగితలపోసితి దశరథ ॥శ్రీరా॥
2 ముల్లోకంబుల కాది। మూలము రాముడే నిజము
చెల్లెలి నేరము లేక। చేయడట్లు ధర్మరాజు ॥శ్రీరా॥
3 సీతాజననము నిజముగ।.చెబులంకకని వినవే
ఆతన్విని గోరుటకాలం। బాసన్నంబని తోచెను ॥శ్రీ॥ ॥రాము॥
మ॥ మును గాధేయు డొనర్చు జన్నమును నేమూర్ఖుండనై నాశముం
బొనరంజల్ప గడంగ రాఘవుడు తెంపున్జూపి యొక్కమ్ముచే
వవధింగూలగవైచె నాటిభయముం బాయంగనై తింతకుం
జనజాలన్రఘురాము కెగ్గొనరుపం శంకేసియో రావణా॥
వచ॥ అనిన రావణుం డౌరా! దానవుండవుగావే. నరునకు భీతిలుదువే
నాయుపమ గుర్తింపుము. సువర్ణకు రంగమవై రాముపర్ణశాల
ప్రాంతంబున చరింపుము. నిన్నా నెలతగోరిపట్టనాత్మ్నను నంపగలదు.
అతని నీవు దవ్వులకుంగొంపోయి లక్ష్మణుని రాజీరుము. ఆవల
నొంటియగు భూపుత్రిని గొనితెచ్చెద—
గీ॥ నావచించిన రీతిని నడుపవేని
కఠిన తరకరవాలత ఖండనమ్మొన
రింతునని జళిపింప మారీచు డెదను
దలచె నిట్టులుభయమెద తాండవింప॥
మంజ—దురితాత్ముండగు వీనిచే। తనువు దొరగినంత నే ఫలమ్ము
కరుణావనుడగు రాముచే మడిసి। గాంతు నక్షయ సుఖమ్ము

2 అనితలంచి మారీచుడు కురంగమై। యామారీచుండంత
జని శ్రీరాముని పర్ణశాలకడ। చయ్యన చరించెనంత॥

గీ॥ దానిగాంచిసీత తనవిభునింగోరె
పట్టితెండు ప్రేమ బుట్టెననుచు
రాముడట్లుబోవ లక్ష్మణుడనె సోద
రా వినుమిక పట్టరాదుదీని॥

ఉ॥ కాంచనవర్ణ విహారిణి గాంచుము యీవరకెంకునేని యీ
చంచల నేత్రిముగ్ధగుట చయ్యనతెండనిగోరె మాయదో
తెంచె నెవండో దానవుడు దుర్నింపుడో కందు శరంబుబూని నా
మించినదేమి నీవిచట మేదినిపుత్రిని గాచుచుండుమా—

వచ॥ అని శ్రీరామచంద్రు డమ్మాయా కురంగంబు వెంటనంటిబోవ
కొంతవడికి హాలక్ష్మణా! లక్ష్మణాయనుయార్త నాదంబువినవచ్చుడు
జానకి లక్ష్మణునిగని-

దే॥—చతురశ్రగతి

ప॥ అన్నా లక్ష్మణ। యార్తనాదమదె॥ అన్నా॥
అ॥ నీయన్న గళరవము। నాలించితివే॥ అన్నా॥
చ॥ సన్నుతబలశాలియైన నీ। యన్న కేమి కీడోదవెనో
నిన్నుబిలచె తోడుగజను। మన్నయన్న గాపాడగ॥ అ॥
2 నీవుసుంత భయమందక। నిలచితేమి కతమొచెల్పు
పోవుమా అయోధ్యానిలచితె। పోవానాథునిగావగ
చ॥ ఆవిధినామాయజింక। నడిగితి స్త్రీజన చపలత
తో విభునకిగ్గానగూడెను। దుష్టదనుజ మాయగాదె॥ అ॥

గీ॥ అనినలక్ష్మణుండు అమ్మనీనాథుని
కెడరుపొడముటేమి యెరుగవాక్కా,
రాముబలముమాయ రక్కసుండెవ్వరో
పలికెనిట్లు బెగడు పడకుమమ్మ॥

వచ॥ అని నిబ్బరంబుగా వలుకు సౌమిత్రికి దుఃఖావేశంబున జానకి దు
ర్భాషలాడి తుదకిట్లులనియె-

మంజ—దాయాదద్వేషముచూపించితే। తమ్ముడై పుట్టియొకడు
శ్రీయుతంబు రాజ్యంబులాగికొని। చేర్చెనడవి నీవిపుడు
2 శ్రీరాముండుగతించుమియాద నా। చేయిబట్టనుంకించి
యారాధైర్యతనుంటివి రాముని। యార్తనాదమాలించి॥

వచ॥ అను రాముదేవి పల్కులాలించి సుమిత్రాత్మజుండు చెవులుమూసుకొని జననీ యింతకాలంబునుండియు నామనం బెరుంగవైతివి. కాని మ్మిదే పోయెదను. నీ వేను వచ్చునంతవరకు పర్ణశాలందాటి యీవలికి రావలదని రాముజేగిన మార్గంబుబట్టి పోయెను॥

గీ॥ రామలక్ష్మణులీరీతి భూమిజ నెడ
బాసిజన రావణుడుకపు మోసముసను
యోగిరూపంబుదాల్చి లోకోత్తరగుణ
జానకినిగొని లంకకై చనియెనంత॥

వచ॥ ఇట రఘురాముండు మారీచవధం బాచరించి వచ్చుచు మధ్యమార్గంబున నెదురువచ్చు తమ్మునింజూచి-

ఉ॥ తమ్ముడ జానకిన్విడచి దవ్వరుదెంచితి వేల నేను యీకొమ్మనురక్షసేయుమన కూళలురక్కసు లేమొయున్న న
న్నమ్ముము రామచంద్రయొకనాదములక్ష్మణ యంచువించు పో
పొమ్మని త్వత్సహాయముకు భూమిజబంపెను దూరియగ్రజా॥

వచ॥ అనిన సోదరా దానవాధముండొకండు మాయాకురంగంబై మత్శరంబున మరణంబందుచు నట్లరచె నని యెరిగించుచు పర్ణశాలందాసి చూచి—

ఉ॥ కీరవిహీన పంజరము కీర్తిలేని నరుండు సుందరా
కారముగానియవ్వనము కంజజుగానని రేయి భవ్యకా
సారములేనిపూవనము క్ష్మాపతిలేని ధరిత్రివాగ నే
డీ రహితుండ నేమిది కుటీరముజానకి లేమితమ్ముడా॥

భాగేశ్వరి—రూపకం.

పల్లవి॥ పతిమణిజానకి న। న్నకటమొడం బాసితివే॥ పతి॥

2 అనితలంచి మాతమాకురంగమై। యామాతేనుండంత
జని శ్రీరాముని పర్ణశాలకడ। చయ్యన చరించెనంత॥

గీ॥ దానిగాంచిసీత తనవిభునింగోరె
పట్టితెండు ప్రేమ బుట్టెననుచు
రాముడట్లుబోవ లక్ష్మణుడనె సోద
రా వినుమిక పట్టరాకుదీని॥

ఉ॥ కాంచనవర్ణ విహారిణి గాంచము యీవరకెంతునేని యీ
చంచల నేత్రముగ్ధగుట చయ్యనతెండనిగోరె మాయదో
తెంచె నెవండో దానవుడు దుంపుడొకండు శరంబుబూని నా
మించినదేమి నీవిచట మేదినిపుత్రిని గాచుచుండుమా—

వచ॥ అని శ్రీరామచంద్రుడమ్మాయా కురంగంబు వెంటనంటిబోవ
కొంతవడికి హాతమ్ముడా! లక్ష్మణాయనుయార్తనాదంబువినవచ్చుడు
జానకి లక్ష్మణునిగని-

దేశ—చతురశ్రగతి

ప॥ అన్నా లక్ష్మణ। యార్తనాదమదె॥ అన్నా॥

అ॥ నీయన్న గళరవము। నాలించితివే॥ అన్నా॥

మి॥ సన్నుతబలశాలివైన నీ। యన్నకేమి కీడొదవెనొ
నిన్నుబిలచె తోడుగజను। మన్నయన్న గాపాడగ॥ అ॥

2 నీవుసుంత భయమందక। నిలచితేమి కతమొదెల్పు
పోవుమా అయోధ్యానిలచితే। పోవానాథునిగావగ

మి॥ ఆవిధినామాయజింక। నడిగితి స్త్రీజన చపలత
తో విభునకొగ్గనగూడెను। దుష్టదనుజ మాయగాదె॥ అ॥

గీ॥ అనినలక్ష్మణుండు అమ్మనీనాథుని
కెడరుపొడముటేమి యెరుగవొకొ
రాముబలముమాయ రక్కసుండెవ్వరో
పలికెనిట్లు బెగడు పడకుమమ్మ॥

వచ॥ అని నిబ్బరంబుగా పలుకు సౌమిత్రికి దుఃఖావేశంబున జానకి దు
ర్భాషలాడి తుదకిట్లులనియె-

మంజ— దాయాదద్వేషముచూపించితె। తమ్ముడైపుట్టియొకము
(శ్రీ)యుతంబు రాజ్యంబులాగికొని। చేర్చెనడవి నీవిపుడు
2 (శ్రీ)రాముండుగతించుమీాద నా। చేయిబట్టనుంకించి
యారాఘైర్యతనుంటివి రాముని। యానాదమూలించి॥

వచ॥ అను రాముదేవి పల్కులాలించి సుమిత్రాత్మజుండు చెవులుమూసు
కొని జననీ యింతకాలంబునుండియు నామనం బెరుంగవైతివి. కాని
మ్మిదే పోయెదను. నీ వేను వచ్చునంతవరకు పర్ణశాలందాటి యీా
వలికి రావలదని రాము డేగిన మార్గంబుబట్టి పోయిన॥

గీ॥ రామలక్ష్మణులిరీతి భూమిజ నెడ
బాసిజన రావణుడుకపు మోసమునను
యోగిరూపంబుదాల్చి లోకోత్తరగుణ
జానకినిగొని లంకకై చనియెనంత॥

వచ॥ నట రఘురాముండు మారీచవధం బాచరించి వచ్చుచు మధ్యమా
ర్గంబున నెదురువచ్చు తమ్మునింజూచి-

ఉ॥ తమ్ముడ జానకిన్విడచి దవ్వరుదెంచితి వేల నేను యీా
కొమ్మనురక్షసేయుమన కూళలురక్కసు లేమొయున్న న
న్నమ్ముము రామచంద్రి యొకనాదములక్ష్మణ యంచువించు పో
పొమ్మని త్వత్సహాయముకు భూమిజబంపెను దూరియగ్రిజా॥

వచ॥ అనిన సోదరా దానవాధముండొకండు మాయాకురంగంబై మత్క
రంబున మరణంబందుచు నట్లరచె నని యెరిగించుచు పర్ణశాలండాసి
చూచి—

ఉ॥ కీరవిహీన పంజరము కీలితలేని నరుండు సుందరా
కారముగానియవ్వనము కంజజుగానని చేయి భవ్యకా
సారములేనిపూవనము క్ష్మాపతిలేని ధరిత్రివాగ నే
డీ రహితుండె నేమిది కుటీరముజానకి లేమితమ్ముడా॥

భాగేశ్వరి—రూపకం.

పల్ల॥ హా పతిమణిజానకి న। న్నకటయెడం బాసితివే॥ హా॥

సైన్యంబుల గూడుకొని సముద్రంబునకు వారధింకట్టి సువేలాద్రి పయివిడసిన——

మంజ——దశకంఠునితమ్ముడౌ విభీషణుడు। ధర్మంబుల నెరిగింపఁగా
నసిగాదనితన్నిన శ్రీరాముని। శరణందెను యనుకంపఁగా
2 అంగదునంపెను రాయబారిగా। నారావణు కడకుఁగా
అంగీకరింపక దురమునకే। నయ్యసురేంద్రుడు గడఁగఁగా॥

వచ॥ తలపడిన భీకరసంగ్రామంబున రావణుని బంధుమిత్రపుత్రాదుల నందర వధియించి తుదకు శ్రీరామచంద్రుడు రావణుని లాతలంబునకు బలిగావించి లంకాపురంబు విభీషణునకు పట్టంబుగట్టి——

గీ॥ జానకీసతి సాధ్వీత్వ శంక దీర
అగ్నిచే పూతయైనంత నమరపుష్ప
కాధిరూఢత సాకేత మధిగమించి
తల్లులకు మ్రొక్కి తమ్ముల దయనుచూచి॥

వచ॥ అంత మహావైభవంబున శ్రీరామచంద్రమూర్తి పట్టాభిషిక్తుండై న్యాయపరిపాలనం బాచరించుచుండ——

గీ॥ అంతకొంత కాలమరిగిన యొకనాడు
రామచంద్రుడొక్క రాత్రిపురము
గలయ దిరుగుచుండగా నాగరులలోన
నొకడు సతినివీడి యొప్పకున్న॥

మంజ——రాముడతనితో సతివిడవగునట। రా యేలుకొమ్మనంగ
రాముడనుకొంటివె పెండ్లామును। రావణుడెత్తుకపోవంగ
2 సిగ్గులేక కొనివచ్చి యేలుకొని। ఛీయూడువారి రేకొట్టఁగా
లగ్గగు దీనిని నేనొల్లను నీ। లాతిమాట చెవిబెట్టఁగా॥

వచ॥ అనిదూరిన విచారంబున శ్రీరామచంద్రుడు యిలుచేరి సౌమిత్రిం జీరి యాసీతంగొని చని వాల్మీకిపర్ణశాల ప్రాంతంబున విడచిరమ్మని పంపిన పూర్ణగర్భవతియగుట వాల్మీకి రక్షణంబున నప్పర్ణశాల కుశలవులను కుమారులంగనియె. లక్ష్మణునకు అంగద చంద్రకేతులును

భరతునకు దక్షుండు పుష్కలుండును శత్రుఘ్నునకు సుబాహు శ్రుతసేనులును జనించిరి. కొంతకాలంబునకు రామునందనులగు కుశలవులు వాల్మీకివలన నుపవీతులై తద్విరచిత రామాయణ గానం బాచరించుచు నయోధ్యకుం జేరిన శ్రీరాముడు గ్రహించి దారం బిలపించి సతీత్వ పరీక్షంగోరిన జానకిభూవివరంబు చొచ్చిన శ్రీరా మాదులు కుశలవులకు పట్టముగట్టి సరయూనదిం బ్రవేశించిరి—

కం॥ యీరామాయణ సత్కథ నోహూరగ చదువ విన్ననుక్ సకలంబౌ
కోరికలుదీరి యావల శ్రీరాముని సేవదొరుకు స్థిరముగ రాజా॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

12. శకుంతలోపాఖ్యానము (హరికథ)

మంజ—అంతపరీక్షితు డావలిచరితం। బానతీవె దయతోడ
సంతసంబు బెనగొనభాగవత। సారంబును గొనువాడ॥

వచ॥ అనిన శుకుండిట్లనియె. నాకుశునకు నతిథి, వానికి నిషధుండు, వానికి నభుండు, వానికి పుండరీకుండు, వానికి నహీనుడు, వానికి పారియాత్రుడు, వానికి బలుడు, వానికి జలుండు, వానికి వజ్రనాభుండు, వానికి శంఖనుండు, వానికి విధృతి, వానికి హిరణ్యనాభుండు వానికి పుష్యుండు, వానికి ధ్రువసంధి, వానికి సుదర్శనుండు, వానికి నగ్నివర్ణుండు, వానికి శీఘ్రుండు, వానికి మరువు, వానికి సంధిరుడు, వానికిసమర్థణుండు, వానికి మహాస్వంతుండు, వానికి విశ్వసాహ్వుండు వానికి బృహద్బలుండు, జనించిరిది సూర్యవంశ విధానము. యింక చంద్రవంశం బెరింగించెద నాలింపుము—

గీ॥ వేయితలలతోడ వెలుగు జగన్నాథు
బొడ్డుదమ్మిబమ్మ బుట్టె మొదలు
వానికత్రిపుట్టె వాడుద్భవంబయ్యె
వానిపుత్రుడు క్షపాకరుండు॥

మంజ—అతడు సురగురుకడగల విద్యల। నార్జించుచు మిఱిమీరి
ఆతనిదారను తారనుకామత। నాక్రమించి వనిజేరి
2 కాపురముండిన సతినిమ్మని గురు। డోపికతనుగోరినను
కోపంబున నీనంచ నిధిఃకృతి। గురుని సాగదోలినను॥

గీ॥ గురుడుసురల కెఱకపరచిన వారేగు
దెంచిచంద్రుతోడ మించిపోరు
టెఱిగిదానవాళి సురలపై గవిసిన
మీరివారిపోరు ఘోరమయ్యె॥

వచ॥ బ్రహ్మదేవుడరుదెంచి వారిని వారించి గురుసతి నతనికిప్పించిన నా సతిగర్భంబున నొకబాలుడుద్భవించిన మరలగురుశిష్యులకు వివాదంబుపొడమె. విధాత తారనుంగాంచి—

దివ్యమణి—త్రిశ్రగతి.

ప॥ శంకింపకుమా తార। చిన్నివాడెవని సుతుడు ॥శంకి॥
అ॥ బొంకవలదు యెఱిగింపుము। పొలతీ నిజమెంతగలదో ॥శంకి॥
2 ఏమనివిన్నవింపగలను। యెటులదెల్పుదీనిజమ్ము
సామిానీ వెరుంగనిది। జగములోన గలదేయిపు ॥దేమి॥
3 నేనెటులన్నను చెల్లదు। మానిని యనుభవము గల్గు
దానవగుట నమ్మకమ్ము। తగులు చెప్పుమోతనయ ॥శంకిం॥
4 నిక్కమెరిగించెదనే। నీరే రేనిగూడి
యిక్కుమారుగంటిని యిక। పెక్కులేల లోకపాల ॥యేమ॥

గీ॥ అనుచు తారయెరింగింప నావిధాత
బాలుచంద్రునకొసంగి పంపనతడు
బుధుడటంచని పేరిడె బుధుడిలయను
కన్యయందు పురూరవు గాంచెనధిప॥

వచ॥ ఆపురూరవుడు మిత్రావరుణు శాపంబున మానవ కాంతయగు నూర్వసింగూడి నాయువు మొదలగు నార్వుర కొడుకులం గనె. వారిలో విజయునకు భీముడుజనించె. నాతనికి కాంచనుడు, వానికి

హోత్రకుండు, వానికి గంగాజలంబు పుక్కిటంబట్టిన జహ్నుండు, వానికి పూరుండు, వానికి బాలకుండు, వానికి నజకుండు, వానికి గుశుండు, వానికి గుశాంబువు, వానికి గాధికి పుట్టిరి. వానికి సత్యవతి జనించె. నామెకు జమదగ్ని జనించె. వానికి క్షత్రియకులహననుండు పరశురాముండు బుట్టె. ఆగాధి విశ్వామిత్రుండు జనించె. నది యట్లుండనిమ్ము. నిక పురూరవు రెండవకొమరుండగు నహుషునకు యతియు, యయాతి, సంయాతి, నాయాతి, వియతి, వికృతియను ఆర్గురు కుమారు లుదయించిరి. అందు మొదటివాఁడగు యతిరాజ్యంబుబాసి, యడవికింబోయిన యయాతి రాజేంద్రుఁ డయ్యె—

మంజ— శుక్రునికూఁతురు దేవయానయను । సుందరాంగి యొకనాఁడు
విక్రమవంతుఁడు దనుజేశుని సుత । విమల శర్మిష్ఠగూడి॥

ఉ॥ పూవనమందునాఁడి జలముంగని స్నానమొనర్ప చీరలన్
నావనతీరమందు నిడి । యంమునుంగగ నారదుండు నా
త్రోవజనంగ సిగ్గున తలోదరులందరు చీరలందగా
త్స్మావర దేవయాన దనుజాధిపుకూఁతుఁడు చీరగట్టఁగన్॥

వచ॥ శర్మిష్ఠ దేవయానతో వాదాడి—

మ॥ తులువత్వంబున దారతమ్యమెదలో దోషింపగా నీకనా
వలువంగట్టితివే ఫలం బనుభవింపంజేతు 'నంచామె చే
తులుకాళ్లుల్ వడిగట్టికూపమున నెంతో మోసతంద్రోచి నె
చ్చెలులుందా వృష పర్వపుత్రిజనిరోన్ చింతింపక స్వైరవిధిన్॥

వచ॥ ఆకూపంబున దేవయాని విలపించుచుండ యయాతి నరపాలుండు వేటానక్తింజని యావనంబుజేరి కూపమందున్న దేవయానను బయలుకుందీసిన దేవయాన నతనికిట్లనియె—

మంజ— ననుపాణిగ్రహణం బొనరించుట । నాకీవె నాథుఁడవు
జననాయక వరియించి సతంబతి । సౌఖ్యంబులనిడి బ్రోవు॥

గీ॥ మనుచువచియించి పైకొను నబలచరిత
మానృపాలుండెరింగి మీరగ్రికులులు

క్షత్రియులమైన మముఁగోరజనునె నాగ
నసురగురువరపుత్రి యిట్లనియెమరల॥

నాటకురంజ—రూపకం.

ప॥ వినుమెట్లైనను నీవె। విభుఁడవు నాకో నరవర ॥విను॥

అ॥ జనవందిత నాకట్టులు। శాపంబొకటుండె నయ్య ॥విను॥

2 తొల్లిదేవగురుని సుతుడు। యెల్లవిద్యల నెరుగగ మా
యిల్లుజేరి మాజనకుని సే। వించినేర్చె నాపైనను ॥విను॥

3 వానిగోరియుంటినని। వాడెరింగి యొప్పకున్న
వానివిద్య లక్కరకుఁ। రానట్టులు శపియించితి ॥విను॥

4 అతడునన్ను గూడకోప। మందియు ప్రతిశాపంబిడె
క్షితిపతి పతియగుగాకని। జీవితేశ గ్రహియింపుము ॥విను॥

వచ॥ అనివచియించిన శుక్రుండరుదెంచి గతంబాలించి యయాతికి దేవయానినొసంగి వివాహంబాచరించి దనుజరాజనందనియగు శర్మిష్ఠం గూడా నొసంగిపంపిన నతండు దేవయానివలన యదు దుర్వసులను నందనులను శర్మిష్ఠయందు ద్రుహ్యుండునను పు బూరువునను కుమారులంగాంచె. కొండొకకారణంబున శుక్రుండు యయాతికి ముసలితనంబుగల్గ శాపంబిచ్చిన కుమారులలో పూరుండుతండ్రి జరగ్రహించి తనయవ్వనంబొసంగె. కొంతకాలంబునకు యయాతి సుతునకు యవ్వనంబుతోఁబాటు రాజ్యపాలనంబు నొసంగి తపోవనికిం జనియె. నాపూరునకు జనమేజయుండు ఆతనికి ప్రాచిన్వాంసుడు, వానికి ప్రవిరోధమన్యువు, వానికి జారువు, వానికి సుద్యువు, వానికి బహుగతుండు, వానికి శర్యాతి, వానికి సంయాతి, వానికి రౌద్రాశ్వుండు, వానికి ఋతేపువు, వాని కంతిసారుండు, వాని కప్రతిరథుండు, వానికి కణ్వుండు, వానికి మేధాథితి, వానికి రైభ్యుండు, వానికి దుష్యంతుండు బుట్టె—

మంజ—ఆదుష్యంత నృపాలుడువేటకు। నడవిజొచ్చి యొకనాడు
బాధించెను మృగముల వీరత। బాహుబలంబున జూడు॥

గీ॥ యిట్లువేటాడి యలసియొక్కంత విశ్ర
మింపననువగు దరిగోరి యేగునంత
కణ్వునాశ్రమమద్ధిని గాంచిచేర
పర్ణశాలను చక్కని పణతినిలచె॥

వచ॥ ఆచిగురాకుబోడినిగాంచి దుష్యంతుడు కామోద్రిక్తమనస్కుండై
చెలికానిం జూచి——

ధన్యాసి—మిశ్రగతి.

ప॥ వింటిమా యెందైన। యిట్టిజగన్మోహిని గలదని ॥వింటి॥
అ॥ కంటిమాకలనైనను సరి। కంతిచేతిలో కటారి ॥వింటి॥
మి॥ తుంటవిల్తుజనకుడైన। కంటజూచి నిలువగలడె
కంటగించి యప్సరసల। కరుణించునె సురపతియును ॥వింటి॥

ఉ॥ దానివిలాస పుంగుములు దాసిమనోజ శరాక్షియుగ్మ మ
ద్దాని కుచద్వయీగరిమ దానివళిత్రయి సుందరంబు య
ద్దాని పిరుందులందమును దానియొయారము దానిహావముల్
గానము మున్ను నెందయిన గానముదానికి సాటియయ్యెదే॥

వచ॥ అని సమీపించిన నమ్మానినీ వతంసం బాతిథ్యం బొసంగిన——

మ॥ వనితా యెవ్వరిదానవీవు యిటుకణ్వావాస మందుంటి నీ
జనకుండెవ్వరు నామమేమి ననుమెచ్చంజేసి తాతిథ్యతన్
నినుపెండ్లాడిన భాగ్యశాలియెవఁడో నీరేజపత్రాక్షి యె
ల్లనెరింగింపగదే యనంగవిటులా లావణ్యతాబల్కుడున్॥

సీ॥ జననాథమేనకయను కామినీమణిన్ వరియించెగాధినందనుడుమున్ను
సంసారగోష్ఠినిం జరుపకాలముకొంత గర్భమైయామెకు గల్గినాను
పుత్రికామోహంబు బోనాడిమేనక భువిపయినన్విడి దివికినేగ
తపమొనర్చుచుగాధితనయుండునన్విడనాడె నంతటనుకణ్వమునికరుణ
తోడగొని తెచ్చి పెంచెనో రేడ నేట
రేపటం బెండ్లిగావింప భూపవరుల
వెదకుచున్నాడు తగిన పృథ్వీశుకొరకు
యిప్పుడేగెను నాతండ్రి యిందరిసభకు॥

వచ॥ అని యెఱింగించిన దుష్యంతనృపాలుండా శకుంతలంగని—

పంజ—బాలానినుగనినంతట నేనతి। బాళిగాంచితిని నేను
నేలాశంకింపంగరమ్మ భువి। పాలుండను దయజూడు॥

గీ॥ ననువరించిన నీతండ్రికిని హితంబు
గలుగు రాపుత్రివగుటనో లలనచెల్లు
నీకుగాంధర్వ వైవాహ మిాకుటీర
మునను విహరింత మననామె మోామువాంచి॥

వచ॥ ఆర్యా! తామెవ్వరో నేను దుష్యంతనృపాలు వరియించితినన
నతండు సంతసిలి కలయూపెఱింగింప గాంధర్వవిధిని—

కం॥ నరపాలుడు మేనకసుత మరుకేళిని మెలగుచొక్క మాసంబుండన్
తరుణికి చూలేర్పడగను ధరణీశుండనియె కూర్మి తలగియెటోచనన్॥

మ॥ సరసీజేక్షణ నేను వేలకయి కాంక్షంజేరి తిన్నిందునన్
నరిగెన్ బెక్కదినంబు లేగతిని రాజ్యంబుండెనో గాంచగా
న్నరుగన్నెంచితినీవు నీజనకునాజ్ఞాబద్ధతన్ రమ్మటం
చు రయంబొప్ప నృపాలు డామెవిడి దానుంజేరె పట్టంబుకున్॥

వచ॥ అంత కొన్నిదినంబులకు కణ్వుడరుదెంచి గతంబాలించి సంతసించె
నవ్వల శకుంతలాగర్భంబున శుభముహూర్తంబున కుమారుండుద
యించిన-కణ్వుండు—

శమాచి—చతురశ్రగతి.

ప॥ పోయిరమ్మ ప్రియకుమారి। భూవిభుడా విభుకడకు ॥పో॥

అ॥ శ్రేయమ్ములు గల్గుత నీ। చిన్నవానిగొని రయమున ॥పోయి॥

2 అత్తమామలనుభక్తి। నాదరించి పూజింపుము
చిత్తము హరియందుంచుము। సేవించుముప్రాణేశ్వరు ॥పోయి॥

గీ॥ అనుచు మునిబాలకులను తోడంపిన జని
కొలువునందున్న దుష్యంతుకును నమస్క
రించిబాలునిజూపి నరేంద్రుడెరుగ
నట్లుమారాడకున్న నయ్యతివయనియె॥

చం॥ నరవర చూడనల్లునికి న్యాయము పుత్రు నెరుంగకున్న న
న్నెరుగవె కణ్వునాశ్రమము కీవసుదేరవె వేటకాంక్ష సుం
దరి నినువీడ ప్రేమమున దన్నుమటంచు ననుస్మరింపవే
మరచితివే యిటుల్ పలుప మానవనాథుల కెంతు జెల్లునే॥

మంజ—అనినతోనె యశరీరవాణి। యోయవనినాథ యిటువినుము
గనుము ప్రేమ నీసతియె కొమరుని। గాంచుము సురసమ్మతము॥

వచ॥ అనిన భార్యాపుత్రుల నేలుకొని దుష్యంతుడు అంబరవాణిచే భరింప ప్రోత్సహింపబడుకతన భరతుండని కొమరునకు నామంబుంచె. నాభరతుడు పాలించుకతన నిదిభరతఖండమునాబడె. నతనికి వితథుండు, వానికి మన్యువు, వానికి నరుడు, వానికి రంతిదేవుండు జనించిరిట్లు యయాతివంశంబవిచ్ఛిన్నంబుగా సాగుచుండె. నికనజామీఢునకు ఋక్షుండు, వానికి సంవరుణుండు, వానికి తపతి, వానికి కురువు, అతని పాలితంబగుతలంబు కురుక్షేత్రంబయ్యె. నాకురువునకు సుధనువు. వానికిసుహోత్రుడు, వానికి చ్యవనుండు, వానికి కృతి, వానికి వసువు వానికి బృహద్రథుడు, వానికి కుశాగ్రుండు, వానికి ఋషభుండు, వానికి సత్యహితుడు, వానికి బుష్పవంతుడు, వానికి జహ్నువు, వానికి సురథుండు, వానికి విదూరథుండు, వానికి సార్వభౌముడు, వానికి జయత్సేనుండు, వానికి రథికుండు, వానికి నయుతాయువు, వానికి గ్రోధనుడు. వానికి దేవాతిథి, వానికి ఋక్షుండు, వానికి భీమసేనుండు, వానికి ప్రతీపుండు, వానికి దేవాపి, శంతనబాహ్లీకులు జనించిరి—

మంజ—ఆదేవాపి తపోనియతాత్మను। నడవి జేరె బాల్యమున
ఆదట మాతామహరాజ్యమ్మున। కరిగె నాబాహ్లీకుండు
2 శంతనుండు రాజ్యాధినాయకత। చాలకాలమిలనేలెక్
సంతుగాంచె గంగాసతియందున। సద్గుణగణు నతిబాలిక్॥

వచ॥ ఆకుమారుండు భీష్ముండనబరగె. నాశంతనునకు దాశకన్యకయగు సత్యవతియందు చిత్రాంగద విచిత్రవీర్యులు బుట్టి రందు చిత్రాంగదుండు గంధర్వులవలనహతుడైన భీష్ముండు కాశీరాజకుమారికలగు అంబికాంబాలికలనుదెచ్చి విచిత్రవీర్యున కంటగట్టె. నతండుసంతాన

రహితుండై మృతినందిన తల్లియగు సత్యవతి పనుపున వ్యాసుండు క్రమముగా వారికి ధృతరాష్ట్ర పాండురాజుల నొసంగె. అందుధృత రాష్ట్రునకు గాంధారియందు దుర్యోధనాది పుత్రశతంబును దుస్సల యనుకన్యకయు జన్మించిరి. పాండురాజుసతులగు కుంతీమాద్రులకు ధర్మ భీమార్జున నకులసహదేవులు జనించిరి. వారలకు ద్రౌపది యందు క్రమంబుగా ప్రతివింధ్యుండు శ్రుతసేనుండు శ్రుతకీర్తి శతా నీకుండు శ్రుతకర్ముండు ననుకుమారులుదయించిరి. కాక ధర్మరాజు నకు పౌరవతియందు దేవకుండును, భీమునకు హిడింబియందు ఘటో త్కచుండును, కాళియందు సర్వగతుండును, సహదేవునకు విజయ యందు సుహోత్రుండును, నకులునకు రేణుమతియందు నిరమిత్రుం డును, అర్జునునకు నులూపియందు యిలావంతుండును, చిత్రాంగద యందు బభ్రువాహనుడును, సుభద్రయందభిమన్యుడును జనించిరి. పరీక్షిద్భూపాలా యిదిమీవంశము. యికముందు యిరువదియైదవ వాడు బ్రహ్మక్షత్రుడు వానితో మీవంశమంతరించును—

గీ॥ ఆయయాతి తనయులందు జ్యేష్ఠుండగు
యదువువంశ వివరమాలకింపు
భక్తితోడవిన్న వ్రాసినచదివిన
పుట్టబోడు హరియెబుట్టుకతన॥

వచ॥ అయ్యదువునకు ముప్పదిరెండవ వాడగు కురువునకు వృష్ణియు, వానికి లోమనుండును, వానికి కపోతరోముడు, వానికి యనువు, వానికి దుందుభి, వానికి విద్యోతనుండు, వానికి బునర్వసువు, వానికి నాహు కుండు, వానికి దేవకుండు, నుగ్రసేనుండునను వారిద్దరు జనించిరి. అందుదేవకునకు నల్గురుకుమారులును, దేవకీదేవి మొదలగు కుమా రిక లేడ్వురును జనించిరి. రెండవవాడగునుగ్రసేనునకు గంసాదులు తొమ్మండుగురు గల్గిరి—

మంజ—ఆకంసుండపనీ భారము। కన్నులపెదతండ్రిని జంపెన్
లోకంబున బల్దురితాత్ముం। డై కూరకర్మలం జలిపెన్॥

వచ॥ అది అట్లుండ అంధకునికుమారుండగు భజమానునకు విధూరథుడు బుట్టె. వానికి శినియు, వానికి భోజుండును, హృదికుండును గల్గిరి. అందు హృదికునకు దేవమీఢుండు అతనికి శూరుండు గల్గెరు.

గీ॥ శూరుడాత్మసతియు సుందరిమారిష
యనెడుదానివలన నధికబలుల
సుతులబదుగురపయి సుతల నేవురగాంచె
దోసతోటనంగ భాసురముగ॥

వచ॥ వసుదేవుండు, దేవభాగుండు, దేవశ్రవుండు, నారకుండు, సృంజయుడు, శ్యామకుండు, కంకుండు, నసీకుండు, వత్సకుండు, వృకుండు, ననుకుమారులను పృథయను నామాంతరముగల కుంతియు, శ్రుతదేవయు, శ్రుతకీర్తియు, శ్రుతశ్రవసయు, రాజాధిదేవియు నను కుమారికలగాంచె. నందు పెద్దదియగు పృథనుమిత్రుడగు కుంతిభోజునకు దత్తపుత్రికగానిడుట నది కుంతియనబరగె, నాయమకుంతిభోజునియింట బెరుగుచుండ దుర్వాసుడరుదెంచి వేల్పులంజీరు విద్య నెరింగించె—

ఉ॥ చిన్నతనంబు నన్పృథ యశేషఫలప్రద మంత్రశక్తిచే
గ్రన్ననమింటిభాస్కరుని రమ్మనిచీరిన వచ్చి వెంతిపా
మ్మన్నను రిత్తపోక నొకయర్భకు నాయమకిచ్చె నామెయు
న్నన్న యిటేలగల్గె ననునారడిపుచ్చురె లోకులెల్లరుల॥

* శుభపంధవరాళి—చతురశ్రగతి.

ప॥ ఏమసేతుదైవమా న। న్నిట్లు జేశితే ॥ఏమి॥
అ॥ యీమహి దలమొత్తితిరుగ। నెట్లగును వివస్వత ॥యేమి॥
2 కన్నియ నే చిన్నవాని। గాంచితినని విన నగరే
వన్నెవ్వరు వరియింతురు। నాగతి యెటుగావలెనో ॥యేమి॥

చం॥ అనివిలపించి బాలకుని యందొకచోటను నిల్పిదాదిచే
ఘన మయమందసం బొరుల గాంచగ నీకయ దేనోనర్చి లో

సనిపి సముద్రవేగమున నద్దిజన న్నోనరించి యిల్లుజే
రినగని సూతుడాసుతుని పేర్మిమనుబెంచుకొనె న్గుమారుగన్॥

వచ॥ ఆబాలకుండే ఘోరతరణ మూలకందంబగు కర్ణుండు నాకుంతీదేవిని నీపప్రియితాపామండపగు పాండురాజు వివాహంబాడె. నామెతో బుట్టువగు శ్రుతశ్రవసనుచేదిభూమీశుండు దమఘోషుండు వరింప వారికి శిశుపాలుండుగల్గె, నామెసోదరియగు శ్రుతదేవను వృద్ధశర్మ వరింప వారికి దంతవక్త్రుండుబుట్టె. నిట్లుకడమవారలుగూడా సంతానవంతులైరి. కంసచెలియంత్రి వసుదేవానుజులు వరించి సంతానవంతులైరి. యిక వసుదేవుండు——

సీ॥ రోహిణీసతిని వివాహంబాడి బలగదసారణవిపుల ధ్రువాదులగనె
పౌరవియందు సుబాహుసుభద్రు దుర్మదభద్రులనెడి కుమారులగనె
మదిరనువరియించి మరియు నందోపనందనకృతకాదుల తనయులగనె
కౌసల్యయందున ఘనకేశిరోచనయందు ప్రహస్త హేమాంగదుగనె
యవల నిళయందు యదుముఖ్యులైనవారి
వెలయు శ్రుతదేవయందు విప్పృష్ఠునొకని
శాంతియందున బదుగుర సాహదేవ
వలన నెనమండ్రు తనయులంబడసె నధిప॥

వచ॥ ఆవలదేవకియందు క్రమంబుగా కీర్తిమంతుండు, సుషేణుండు, భద్రసేనుండును, ఋజువును, సదమనుండును, భద్రుండును, సంకర్షణుండును, నను యేమ్వురగాంచి కంసకరవాలంబునకర్పించె. నావల——

మంజ——దుష్టహనన మొనరింపగ। పాపులతో ట్రొగడ తేర్పగను
శిష్టజనావనుడగు శ్రీహరి। కృష్ణుండై జనియించగను॥

వచ॥ ఆబాలకుని నందయశోదలకడ నుంప నతండుపెద్దవాడై కంసాదివిమతుల వధియించెనన పరీక్షన్మహారాజు శుకయోగీంద్రా ఆశ్రీకృష్ణ పరమాత్మ చరితంబనేకభంగుల వచియింతు రదిసాకల్యంబుగా నెరిగింప వేడునునది శ్రీమహాభాగవతాంతర్గత నవమస్కంధము——

శ్రీ॥ శ్రీ॥ శ్రీ॥ శ్రీ॥ శ్రీ॥



శ్రీరస్తు—అవిఘ్నమస్తు.

శ్రీగురుపరబ్రహ్మణేనమః.

శ్రీ కృ ష్ణ భా గ వ త ము.

(హ రి క థ)

ద శ మ స్కం ధ ము

———:o.———

13 శ్రీకృష్ణ జననము

గీ॥ శుకమునీంద్రుఁడుత్తరసుతున కనియెనిట్లు। లుగ్రసేనాత్మజుఁడు
కంసుఁడుజ్జ్వలముగ। సోదరిని దేవకీదేవి శూరసేను। తనయుఁడగు
వసుదేవుని దారఁజేసి॥

మంజ—చెల్లెలినిశ్వశురాలయంబుకడ। జేర్చిరాగ నుంకించీ
యుల్లము సంతసవార్ధిఁదేల రథ। మున్నెక్కఁగ గావించీ॥

వచ॥ కంసనృపాలుండే రథచోదకుండై చనుచుండ మార్గమధ్యంబున
నెల్లరాలింప నంబరవాణి యిట్లనియె—

మంజ—అవురాకంసా సంతసింపకీ। యతివనందనులలో
తవుననియెన్మిదవవాడు మారక। మవురా నీకీయిలలో॥

గీ॥ కంసుఁడశ్రుతియాలించి కనకరథము। వేగడిగి కరవాలంబులాగి
కోప। ముక్కు మిగులంగ చెల్లెలుకొక్కఁబట్టి। దిగిచినంగాంచి
యావసుదేవుఁడడలి॥

మలయమారుతము—చతురశ్ర.

ప॥ బావాతగునా। యిదిశ్రేయమగునా ॥బావా॥

అ॥ కోవిదుండవు సర్వమెరిగిన। కువలయేశుఁడ విట్లుప్రేమిడి
బోవిడచి చెల్లెలినింజంపగ। బూన నగరెయెల్లరునునా ॥బావా॥

మ॥ అనిప్రార్థింపగ కంసు డిట్లనియె। బావా మింటిపల్కుల్ విసర్గ
తనకుంగానిది ధర్మముస్నేదయ। చిత్తంబందు నర దాల్ప కీ
వనితంజంపి మరొక్క చంద్రముఖిని వైవాహముంజేతు నీ
కు ననున్నడ్డకు పొమ్మటన్నగని యాహ్రాత్ముతో నిట్లనున్॥

వచ॥ బావా! కంసరాజా! స్త్రీహత్య కేలబూనెదవు. యీసతికిజనించు
కుమారునివలనఁగదా! నీకుభయము—

గీ॥ తరుణికిజనించు బిడ్డలందరను నీకు। నిచ్చెదను వారిజంపు మీ
యింతివిడువు। మనిన సరియని కంసుఁడా యతివవిడచి। యింటి
కేగెను పైకొన్ని యేండ్లుగడువ॥

వచ॥ దేవకీదేవి చూలుధరించి కీర్తిమంతుఁడను కుమారుంగాంచె. వసు
దేవుఁడాడితప్పజాలక నాబాలకుని కంసుదరికిదెచ్చి—

మంజ—బావానీచెలియలు యీబాలుని। ప్రసవించెను గను నేను
వేవేగమ నీనిండెగజూచియు। భీతినీమదినిపీను

2 మనిమెరిగించిన కంసుండనునో। యనఘా యిటువినుము
ననుభయపెట్టున దష్టముగర్భము। గనుకినీని గొనిచనుము॥

గీ॥ అనుచు మరలబాలు నావసుదేవున। కొసగిపంపుపిదప కొడు
లేవు। రుద్భవిల్లిరొకట లోకసంచారి నా। రదుఁడు వచ్చికంస
రాజుకనియె॥

కైరవి—రూపకం.

ప॥ కంసరాజ చిత్రితరము। గానున్నది కొలదిలోనె ॥కంస॥
అ॥ హంసవాహను కడవింటిని। యదినీ కెరిగింప గంటిని ॥కంస॥

2 సురలందరు యాదవులై। ధరణిజనించిరి యిక శ్రీ
హరిదేవకి గర్భంబున। యవతరించునట వింటివె ॥కంస॥

3 భూమిదేవికి నీబోటులు। మోయరాని భారమంట
నామురారి మిమ్మందర। హతమార్ప జనించునంట ॥కంస॥

చ॥ అనివచియించియేగు కలహాశను పల్కులకంసు డెంతయున్
కనలువహించి చిత్తమున గంపిలి యావసుదేవు దేవకిన్

జనకునిఁగూడఁబట్టి చెరసాలను బెట్టి గలంచుచుండ నా
వనితకు గర్భమేడవది భంగమునంచుట మోదమందుచున్॥

వచ॥ జాగరూకత వర్తింపుచుండ మరల దేవకీదేవిగర్భంబు ధరియించిన
విధాతసహితనిలింప బృందంబరుదెంచి యామెగర్భస్థబాలునింగురించి.

ఓలహరి—చతురశ్రిగతి.

ప॥ సకలలోకపాలనా। శరధిశయనా దీన ॥సక॥

అ॥ అకలుష వర్తనావనా। యఘువినాశనా ॥సక॥

2 నీమహిమార్ణవమీద। నేరికౌను మురహరా
భూమిసతీ భారముఁబుప। బుట్టొందితి ద్వాపరమున ॥సక॥

గీ॥ అనుచు ప్రార్థించి నిర్జరులరిగినంత। నెలలు తొమ్మిదిగడచన నెల
మిశ్రావ। శ్రావణాఖ్యమాసంబు మరుపక్షమందు నష్ట। మిని మహా
విష్ణుమూర్తి భూమినిజనించె॥

మంజ—నలుభుజములుమన శంఖచక్రముల। నవతరించి యంతన్
కిలకిలనగి దేవకివసుదేవుల। కీగతివచించె వింతన్॥

వచ॥ మీకు ముమ్మారు జన్మింతునని యిచ్చినవరం బింతతో దీరినది.
నన్ను వెంటనే గొనిచని వ్రేపల్లెలో యశోదపక్కం బరుండబెట్టి,
యాపెపక్కనున్న బాలికంగొనిరండు. నాతో నటయోగ మాయ
జనించినది. దానినే, దుర్గ, భద్రకాళి, విజయ, వైష్ణవి, కుముద,
చండిక, కృష్ణ, మాధవి, కన్యక, మాయ, నారాయణి, యీశాన,
శారద, యంబిక, నాబడునాల్గు నామంబుల మనుజులు గొనియా
డుదురని—

మంజ—శ్రీలలనాధవుఁడంతట గనకడు। చిత్రంబుగ చెరసాలన్
బాలుండై పడియుండ తండ్రిగని। పట్టినెత్తుటుగదలన్॥

గీ॥ ద్వారములు తెరచుచున్నాయు చారయహరి। పానుపగు శేషు
డండగా బరగుచుండ। మధురవిడనాడి వ్రేపల్లెమాపటికడ। జేరి
వసుదేవుఁడాతనిం జేర్చెతల్లి॥

వచ॥ ఆమున్నకడనున్న బాలికందెచ్చి చెరయందున్న దేవకికడ నిడునంత
నాబాలరోదనంబునం గావలివారలు మేల్కాంచి కంసుకడకరిగియెరిగింప.

మంజ—కరవాలంబును బెరికి పెంపైలుచు। కటములదర కంసుండు
బిరబిర దేవకీఁడాసి బిడ్డనతి। వేగలాగికొనె జండు॥

మలయమారుతగమ—చతురశ్రగతి.

ప॥ అన్నా వినుమా। విన్నపమొక్కటి ॥అన్నా॥

అ॥ మన్నించుము దయ। నించుము చెల్లెల ॥నన్నా॥

1 అల్లుఁడు నీమారకుఁడని వింటివి। యటులే నాబిడ్డల బొరిగొంటివి
యిల్లిపుడీకోడలివిడనాడుము। వేడుకొందు సుతభిక్షమిమ్మనుచు॥అన్నా॥

గీ॥ అనుచు దుఃఖించుసోదరి నట్టెగెంటి। బాలికను నేలవైవఁగా దూల
కంబ। రంబునన్నిల్చి కంసమారకుఁడువృద్ధి। నందుచున్నాఁడు
యొక్కడ ననుచుబలికె॥

వచ॥ కంసుండరేత్రిచూడ నామాయాబాల యోరీకుర్మతీ దేవకీబిడ్డల
నందర బొరిగొంటివి. ఇకనీపాపము పండినది. కొలది దినమ్ములో
పికంబట్టుము. యని యంబరమార్గంబున నెందోజనిన—

గీ॥ కంసుఁడాదంపతులగాంచి కడుకృతఘ్నుఁ। డనుజదుండ బాలక
ఘాతి నను క్షమింపుఁ। డనిసభకునేగి నన్గంపునర్భకుండు। యెం
దునోవృద్ధి గనుఁడట యేమిసేతు॥

మంజ—అనియోచించియు పూతనాదులను। యరసిదేశమంతటను
గనిబాలుర మ్రింపుఁడనుచు వెస। బనిచె యుల్లమలరగను॥

గీ॥ అంతవ్రేపల్లెవాస వ్రిజాంగనలెద। సంతసిలి నందతనయుని జన
నమునకు। వలయురీతుల యుపచారములు బొనర్చి। పెంచుచుం
డిరి కృష్ణుఁడన్ పేరుబెట్టి॥

ఉ॥ ఒక్కదినంబు కృష్ణు రజితోజ్వలతొట్లె భరుండబెట్టి పెం
పెక్కనకూర్మినూచి నిదురింపగజేయ నృపాలునాజ్ఞచే
రక్కసకాంత పూతనకరంబు విషోక్త కుచంబు లొప్పగా
నక్కడకేఁగుదెంచెను వ్రిజాంగన వోలెనుసుందరాంగియై॥

వచ॥ వచ్చి బాలునింగాంచి అడరంబునంబోలె యెత్తిముద్దాడి—

కాంభోజి—త్రిశ్రగతి.

ప॥ చిన్నిబాలనా। చన్నుగుడువరా ॥చిన్ని॥

అ॥ నిన్నుగనినయంత। నన్నాచేపువచ్చె ॥చిన్ని॥

1 యింతచక్కవయ్య। వెట్లుబుట్టితివిరా
వంతమేలలేరా। పాలుద్రావిపోరా ॥చిన్ని॥

గీ॥ అనుచుగోపాంగనలు వద్దటన్నవినక। బాలకృష్ణునియెత్తి చన్నా బ్లొసంగ। నతఁడు విషయుత క్షీరంబు లాపెప్రాణ। వాయువుల్లాగ నొకగుక్కబట్టియంత॥

మంజ—విలవిలదన్నుక పూతనపుడమీ। స్రులిబడివిన మృతినందె జలములదీశిచూ భూతిరక్షనిడి। చంటివాని తలిచేనందె॥

వచ॥ అంత కొంతకాలంబు కడచన కంసునిపంపున శకటాసురుండు యరుదెంచి—

ఉ॥ నందకుమారుడున్న సదనంబు సమీపము నన్వసింప నా చందమెరుంగక న్శిశువుశయ్యను దశ్శకటంబు నీడ ని ల్పా దనుజాంతకుండు చిరుపాద విఘట్టనసల్పినన్ జనుల్ గొందలమంద రక్కసుడు గూలెనుప్రాణముపీడి భూమిపై॥

మంజ—అంతనొక్కవత్సరము గడచనగ। నాకంసుని పంపునను వింతరక్కసుఁడు తృణావర్తుఁడొక। వృషదశ్వని గతిగాను॥

వచ॥ వచ్చి బాలకృష్ణుని సుడిగాలియై యెత్తుకొని యంబరవీధి కెగసిన శ్రీకృష్ణుండు వానిమెడంబట్టి భువింబడగొట్టిన నతండు మృతినందె-

గీ॥ ఇట్లు కంసుండుగావించు నెగ్గులెల్ల। గడచి శైశవమును గాంచి బుడుతలజత। నాటలాడుచు గవవ్రజబోటులిండ్ల, దుడుకు పనులను గావింప దొడగెనంత॥

వచ॥ గోపకాంత లరుదెంచి యశోదాదేవింగాంచి—

దివ్యమణి—రూపకం.

ప॥ అమ్మవినుము విన్నవింతుము। చిన్నికృష్ణుని కొంటెపనుల ॥నమ్మ॥

అ॥ యిమ్మగువను జీరిమోవి। నిట్టెగరచి వడిపరువిడె ॥నమ్మ॥

2 బాలులకును పాలులేవని । బాలెంతలు మొరలిడవిని
నాలకు గ్రేపులను విడచె । నాలము చేయుచు నగుచు ॥నమ్మ॥

3 వారింటను గలకడవల । తోరంబగు నెయ్యిదావి
వీరింట నాకడవలనిడ । ఘోరంబగు పోరొదవెను ॥అమ్మ॥

4 బంతితప్పివచ్చి పడెనని । భవనము వెనుకకుజేరి
యింతిజలకములాడుచుండ । చెంతనున్న వలువదెచ్చె ॥నమ్మ॥

మంజ—వారింటిను వెన్నందిని కోడలి । వదనంబునకును బూసెగా
మీారి దొంగవీవనుచు నత్తకడు । దూరిదండనము జేసెగా॥

2 కొడుకులులేరని యీాసతికడునగ । గుడువ నీకొడుకు వినిరోగా
కొడుకులు గల్గుదురిక ననుమగనిగ । గొనుమంచని పైబడెరోగా

3 నిదురగాంచు మాపట్టిచుంచు నొక । హృదయుత లేగకుగట్టగా
యదలించుచు వీధులవెంటనుదా । నతిమోదంబున ద్రిప్పెగా॥

గీ॥ అనుచువచియించు వారలకనియెనాకు । మారుచెప్పుదు నను విడిపారుచెరుగ । డైన నేమందలింతు మీారరుగుడంచు । వారలంబంపి కొమరుని చీరియెత్తి॥

వచ॥ ముద్దాడుచున్నంత బలరామాదులరుదెంచి, అమ్మా! కృష్ణుండు మన్నుదినెనని యెరింగింప, యశోదాదేవి బాలకృష్ణున కిట్లనియె—

మంజ—మన్నుదినగ నీకర్మమేమి నా । యన్నయుదుగరలులేవే
వెన్నలేదె కావలశినంత లే । కున్న దెచ్చినీకిడనే॥

కీర్తన—చతురశ్రీగతి.

ప॥ అమ్మ మన్నుదిందునా । అంత తెలివిహీనుడనా ॥అమ్మ॥
అ॥ నమ్మకుమా వీరిమాట । నన్నుగొట్టింపనెంచి
యిమ్మార్గముబన్నిరి కా । దేనింజూడుము నోరు ॥అమ్మ॥

కం॥ అని నోరుదెరచి చూపిన । గనినంమునిపత్ని దానగల సర్వజగా ళిని విష్ణుతత్వముంగని । యనుమానముదలగి విష్ణుడనినమ్మె వెసగ॥

మ॥ కలయో వైష్ణవమాయయో యితరసంకల్పార్థమో సత్యమో
తలపన్నేరక యున్నదాననో యశోదాదేవిగానో పర

స్తలమో బాలకుడెంత యీతని ముఖ స్తంభై యజాండంబు ప్ర
జ్వలమైయుండుట కేమి హేతువో మహాశ్చర్యంబు చింతింపగాఁ॥

వచ॥ అనిభక్తిభావంబునం దలంచుచున్న యశోదాదేవికి భగవంతుండు
మాయంబొదవించిన నామెబిడ్డనెత్తి ముద్దాడె. నవ్వలనొకనాడుదధి
భాండ వికలనంబాచరింప, యశోదకోపించి తనలోవిచారించి యెట్ట
కేలకు శ్రీకృష్ణునింబట్టి—

మంజ—త్రాళ్ళలచేనొకరోల యశోదా। తరుణిబాలుని బిగించెఁ
బాలుడు రోలీడ్చుకయర్జునతరు। వరముల రెంటిని గూల్చెఁ॥

2 ఆమద్దులు భువిబడి గంధర్వులు। నై యంజలిసంధించి
శ్రీమాధవ దామోదర యనినుతి। జేసిరిట్లు తలవంచి॥

కళ్యాణి—రూపకం.

ప॥ పరమపురుష దామోదర హరి। పద్మనాభ శ్రీనరకేసరి ॥పర॥

అ॥ దురితాటవి భీకరకుఠార। తోయజాక్ష శ్రీభక్తరక్షణ ॥పర॥

2 నీకరుణను మాఘోరశాపములు। దీరెముక్తులము నైతిమి
మోకంజాక్ష నీపద। యుగ్మమెద వసింపజేయుము ॥పర॥

వచ॥ అనిప్రార్థించి గంధర్వలోకంబరిగిరి యనపరీక్షితుండు యోగీంద్రా
ఆగంధర్వులెవ్వ రేకారణంబున నెవ్వరివలన నీశాపంబుగల్గిన దెరి
గింపవేయన-శుకుండిట్లనియె—

గీ॥ ధనదుని కుమారులిర్వురు తరుణులగొని। వెండికొండ పయింజేరి
యుండివస్త్ర। హీనతంజరియింపగా గానరతుడు। నారదుడుగాం
చిశపియించె వారినిట్లు॥

మంజ—వర్షములేకయె పిడుగులు పడకయె। శాకివృక్షములు బడుటఁ
హర్షంబునకును మారుగభీతిని। యాదవులకు నొగినిడుటఁ॥

గీ॥ ఎదియొ మహోత్పాతహేతువు యేయని భయ। మంది వ్రేపల్లెవీడి
బృందావనమున। వాసమొనరింప నూహించి పసులసతుల।
హితులతో నటకేగిరి యెల్లవారు॥

వచ॥ అటబలరామకృష్ణులు యాదవకుమారులం గలసి క్రేపులమేప

యమునానదీతటంబునకరుగ కంసుపంపున నొక్కరక్కసుండు క్రేపు రూపమూని యుందనున్నంగని కృష్ణుండు—

మ॥ గనుఁడీ నేఁడొక మంచిలేగ పశుసంఘంబందునంజేరె నా
మనముత్సుక్యముఁ జెందె ముద్దుగొన బల్మాటల్ వృథాగాదె యం
చనియావత్సముఁడాసి పాదములు పుచ్ఛంబుల్ బిగంబట్టి యె
క్కనగంబందున వ్రేసిచంపె నదివీక్షింప యార్వగోయించునుల్॥

గీ॥ యిట్లు వత్సాసురుండు నశించు మీఁద। గొంగడులు నెత్తి యెగు
రుచు గోపబాలు। రమితసంతసమున కృష్ణునభినుతించి। రంత
నొక్కదినంబు వనాంతమందు॥

వచ॥ బకాసురుండరుదెంచి కాసారంబుదరి నిలచిన కృష్ణుండెరింగి వాని దరియఁగా—

మంజ—బలవంతంబున శ్రీకృష్ణునియా। బకాసురుఁడు మ్రింగఁగ
వెలవెలబోవుచు తోడిబాలకులు। భీతివనధిలో గ్రుంగఁగ॥
2 కృష్ణుడంత వద్దానిగర్భమును। జీల్చి వెలికిదావచ్చెఁ
జిష్ణుఁడు పూవులవానగురియ। నాచెడు రక్కసుఁడటుచచ్చె॥

వచ॥ ఆవలనొకనాఁడు కంసపంపున యఘాసురుండు అజగరాకారంబున వచ్చిన శ్రీకృష్ణుండెరింగి మిన్నకున్న నదిమార్గంబునడ్డి గోపాల బాలురంగోవులన్మ్రింగిన కృష్ణుండు దానిదవడలంజీల్చి చెండాడి దానిగర్భంబునుండి గోగోపబాలురందీసి కృష్ణుండు వారలకిట్లనియె-

సురటు—త్రిశ్రగతి.

ప॥ చలిదివిందమందరమిా। చల్లనివృక్షములనీడ ॥చలి॥
అ॥ జలజాప్తుడు మింటనతి। చండతనము చూపించెడు ॥చలి॥
2 కడుబడలి యుండితిమిా। కాననంబునం దిరిగి
సుడివడితిమి యాచెంగట। చూడపసులు మేయుచుండు ॥చలి॥ (నొక్క

సీ॥ మాటిమాటికి వ్రేలుమడచి యూరించుచు నూరగాయల దినుచుండు
డొకనికంచములోని దొడిసిచయ్యనమ్రింగి చూడులేదని నోరుచూపునొక్క। డేకురార్గుర చల్దులెల్లమి పన్నిదమాడి కూరొక్కని కూరొక్కని

వచ॥ అంత పరీక్షిన్మహారాజు హస్తినాపురంబునకరిగె. కొంతతడవున కా శమీకమునీశ్వర కుమారుండగు శృంగి యరుదెంచి తండ్రిమెడం దవిలిన సర్పముంగాంచి-

శా॥ ఓరా యేమిది సర్పమెల్లుడవిలే యయ్యో యిటుల్ జేసిరే క్రూరాత్ముల్ జనకుండెరుంగడో మదిన్ గొంకేక తేయంగ లే నేఁ పుణ్యాలు దీనబాధ దొలగన్జేయంగ లారల్ హితుల్ లేరే దగ్గర తండ్రిపల్కవె యికన్ లేవే ననుంజూడవే॥

తే॥ గీ॥ అనుచుచింతించి రోషాగ్ని నెసఁగరచి
పాపభయమించుకంతేని బసిఁ తండ్రి
గళమునం దహినైచిన కలుష చిత్తు
డనగు తక్షక విషత సప్తాహములను.

వచ॥ అని శపించిన శమీకమునీశ్వరు డెవ్వండి చూచి సర్పకణ్ఠం దొలంగ ద్రోచి జరిగిన వృత్తాంతంబంతయు నాలించి దివ్యదృష్టివలన నారసి కొడుకుంజూచి,

ఖండగతి — నాటకురంజి.

ప॥ ఎంతపనిచేశితివి। యిలలేని శపియింతె॥ యెంత॥
అ॥ కాంతారమునసైన। కష్టసుఖంపగజేయు॥ నెంత॥
1 సకలభూపాలుండు సజ్జనగణ వినుతుండు
అకలంకయశోధనుండు। ఆర్యజనసమ్మతుండు॥ యెంత॥
2 ధర్మమును న్యాయ్య పా। దంబుల నడపెడువాడు
నిర్మలుడు పరీక్షితు। నే శపియింతువె తనయ॥ యెంత॥

తే॥ గీ॥ అనుసుతుని మందలించి యమ్మునివరుండు
తనదుశిష్యుల నిరువుర దంతినగరి
కనిపె శాపంబు తెరగు నాతని కెరుంగ
జేయుడని చింతితుండైౖ యశేషఘణితి.

వచ॥ భూసురకుమారులు హస్తినాపురంబునకరిగి-పరిక్షిద్భూపాలునింగని,

చ॥ నరవర వేట వేడు కవనంబునజొచ్చి శమీకవరాని కం
ధరమున సర్పమున్నునిచి నావని తత్సుతుడైన శృంగి భీ

కర తరశాపమిచ్చె నెరుగందగు తక్షక దుర్విషాగ్ని చే
మరణమునంద మీకిట క్షమాగతిలేక నె యేమునాళ్ళకున్.

కం॥ అనియెరుగచేశివారలు। చనిరి నృపాలుండుఃశోక సమున్మార్చితుడై
పనవివని కెందు కేగితి। మునికవమానంబొనర్చి మూర్ఖుడనైతిన్.

నాదనామక్రియ—రూపకం.

ప॥ ఏమిసేతు దైవమా నే। నెందుబోదు తెర వెయ్యది॥ యే॥

అ॥ పామరుండనై మానిని। భంగపరచినాడనింక॥ యే॥

చ॥ యీమహీనికనాకుదిక్కు। యేమహానీయులుగలరు
యేమిగతియొనాకుయింక। యెట్లుదివిని జేరగలనో॥ యే॥

2. భోగంబులు లేకయున్న। యోగంబులు లేకున్న
యేగతిదరియించెద నా। కింకజన్మము లెన్నిగలవో

చ॥ ఆగజరక్షణుకడకే। నరుగజాల నైతినిగద నా
కీగతి మరణంబాదపుట। యెరుగనైతి పాపినైతి॥ యే॥

తే॥ గీ॥ అనుచు ప్రాయోపవేశంబు నందిదర్భ
శయ్యవసియించి యున్న నా జనవరుకడ
కరుగుదెంచె వశిష్ఠుండు సురమునియుత
శుకమహార్షినిగూడి యస్తోకభక్తి.

వచ॥ యిట్లరుదెంచి యందరు నృపునినయించిరి. అందు శుకుండు పరిక్షిద్భూపాలా, యేడుదినంబులు గడువుండ తరింపజాలనని భీతిపడ నేల గోవిందనామభజనంబున రెండు గడియలలో ఖట్వాంగుడు తరింపడే, భాగవతసమాకర్ణనం బాచరించిన తిరిగి జన్మింపజాలని గతింగాంతువు. అన దేవా తామా భాగవతకథావిధానం బెరిగింపు డని ప్రార్థించి అందుల కొడంబరచె—నిది శ్రీ మహాభాగవత పురాణంబునం ప్రథమస్కంధంబు.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.



శ్రీరస్తు—అవిఘ్నమస్తు.
శ్రీగురుపరబ్రహ్మణేనమః.

శ్రీ కృష్ణ భాగవతము.

(హరికథ) ద్వితీయ స్కంధము

—:o.—

2. కపిలోత్పత్తి.

తే॥ గీ॥ అవధరింపుడు శుకయోగి యనియెవర్ణ
ములు అకారాది త్రియముచే పౌనగపరిణవ
మదిజపించుచు భగవంతు నాశ్రయించి
ధన్యతనుబొందవచ్చు సత్యంబుగాను.

మంజ—అనన్యపుంను భగవంతు డౌదు దా । నలపుహూపమొద్ది
వినిపింపుడు నావ్యాసాత్మజు డిట్లనియె తెలియుడద్ది.

వచ॥ శరీరంబున నవ్విరాట్పురుషు తేజరిల్లు నెట్లన. పాదమూలంబు పాతాళము. పాదాగ్రభాగంబు రసాతలంబు, గుల్ఫంబులు మహాతలంబు జంఘలు తలాతలంబు జానువులు సుతలంబు, ఊరువులు వితలంబు, జఘనంబు అతలంబు, నాభినభంబు, వక్షము తపోలోకంబు, శిరము సత్యలోకంబుగా వర్తిల్లు మరియు-

సీ॥ బాహులింద్రాదులు వదనంబువహ్ని కర్ణంబులుదిశలు ఘ్రాణంబుగాలి
శ్రవణేంద్రియంబది శబ్దంబు నేత్రంబు లంతరిక్షంబు దివాకరుండు
రెప్పలుపరికింప రేయుంబవళ్ళు భ్రూమధ్యంబుగనగ బ్రహ్మపదముగును
ధాతువులుజలంబు దగనాలుకరసంబు భాషణవేదాళి పంక్తిపుత్రి
మిత్రస్నేహంబులెమ్ములు మేటిగిరులు
రోమసంఘంబుతరువులు రూఢి స్తనము

లరయధర్మంబు నాడీ జలాశయములు
నా విరాట్ప్రూపునకు తనువీ విధంబు.

తే॥ గీ॥ మఱియునాతనిముఖము బ్రాహ్మణులుభుజము
లవనినాథులు నూరువు లనగ వైశ్యు
లంఘ్రిజులు శూద్రులట్టి దేవాదిదేవు
భక్తిచేగొల్చి తరియింప నచ్చుజుమ్ము.

వచ॥ సద్యోముక్తియు, క్రమముక్తియు నని ముక్తిమార్గంబులు రెండు తెరంగులు. నవి భక్తిమార్గంబుచే సులభసాధ్యంబు—

కల్యాణి—చతురశ్రగతి.

ప॥ భక్తినిమించిన సాధనలేదిక। ముక్తినిగోరనయోచలక॥

అ॥ శక్తికొలదిహరి స్మరణచేయగను। జాలుజన్మమిదిపోదురుక॥ భ॥

1. పశుపక్ష్యాదులవలె సంసార। పంకములోబడి సమయ సేలను
వశమేహరిభక్తిని వినుతింపగ। వారిజభవ రుద్రాదులకైన॥ భక్తి॥

తే॥ గీ॥ మున్ను క్షీరాబ్ధివాసుడై వెన్నుడు పదు
నాల్గులోకంబులసృజింప నాకుగాక
యొరుల నియమింపవలెనంచు నూహజేయ
నాభికమలంబున విధాత శోభబుట్టె.

వచ॥ ఇట్లుజనించిన బ్రహ్మ విష్ణునింజూచి అంజలిమోడ్చి-

భైరవి—రూపకం.

ప॥ యీవే సర్వాధారుడ। వెలమిభక్త పోషకుండ॥ వీ॥

అ॥ దేవానిను పొగడదరమె। దితిజారినుతసూరి॥ యీ॥

మి॥ పావన శయనభుజంగా। పాపతిమిర ఘనపతంగా
నీవిమల కరుణతోడ న। న్నిత్తరిబ్రోవవె శ్రీహరి॥ యీ॥

మ॥ అనిప్రార్థించువిధాత కామారియనుజ్ఞ యబ్జాసనా సర్వలో
క నియంతిన్నిను చేయగోరి గలుగంగాజేశితిక సత్యలో
కనివాసంబున సృష్టిసల్పుము ననుక గాఢాదరక్తిక స్తవం
బొనరక జేయుచు నా నతండుచనెనో యుర్వీశ యాలించితే॥

వచ॥ అంత నావిధాత యీచతుర్దశ భువన నిర్మాణంబునకుం బూనె. నీ భాగవత పురాణం బాద్యంతంబు నారదునిచేఁ గోరంబడి విధాతయెరిగించి

మంజ—నిగమార్థప్రతి పాదకంబు మా। నిత భాగవతంబిప్పు ... దగవివరంబు గవిరచియింపుము నా। తనయజన్మలిక రావు.

ఆ॥ వె॥ అనగివల్లెయనుచు నానారదుండు నా
జనకుఁడైన వ్యాస సంయమీంద్రు
కెరుగజేయ నతఁడు విరచించెమున్ను పత్రి
వేలగ్రంథమిది సవిస్తరముగ.

ఆ॥ వె॥ అనవశిష్టుఁడనసమౌ నధిపయిం గొంతకా
లాలకింపుమిద్ది యతులమోక్ష
మిచ్చునెట్లుఁ బాపనిత్యయోగగ్రంథ సం
తానములను వ్యాస మూనిగాంచి.

వచ॥ తనివి సనక పున్నామ నరకోత్తారకంబగు సంతానంబులేదని తపించుచు వీర్యంబువర్జింప యెదుట నడయాడుసుకంబు వానిందాఁపసద్యోగర్భంబున సీమహాత్ముం డుద్భవించె. నితండిబ్భాగవతం బాసాంతముంజదివి విరాగుఁడై వస్త్రంబున్మువదలి గమ్యస్థాన నిర్ణయంబులేక వనింబడి చనుచుండ. వ్యాసుండు పుత్రాభిలాషియై కుమారా యని పిల్చుచు వెంటనంటి పోవుచుండ రంభోర్వశ్యాదులు కొలనియందు చేలంబులువదలి జలకంబులాడుచు నల్లెయురుదెంచి నమస్కరించిరి. వెంటనరుదేరు వ్యాసభగవానుంగాంచి చేలంబులుధరించి నమస్కరించిన నతం డాశ్చర్యచకితుండై వారల గతంబేమియనియడుగ మీ కుమారుడు నిర్వికారుండై బంధవర్జితుండైన కతన వీరు సచేలలాచేలా విహీనలాయును విచారంబులేదు. తామో పుత్రీషణ వదలజాలక విలపించుచు నేగుచుంటిరి అని యెరిగించిన మరలి యమ్మౌని నిజనివాసంబుచేరె నట్టిమహాత్మ్యంబుగల యీపురాణం బాలించిన మోక్షము కరతలామలకం బగుం గాదేయన పరీక్షితుండు శుకయోగికి నమస్కరించి తత్కథావిధానం బెరిగింపుడన శుకుండిట్లనియె-నిది శ్రీమహాభాగవతంబునం ద్వితీయస్కంధము.

వ॥ సనకసనందనాది ముని సంఘములొక్కపరి స్వకుంఠ వా
సునిగను కాంక్షతో వెడలి సుస్థిరమానస తన్ని వస్తుగ్రై
వనజభవాది వంద్యులయి పావనులై హరిమందిరంబు చే
రిన నటనిత్యకాపరులు లీలజయా విజయుల్ మదోద్ధతిన్॥

శంకరాభరణం-రూపకం.

ప॥ నిలుడునిలుడు బాపలార। యలవిగాదు నగరు సారగ॥ ని॥
అ॥ పలువతనము చూపగమీ। బాబుగాశినామ్మాయెడ॥ ని॥
1 మునులమనుచు ఘనులమనుచు। ప్రౌఢిల్లనురానుపోను
కొనివైచిరె హరినిమ్యోడ। కూడపిచట మీయాటలు॥ నిలు॥

వచ॥ అని యడ్డగించిన సనకసనందనాదులు కోపించి రందు సనందను
డిట్లనె—

తే॥ గీ॥ మాకు చొరరానితావు లీ మహిని లేవు
యట్టి మమునడ్డగించితీ రగుట శాప
మనుభవింపుడు పుడమి దేనారులగుచు
బుట్టుడిక కామక్రోధముల్ కట్టికుడుప-

మంజ—అనిశపియించిన విష్ణుడెరిగి యా। హామోసంబమ్యోన్
ననునమ్మిన పరిచారులు శాపా। నలమునగాలగ నయ్యోన్.

వచ॥ అని తలంచి విచారించుచు మునులకు ప్రసన్నుండై జయవిజయు
లారా! ఒడలెరుంగక యెంతటి ఘోరశాపంబు గాంచితిరి. నేను సర్వ
శక్తియుతుండనయ్యు విప్రశాపంబు వారింపనోపను-

తే॥ గీ॥ విప్రశాపంబునకు నేనె వెరతునన్న
నారదుడు శిక్షను దశావ తారిగాగ
నవలభృగుపాని తన్నె నట్లైన నేమి
చేయజాలను యెుకనమ స్కృతియెగాక॥

మ॥ తెలియుండేమును మీమనంబెటులొ పృథ్విన్ రాక్షసాకారులై
చెలిమిన్ స్నేహ భవంబులన్నను గనన్ చిత్తంబొ వైరంబునం
బెలమిన్యాడు భవంబులం గనగ మీయిష్టంబొ యోచించి నా
విలసద్భక్తి జయుండును న్విజయు డవ్విష్ణున్ మదింగొల్చుచున్॥

మంజ—అనఘుయేము జన్మంబులనుకే। మనసిలో విలువలేము *
విను షు వైర మైనను త్రిజన్మలే। విధిమాకిట్టులన్నిడును.

వచ॥ అని సనందనుంజూచి మాకు రాక్షసాకారంబు లిచ్చి జన్మింపం జేశితివి. మేము జనించినపుడెల్ల నీవును మాతో జనించి హరినామ స్మరణంబును మాకర్ణంబుల జొనుపుమన వల్లెయని రంత జయవిజయులు హిరణ్యాక్ష హిరణ్యకశ్యపులై పుట్టినపుడు సనందనుండు ప్రహ్లాదుండయ్యె. రెండవసరి రావణ కుంభకర్ణులైనపుడు విభీషణుండై జనించె. మూడవసరి శిశుపాల దంతవక్త్రులైనపుడు విదురుండై జనించె. సన—

తే॥ గీ॥ వినిపరీక్షితు డామూడి విధసుగంగ
దెల్పుమనవేడ సుకయోగి ద్రోయుచు తన
విభుని కశ్యపుసంగని వేడ్కతోడ నం
గు రతిగోర నాతడా లరణికనియె.

కేదారగౌళ—చతుర్శ్రగతి.

ప॥ చాలుతగదు నీకోరిక। చానాసమయముగాదు॥ చాలు॥
అ॥ గోలయించుకంతతాళుము। కోర్కెదీర్తు నమ్ముముయిటు॥ చా॥
1. తలపగ భానుడుపశ్చిమ। జలధిమునుగ నరుగుచుండె
వలదుప్రొద్దుప్రింకనిమ్ము। బాధింపకుతాలగుముసతి॥ చాలు॥

మ॥ వనితా కాలముగాదు తాళుమనుచున్ వారింపనానామె నే
మనజాలన్ కుసుమాస్త్రమార్గణతతిన్ మారాడకుండించు నా
తని దా కౌగిట బిగ్గినొక్కగను కాంతా నీహితంబేదు నే
యను కానిమ్మని కశ్యపుండు సతికామ్యంబప్పుడే దీర్చినన్.

వచ॥ దితిసద్యోగర్భంబున నిరువురు కుమారు లుదయించిరి వారింగాంచి కశ్యపుండ బాలా సవతియగు నదితి సంతానవతియగుట సహింపజాలక యీ కానికాలంబున ననుం గూడితివి గాన యీయిరువురును క్రూరాత్ములై జగద్విరోధు లగుదురు వీరల నాహరి వధింపంగలడన దతిశోకించి నాథా నాకిట్టి పుత్రుల గటాక్షింప న్యాయమాయన

నీశ్వర యట్లు గావించినదే నేమిసేతు నైనను పిదియం దగ్రిజుని
కుమారుండు దేవవంద్యుండగు ననిన విని యామెసంతసించె.

కం॥ వారలకు కశ్యపుడు పే। ర్లేరుపరచె దితినిగూడి ప్రేమంబున నా
నారయ హిరణ్యకశిపుడు। ధీరహిరణ్యాక్షుడంచు దివిరితగుగతిన్.

కం॥ వారలు వృద్ధినిగాంచుచు । క్రూరతముని వాసములను గూల్చుచు మునులన్
గేరిమొగ్గాడిపరచుచు । ధీరతతో పెరిగిరంత ధీరుడనుజాడున్॥

వచ॥ దక్షప్రజాపతి దౌహిత్రుడగు హిరణ్యాక్షుండు నవ యవ్వనంబున
యమిత పరాక్రమా లంకారుండై దిక్పాలుల గారించుచు తనప్రతా
పంబు వెలయింపందలంచి పశ్చిమ దిగీశుండగు వరుణునిండాసి-

తోడి-రూపకం.

ప॥ వరుణదేవ నీతోనే। దుర మొనరింపగవచ్చితి॥ వరు॥

అ॥ శరసంధానమొనర్పుము। సమరరంగమున నిలుపుము॥ వరు॥

చ॥ శరణని మ్రొక్కినవీడను। శౌర్యంబును చవిజూపక నా
కరములు కండూతింగొనె। గానరమ్ము రథ మెక్కుము॥ వరు॥

2. సురలందర నిర్జించితి। సరినాకెట లేడరయగ
విరివిగ దిక్పాలుర సే। వింపగ మెలగంగలాడ

చ॥ దొరవటనాకీవొక్కట। యెరిగెదనీ బాహుబలము
పిరికితనంబిక విడువుము। బీరముచూపుమురమ్ము॥ వరు॥

ఆ॥ వె॥ అనిన వరుణుడనియె నసుర రాజానిన్ను
పోరులోనగెల్వ వారులేరు
రాక్షసాంతకుడగు దక్షునితోబోరు
మేనురణము మున్నె మానుకొంటి.

మంజ——నినుబోలంగల వీరుండొక్కడె। నెగడు శ్రీహరియనంగ
రణమొనరింపగ నీ వయ్యొడకతి। రయమున నొప్పుచనంగ.

వచ॥ ఆతిండిప్పుడు యజ్ఞవరాహ రూపంబున రసాతలంబందు నిలచి

యుండెనని యెఱిగించిన కనకాక్షు డుత్సాహంబున నరిగె నని యెఱి
గించిన పరీక్షిన్మహీపాలుండు శుకయోగి కిట్లనియె-

ఆ॥ వె॥ శుకమునీంద్ర విష్ణు డుకతంబు లేకున్న
ఘృష్టి సూకరమేల యెత్తుదాని
కత నెఱుంగజేయు మతకుతకంబుగు
నాగవానికాత డనియెనిట్లు.

వచ॥ స్వాయంభువుడను మనువు చిరకాలంబు రాజ్యంబుచేసి తపో
యజ్ఞాది నిర్వాహణంబున సత్యలోకంబునకుం జన చతురాననుండు
ప్రజాసృష్టి చేయుమని నియమించిన దేవా అంతయు జలమయంబు.
యెనేడ సృష్టిగావింతుననిన విధాత యిట్లనియె॥

చ॥ ధరణితలంబు కన్నమును తథ్యము నీరము గల్గునందు నా
హారికమనోరసంబున స్వయంబుగభూమి జనించె నిప్డు నా
శిరధిశయానుడే మరల నాగరమ్ముగ భువి జేయు వాని స
చ్చరణములం దలంచిన విచారము లేదు నిజంబుపుత్ర కా॥

ఆ॥ వె॥ అనుచు నారిరుతించు యజ్ఞసంభవునాసి
కాంతరంబునుండి యజ్ఞఘృష్టి
యగుచు పద్మనాభు డావిర్భవంబాడె
మ్రొక్కిరసురులెల్ల ముక్తిగోరి॥

వచ॥ నాయజ్ఞవరాహంబు సంద్రంబునింకించి భూమిని గల్పించి యది
మరల జలంబుల మునుంగకుండ కొమ్మునసన్నిల్పి రసాతలావాసంబు
చేసె నతనింగనుటకై హిరణ్యాక్షుండు-

మంజ—భూమినిచూపగ జట్టిసంద్రమున। ముంచివేశినంతటను
యామురారి గన్పించుచతనితో। యాహవమొనరించెవను॥

వచ॥ అవి యత్నించుచుండ నావరాహమూర్తియే యరుదెంచి యతని
మార్గాన సంగరంబాచరించి కొమ్ముతో నేత్రంబు వచ్చి వధించె-

తే॥ గీ॥ అతని మెధస్సుపడుటచే నయ్యెమేది
నీయనంగ నిభూమి విజ్ఞేయవినుము
అట్టిస్వాయంభువాఖ్య మన్వంతరమున
నతనితనయచు కర్ధముండ నెడుమౌని॥

వచ॥ వరియించె నిట్లన. కృతయుగంబున కర్దముండను ముని విష్ణుంగూర్చి ఘోరతపం బాచరింప నవ్వేన్నుండు ప్రసన్నుండై-

సుఃటు—త్రిశ్రగతి.

ప॥ మునివరకోరుము। కోరిక దీర్చెద॥ ముని॥

అ॥ ఘనతపమునను। దనియించితివిక॥ ముని॥

చ॥ ధనములో కరులో। దాసీజనములో
ఘనసౌధములో। వనులో తనయులో॥ ముని॥

2. నీవలెతపము ము। న్నరొనరింపరు
దేవానళి నిను ను। తియించెదుదగ

చ॥ భావంబుననీవే తల। పం దియిటులొనర్చితివా
వేవివరింపుముదీర్చెద। వేరుతలంపబోకుమింక॥ ముని॥

ఆ॥ వె॥ అనినకర్దముండు యనియె నీపాదార
విందసేవనంబు విబుధసేవ్య
మైనజ్ఞానయోగ మరియంగిగోరెద
నివియెసంగి బ్రోవవే రమేశ॥

మంజ—అనదామోదరుడనియె। మునివరా అటులెగానివినుము
ఘనస్వాయంభువు మనువునీకు। తనతనయ దేవహూతి.

2 నొసగిపెండ్లిగావించునాయమకు। నొగికుమారికలను
విశదంబుగ తొమ్మండ్రగాంచి పై। వినుమదంశమునను

3 నొకనందను కపిలాచార్యుండన సకలకలాత్మకుగనెను
ప్రకటాత్మార్థము వానిచెనెరిగి బ్రహ్మపదముగనెదు॥

వచ॥ అని యెరింగించి హరి యంతర్ధానుండయ్యె నంత కొంతకాలంబు చన బ్రహ్మనందనుండగు స్వాయంభువ మనువు కులసతియగు శత రూపంగూడి తనయయగు దేవహూతింగొని కర్ధమనివాసంబు సమీపించి యతిథిసత్కారంబులంది యిట్లనియె.

మ॥ అనఘామత్సుత దేవహూతియను। కన్యారత్నమున్ బ్రేమ్మనై
కొనగా నోలిన్నదీయ వాసమిటు। మాకున్జేరుటయ్యెన్ మదీ
యసతుల్ గొంచు వరింపుడంచనిన। నయ్యా నాకు వైకుంఠు డ
ల్లన దెల్పెన్నిది యిట్టులొననుచు। పెండ్లాడెన్నుభారంభు డై॥

వచ॥ కర్దముండు తపోమహిమంబువలన విమానంబును సహస్రసంఖ్యా దాసీసంఘంబునుగల్పించి సతియగు దేవహూతికింగలసి యిచ్ఛకొలంది పుణ్యస్థలంబులం దిరుగానుచుండె.

ఆ॥ నె। కార్దమంబు యుతని। కాంతగర్భంబున
జొచ్చి ప్రేమమయుల। సుశీలగల్గ
జేసె నంతపైని। శ్రీనివాసునియంశ
మునను కపిలమౌని। జననమయ్యె॥

వచ॥ ఆతండు దినదినప్రవర్ధమానుండగుచు బాల్యంబున నెవిరాగియయ్యె. నతడంతన్నుపుత్రప్రేమణంబుచే గనుతల్లిదండ్రుల నాలోకించియిట్లనియె.

ప్రా॥ ——రూపకం.

ప॥ వినుడు తల్లిదండ్రులార। వివరించెద సర్వోత్తమునిదె ॥ విను ॥

అ॥ జననము మరణము దుఃఖ। సహితము సుఖయుతముగాదు ॥ విను ॥

చ॥ వనజనాభుభక్తిని భ। జనముసేయుట మేలయ్యెను
మునులు సురలు తరియించెను। మూలమార్గ మికనరయుడు ॥ విను ॥
2. ఘోరదుఃఖసాగరము। సంసారము తరియింపలేము
నారాయణ భజనమనెడు। నౌక, నెక్కకున్నమనము

చ॥ తారక సాంఖ్యమ్మొలచెస। నారసి గ్రహియించియవల
నారయవలె జన్మరహిత। మమనస్కంబను యోగము ॥ విను ॥

చ॥ మలమూత్రంబులం ప్రేగులున్నెముకలుఁ మాంసంబు చర్మంబు కండలు చీముఁ క్రిమిసంఘముంగలిగి హీనంబైన దేహంబుపై తొలగనొల్లని భ్రమఁ వహింప జనునే కుర్వారప్రేమంబుపీడిలవంబేని హాంభ జాపదగు తల్లీ నీమదిన్నమ్మమా॥

వచ॥ జీవుండు దేహధారియై యనేకకార్యంబులాచరించు నవి పాపపుణ్యభేదంబులచే నొప్పారు మహాపాపకర్ముండు ముహూర్తత్రియ కాలంబును సామాన్య పాపుండు ద్విముహూర్త కాలంబును యమయాతన లనుభవించి తిరిగి శరీరధారులై మాతృగర్భంబుల మెలంగుదురు. అదియెట్లన! పురుషరేతో సంబంధియై వధూగర్భగోళంబు జొచ్చి తొలిరాత్రి గలలంబగు నైదుదినంబుల బుద్బుదంబగు పదిదినంబులకు

పిండంబగు, నొక్కనెలకు మస్తకం బేర్పడును. రెండు నెలలకు చేతులు కాళ్ళేర్పడును. మూడు నెలలకు నఖరోమాస్థి చర్మంబులు గల్గును. నాలవ నెల సప్తధాతువులును, నైదవ నెల ఆకలి దప్పులును, ఆరవ నెల మావిచే గప్పంబడి తల్లికుక్షిని దక్షిణభాగంబున మసలుచు మాతృభుక్తాన్నరసం బాస్వాదించి తృప్తిగనుచు నేడవ నెల గర్భనివాసిత క్రిమిభక్షిత శరీరుండై యుండనుండంజాలక వెలికి రుదేర నేరక భగవంతుని ప్రార్థించు చుండును. పిమ్మట నెలలు తొమ్మిది గడచిన మూత్రద్వారంబున జనించి గర్భంబునందున్నప్పుడేక పాపంబు లాచరింతును. సర్వదాతవస్మరణ చేయుచు దినములుబుత్తును రక్షింపుము యీచెరనుండి వెడలింపుమని భగవంతుని ప్రార్థించిన దంతయును మరచి యిహసుఖంబులనురిగి, కన్నుమిన్నెరుంగక చరించి కొంతకాలంబునకు మరణించి మరలజన్మించును.

మంజ—గాన ఇట్టిదేహంబులందాశ | మాని హరిని దలపోసి
మానితమోక్షార్థంబగుజ్ఞానము | పూనియెరుగవలెజూసి||

తే॥ గీ॥ పంచభూతమయంపు | ప్రపంచమందు
దేహమందునశ్వరము | వీడి దివ్యమోక్ష
రాజ్యవాసము గావింప | రహినిజెల్లు
నీశరీరంబు పాప | పంకిలము నిజము||

ఆ॥ వె॥ కామక్రోధ లోభ | ఘనమోహ మదమత్స
రంబులనెడు వైరిరాజవర్గ
ములను యుద్ధగించి మోక్షసిద్ధికిని సం
కల్పమును జయించగాన సునిక||

వచ॥ అనియెరింగించి కపిలుండు తల్లియనుజ్ఞంబొంది యోగమార్గంబు నెల్లర కెరింగింపు మనెందేనింజనియె. నాదేవహూతియు కపిలోక్తజ్ఞాన మార్గంబాలించి హరియందు లీనంబయ్యె నీకపిలదేవ హూతి సంవాదంబను యితిహాసం బాలించిన గోవిందు చరణారవిందంబులం గాంతురని శుకుండు పరీక్షన్మహారాజున కెరింగించెనన్నది. శ్రీమహాభాగవతంబున దృతీయ స్కంధము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.



శ్రీరస్తు—అవిఘ్నమస్తు.
శ్రీగురుపరబ్రహ్మణేనమః.

శ్రీ కృష్ణ భాగవతము.

(హరికథ) చతుర్థస్కంధము

—:౦.—

౨. వారస్త్రీతిరస్కరణాయము.

మంజ—స్వాయంభువమను వాల్మిజలంపొక వనితను దక్షునకిచ్చెన్
శ్రేయంబెదలో గోరిదంపతుల చిత్తమలర దీవించెన్.

తే॥ గీ॥ అవలదక్షుండు మనుసుతను హా ప్రసూతి
వలనపడియార్వురు సుతుల బడసెవారి
యందు పదమువ్వురి నొసంగె నా స్తధర్మ
నకును నొకకాంత నగ్నికి నాతిచేసె॥

వచ॥ యొకర్తును పితృదేవతలకును మరియొకర్తు నీశ్వరునకునిచ్చె.

ఉ॥ ఎంతయొ ప్రేమబడిశ్వలచె నీశ్వరుడార్య నుతుండు భ్రాంతి
కాంతుని పౌత్రినిస్సతిగ గాఢతపోరతి వెండికొండపై
కొంతసుఖంబుగాగడిపె కొన్నిదినంబులు దక్షుడొక్కెడన్
గాంతమటంచు రాహరుడు గాఢతపంబు నొనర్చుచుండుటన్.

వచ॥ ప్రచేతస కుమారుండగు దక్షుని గౌరవింపమి నతండు రోషాకలిత హృదయుండై—

ముఖారి—రూపకం.

ప॥ తెలిసెబో నీనిగర్వము। తెరగుసాంగముగనాకు॥ తెలి॥

అ॥ యిలపైదానొక ఘనుడని। యెంచుటపొగరెక్కెనేమొ॥ తెలి॥

మి॥ ఖలమతినే నరుదెంచుట । కన్నులగానను లేవను
సలుపను వందనముల్సేచు । సంగతులారయడించుక॥ తెలి॥

2 ననుగని లోకమ్ములెల్ల మునుగుభయమునో నమ్రమొక్కి-
గొనకొని సేవలుచేయుదు। రనయమునా దయగోరి

మి॥ తనయనోసంగినజామా। తని క్షమియించుట కన్నుఁగ
గనరా విక వీనిమదము । గందుగాకముందిక పో॥ తెలి॥

సీ॥ నివసించుటకుకొంప సేనిసంపాదింప జాలక గిరినివాసంబుసల్పు
కట్టుకొనగనూలు బట్టలభింపమి పులితోలు మొలయందుబూనిదాల్చు
యెక్కుటకొకహయంబేనిలేమిని యెద్దుపై నెక్కిమశానంబులోసదిరుగు
తినుటకుపాత్రము తేలేక నొకపాలంబులో కబళ మారయభుజించు
చిలువసొమ్ములు భూతాల చెలిమియిట్టి
హీనునకు పిల్లనిచ్చుట కేనుగాక
మందులెవ్వారలీభూమి యందుగలరు
యనుచుతలపోసియింటికి జనియెనతడు॥

వచ॥ అంత నద్దక్షుండు యాగంబొండు గావింపదలంచి సమస్తలోక
వాసుల నాహ్వానించి కడనుపుత్రికల నల్లుండ్రం దోడ్తెచ్చి సతీశ్వరు
లందలంపక క్రతువొనర్చుచుండిన-

తే॥ గీ॥ ఒకదినము పూవనంబులో వికసిత సుమ
చయము గ్రహియించుభవురాణి చనెడుదివ్య
దంపతులగని మీరెందాక పయన
మనినవారలు దెచ్చు పాటందియుసిరి॥

మ॥ జననీ నీవిట నుంటివేమి యఖిలాశా నాధుల్ మౌనులున్
మనుజుల్ నీచెలియండ్రు నీమరుదులున్ క్ష్మానాధులున్భక్తి నీ
జనకుండిప్పుడొనర్చు జన్నమును వీక్షాసక్తి పోవంగ నే
మని ప్రశ్నించెద వీవెఱుంగవె తెఱంగా యోయిటుల్ గల్గునే॥

వచ॥ అని వారలడిగిన విచారింపుచు దాక్షాయణి శంభునిడాసి
యిట్లనియె॥

శహాన—ఆదితాళగతి.

నాథావినుమా। ననుదయగనుమా॥ నాథా॥

అ॥ వేదవినుత నా। విన్నపమురయుమా॥ నాథా॥

1 నాజనకుడు సవ। నము జేసెనట
వేజనుదివ్యులు యెరిగించిరిప్రియ॥ నాథా॥

2 మనమరిగినయు నా। మఘమునుగని వడి
చనుదెంతము నీ। చనువునగోరితి॥ నాథా॥

మంజ—అనిపేడిన భవుడపుడె నామతో యంగనరోయిటతగదు
జనకుండైనను పిలువనియెడనచట జనగామోసముగలదు
2 నావిని దాక్షాయణియనె నోప్రియ నాథాయిట్టులేలా
నావేగంబుగ వచ్చెదననిన నా। యభవుడనియెగుణశీలా॥

కం॥ పిలువని పేరంటమునను। వలదేగగ నందునేను వచ్చుటహీనం
బు లలన నీవే గంగిను। దలచిన నీయిష్టమనిన తిరుణి యిటులనున్॥

తే॥ గీ॥ దండ్రు లొసరించుజన్నంబు తనయచూడ
దగదె నాన నేనేగక తప్పదింక
శలవు దయచేశిపంపుడి చని గని యిట
కేగుదెంచెద చెలియాండ్ర హితలసుతుల॥

వచ॥ అనిన శంకరుం డబలా నీకట సమర్యాదగలుగును మానవతివగు
నీవా యవమానంబు భరింపజాల వందువలన నెడనుపోవమక మా
నదు. నీవంతరిగిన యీశరీరంబుతో మరల నన్నుం జూడజాలవని
తెల్పినను వినక దాక్షాయణి దక్షుజన్నంబు విలోకింప నయ్యాజ్ఞ
శాలకుంజనిన-

సీ॥ వచ్చువారలకర్ఘ్య పాద్యంబులిచ్చెదు పరిచారికలును యావలికిరిగిరి
యాజ్యంబువహ్నికి నర్పించుదిక్పాలు రవనికిశిరములు వంటవంచి
చెల్లెండ్రుకంట వీక్షించి దొదవ్వల తొలగిరికోప మూడ్కలులగించి
కన్నకూతునుగదా యన్న కనికరమేని గాంచకతల్లియు గడకుతొలగె
ఎంతసేపున్న నెవ్వరు నేమియనుచు
నేనిబలుకరు విప్రులు గానిదక్షు

నానవెల్లరు పాటించి మానమూని
భవునిసతియంచు చేరిన పట్టునందు॥

మంజ—సతితనదగు ననమానంబును సైపజాల కటనుంచే
పతికడ కరుగగ నోపక చితిలోబడి మృతినం పెను జాండే॥

వచ॥ అంత నద్దేవమునులు మనంబుల భీతిశోకంబులు గారియ పెట్టినను దక్షభయంబున మిన్నకుండిరి. యవ్వార్త త్రిలోక సంచారియగు నారదుండెరింగి॥

తే॥ గీ॥ రజితగిరికేగి శాంభవి రాకపోరు
యీశునకు దెల్పె దేవ నీయింతిపత్ని
యజ్ఞమునవహ్ని కాహుతి యయ్యెననుచు
నఖ్రికేసుడు రుడనంది యాహుగించి॥

మోహన-రూపకం

ప॥ ఎంతఘోరవార్తవెల్పి। తిపుడు బ్రహ్మవరనందన ॥ యెంత ॥
అ॥ కాంతామణి వహ్నిబడి। కాయము వొరగె నకటకట ॥ యెంత ॥
1 కన్నతనయ యనిప్రేమం। గనక దక్షుడిటు జేయు నె
నన్నెరుంగడె బుద్ధిక్కులై। నందెలుపరె కానీ ॥ యెంత ॥
2 సురలు మానులతని వలని। వెరపుననను గణియింపరె
సరివారల పనిబూర్తని। సల్పెద క్రతునష్టపెట్టెద ॥ యెంత ॥

గీ॥ అనుచు స్వేదకణంబును హస్తమునను
దీసి పాషాణమున యందు వేశినంత
పటపటార్భటులన్నది పగిలి వీర
భద్రుడను భీకరుండు దాపరిభవమాడె॥

ఉ॥ శంకరుజూచి సాగిలి భుజంబులుసోక నమస్కరించి యీ
కింకరుడేమి సేయవలె గీష్పతినైననలంతునాగ హా
మిన్నంకటదక్షుయజ్ఞము నశింపగ దిక్పతులు స్ఖలంగ నీ
లెంకలుగాగి నీప్రమథు లెల్ల జరింపగ వీరభద్రుడా॥

వచ॥ అనిక్షేనించి పంపిన వీరభద్రుండు భయంకరాకారుండై దక్షప్రజా
• పతిక్రతుశాలండాసి కావలివారల నురుమాడి బుత్విక్కుల చెండాడి

పురోహితుల యమపురవాసులం గావించి దిక్పాలురదిక్కులకు జో
దోఁలి రాజబందుగుల రణంబున వధించి, సతిధుల నడంచి గంధర్వు
లగాలించి, యక్షులశిక్షించి, సురల బరిమార్చి-

మంజ—కరవాలంబు ధరించి దక్షుతలదరిగి హోమమునవైచి
　　ధరణినిపీనుగు పెంట జేసి క్రోధంబుదీరకను నార్చి.

వచ॥ వీరవిహారంబు గావింపుచుండ బ్రహ్మాదిదేవులు నాందువలన గతం
　　బాలించి శంకరుసడాసి-

భూపాల—ఆదితాళము.

ప॥ హరహరపురహర శంకర। యురిగిచాపకరధీర॥ హర॥

అ॥ దురితిదమన వృషభగమన। తోయజారిధర శివపర॥ హర॥

1 లోకపాల కరుణాలోల। నీకన్నను దిక్కేదీ
　తేకువనీ వీరభద్రుని। తేజము సహింపలేము॥ హర॥

తే॥ గీ॥ అనుచుప్రార్థించు సురలను నాదిదేవు
　　డనియె లోకంబురక్షించు పనియెనాక
　　వస్యమట్టుగాన వెరువగా వలదటంచు
　　వీరభద్రునివారించి చేరెదరికి॥

వచ॥ పిమ్మట నిలింపాది దిక్పాలురం గరుణించి పేరోల్పిన వసినాతి
　　శంకరుంజేరి-

మ॥ అనఘా సర్వచరాచరంబులు త్వదీయాజ్ఞాను బద్ధంబులై
　　దనరుఁజాబోవగ నిందజేయు శివచేతఃప్రీతి మన్నాథు గ
　　ర్వనితాంతు స్పరిమార్చియాగమును విధ్వస్తంబుగావించి తై
　　నను నాకుంకుమబొట్టు నిల్పగదె దీనన్భక్త సంరక్షణా॥

తే॥ గీ॥ అనుచువేడు ప్రసూతికిట్లనియెగర్వ
　　మెంతవానికేనియు చెల్లదింక నీవు
　　కోరినట్టులు జేయ నీ భ్రాతుశిరము
　　హోమమున భస్మమయ్యెగా కేమిసేతు॥

వచ॥ కానిమ్మని వీరభద్రునింజూచి కుమారా తూర్పుతలనిడి నిమరిం
చుట పాపాకరంబు గాన యోజీవియె నట్లున్న తత్తలం ఖండించి
తెమ్మన నతండొక గొఱియతలం దెచ్చిన-

మంజ—హరుడదిదక్షుని మొండెముపకు దగ నతుకంజేసి యూపైని
చరియింపుము తలనెత్తకసిగ్గున। ధరణీస్థలిపైని॥

తే॥ గీ॥ అని వరంబిడి నామతం బందునిన్ను
యెల్ల వారలుపూజింతు రింక పుడమి
వీరభద్రీయటంచని వెలదిలేని
నాకు తపమొక్కటే శరణ్యంబటంచు॥

వచ॥ తపంబొనరింప దారుకాననంబను కాంతారంబున కరిగె నద్దాక్షా
యణి యట్లు చితింగూలి మరణించి పునర్జన్మంబున హిమవంతుం
డను పర్వతరాజునకును మేనకయను యప్సరసాంగనకును జనించె.
పర్వత నందనియగుట పార్వతియనియు హిమవంతుని తనయయగుట
హైమవతి యనియు బేరులం శుక్లపక్ష క్షపాకరుంబోలి పెరుగు
చుండె—

సురటి—రూపకం.

ప॥ శ్రీపార్వతి యొనరించెను। చిన్నతనపు పనులువినుడు॥ శ్రీ॥
అ॥ కోపంబరయ దోకించుక। గూడుతోడి బాలికలను॥ శ్రీ॥
మి॥ ప్రాపుగబొమ్మలపెండ్లిం। డణిశయ ప్రేముడిసల్పును
యేపగుడా గురుమూతలు। దాపద్దీసులనాడు॥ శ్రీ॥
2 చెలులతోవియ్యంబందు। చిరుతపాటలన్బాడు
అలిబిలి యచ్చైనగాయల। నాటలయందెవ్వరికు
మి॥ పోలయలు కంబవ్వళించు తలిదండ్రిదుల గలంచు
కిలకిల నవ్వుచులేచు క్రీడలెడముద్దుగవైచు॥ శ్రీపా॥

తే॥ గీ॥ పార్వతీ సతిబాల్యంబు వదలిజవ్వ
నంబొకించుక దొసగూపినంత కేళి

కావసంబుల విహరింప గాంచి నార
దుండు శంకరు నెరిగించె నిండుభక్తి॥

మంజ॥ అంతటతనకాభవుడే ధవుడని యాపార్వతి దలంచి
మంతనమున నాతని భజియింపుచు మాతాపితలంగాంచి॥

వచ॥ నాకాపురారిం గూర్చి తపంబాచరింప కౌతుకంబయ్యె నానతిండని యెట్టకేలకు సమ్మతింపంజేసి కాంతారంబున నొక పవిత్రస్థలంబునం దపమాచరింపుచున్నంత

తే॥ గీ॥ శంకరుడు పాపజన వినాశంకరుండు
తపమొనర్చుట దుష్టులుబ్బంపులగుచు
సురల మునులను బాధింప జొచ్చినంత
దివిజులా హరిజేరి ప్రార్థించి రిట్లు॥

సావేరి—ఝంపతాళము.

ప॥ సురముని వందిత। పరమ దయాకర॥ సుర ॥

అ॥ కరుణింపుము మము। శరణాగతులము॥ సుర ॥

1. భూసతి భారం। బును భరియింపమి
మీసన్నిధి కే తేరెము। యిడిగోకను॥ సుర ॥

2. దుష్టుల బారికి। తొలగ లేము మా
కష్టము లడుపగ। గతినీవేగద॥సుర॥

తే॥ గీ॥ అనుచు ప్రార్థింప శంకరు డెఫ్పుడు లకి
యింపక తపంబొనర్ప జనించె నిట్లు
యని తలంచి వారల చింతలను దొలంగ
జేసి హరిమది యోచన జేసెనిట్లు॥

వచ॥ శంకరునకు కామంబు ఘటింపకున్న తపోవిఘ్నంబు గలుగదు. తపోవిఘ్నమైనగాని పార్వతీ పరిణయంబు గాదు. సతిలభించినగాని కర్తవ్యంబు నిర్వర్తింపదుగాన, ముందు హరునకు కామము గల్గింప వలయునని తలంచి, కుమారుండగు మారుంజీరి॥

మ॥ తనయా శంకరుడొక్కచో తపము కాంతన్బూని గావించు నా
తని భార్యాలలికంబు వేరొకచో చిత్తంబిసు యత్నంబు చే
సి నితాంతంబు తపించుగాన విను నా శ్రీకంఠునిన్ గావు లో
లుని గావింపుమటన్న వాడనియె ముల్లోకేశుడౌ విష్ణుకున్॥

తే॥ గీ॥ నాగభూషణు తపము విఘ్నంబు జేయ
దొడగు లదినాకె హేతువౌ జనని భంగి
తలపవచ్చునె రుద్రునావలన గాద
సంగ హారియును నారతీ నాయకునకు॥

మంజ॥ తనయా భూభారంబున కీపని । తప్పదామె నీవు వినుము
నిను సేవకుణ గావించెద నికనేని వాని పెసజనుము॥

వచ॥ అనిన మన్మథుండు కీరవాహనారూఢుడై భృంగకోకిలాది సేనా సముదా
యంబు ముందు నడువ మిత్రుండగు వసంతుడు చెంగట మెలంగ,
చెరకువిల్ ధరించి అరవిందాశోకచూత నవమల్లిక నీలోత్పలంబులను
పంచాయుధంబులు బూని శంకరుండు వసించు తపోవనంబు జేరి-

మంజ—శరముల నొక్కటి యొక్కటిగా నాశంకరుపైవిడువ
విరితూపుల కాహారు ధైర్యంబది విరియబారి మదిజనువ

2. మదనావస్థలుంగ్రి తపము దా మరచి నయనములుదెరచి
మదనునిగని క్రోధంబుబూని మోమందలి నేత్రము దెరచి॥

తే॥ గీ॥ స్మరువిలోకింప సతను భస్మంబు నందె
సంత హారుడల్ల నందపం బాచరింప
నదియెరింగి రతీదేవి యమిత దుఃఖ
పరవశయగుచు నంజలిపట్టి నిలచి॥

జేగడ—త్రిశ్రగతి.

ప॥ కామదహనదైత్యారిపూజితా। నామాంగల్యముదయనిల్పుమికన్॥ కా
అ॥ నీమహిమ దెలియ నెంతదాననో। శ్రీమహిత కృపావలంబ ॥ కామ॥
1. ముల్లలోకముల కేలికవట నీ। ప్రిలను నాపతి బ్రదికింపుము శ్రీ ॥ కా॥

వచ॥ అని ప్రార్థించు నామెతో బ్రహ్మాదిదేవతలును, దేవా కాముండు లేనిచో లోకము నశింపదా! రక్షింపుమన శంకరుండో రతీదేవి నీకు నీమగండు కోరినప్పుడే యనుపింతును గానియొల్లరకు ననంగుండై చరింపగలడు. ముందు యీవిష్ణుని కృష్ణావతారంబున రుక్మిణీదేవికి కుమారుండై జనింపంగల డికపొమ్మని దీవించిపంపి దామోదరునను మతంబున తపంబు చాలించి హైమవతి తపంబు తెరంగెరింగి యామె మనోనిశ్చయం బెరుంగంగోరి-

మంజ—వృద్ధభూమి సురరూపంబున నా వెలది సమీపము జేర
శ్రద్ధనామె చెలికత్తెలునతులన్ సల్పిరి కోరికలూర
2. వారలకా కైతవ విప్రుండిడనె పార్వతినింజూపి
యీరామామణి యెవ్వరు యిట్టితపమేలజేయు శ్రమకోర్చి॥

చ॥ జలజభవాన్వయా వినుము సర్వనగాధిపు ప్రీతిమేనకా
లలనకు పార్వతీయభిధ రంజిల బుట్టిన పట్టి శంకరున్
చెలువునిగా గ్రహింప వనిచేరి తపంబొనరించు నీమె కో
ర్కెలు ఫలియించునో వితయొ ప్రేముడి మాకెరిగింపుడి త్రకిన్॥

కం॥ అనునయ్యెడ పార్వతి తన। కనుదెరచి నమస్కరించి కరములపద మ
ర్ధన గావింపుచునని పావన। చరితా తమయభిజ్ఞ పల్కెడు వినగన్॥

వచ॥ అనిన మాయాభూసురుండు చిరునగవున బాలా నేనొక తాపసిని నీవు పార్వతియనియు, నీశ్వరు వరించితివనియు, నీచెలు లెరింగించిరిది నిక్కంబే యన-

మ॥ అనఘా తామెరుగంగరాని విధమొందైనం జగంబందు లే
దనగా నియ్యది యెంతనావలన సత్యంబాలకింపంగ గో
రిన యట్లి వినుడుల్లమందు హరుసంప్రీతిన్ మనోనాథు గా
గని తద్దర్శన భాగ్యమంద తపమున్ గావింతు నశ్రాంతమున్॥

వచ॥ అను పార్వతి వచనంబులకు నవ్వి శంకరు డిట్లనియె—

కాంభోజి—రూపకం.

ప॥ ఎంత బేలవైతి బాల। యీలాగు నెట్లు వరియించితి ॥ వెంత ॥
అ॥ సుంతేనిఁ యోచింపవు। చూడవు మీఁదటి సుఖమ్ము ॥ వెంత॥
చ॥ చింతింపవు నీయందము। చెలువమునీ ప్రాచికాపు
మంతన మెటుగాంక్షించితి। వెంతో మోసంబందితి ॥ వెంత॥
2 నివసింపగ కొంపలేక। నిలచెమశాన మందాతఁడు
పవళింపగ చాపయేది। బడయక కొండపయి బండు
చ॥ తివిరిబిచ్చమెత్తువాఁడు। తెల్ల నొద్దనెక్కువాఁడు
తవునని యెటుదోఁచె వెట్ట్రి। తల్లితల్లియైన చెప్పవ ॥యెంత॥
తే॥ గీ॥ పెండ్లివేళలధవులు దీవించి నట్టు
పుట్టముఁబచాల కిత్తురీ పుడమి హరుని
పెండ్లియాడిన నీకునో వెలది నేస్త
చర్మమో కటబెబ్బులి చర్మమొగిత॥
తే॥ గీ॥ సుదతిబంగారు మంగళ సూత్రము వరు
లెలమి గళమందు గట్టుదు రెండు నైన
నీకు నొకతాఁచుబాము నస్తోకప్రేమ
చుట్టుకంఠమునందు నాశూలివిం శే॥
వచ॥ అను నావృద్ధభూసురున కాపార్వతి యిట్లనియె—
మంజ—మనమున కిష్టిండగు వాఁడే నవసున్మథుండు ముమ్మాటికినీ
మునివర మొక్కొ-ద నావిభుమారక పొండింకను తమనీటికినీ॥
వచ॥ అన నాభూసురవరుం డిట్లనియె—
మ॥ ఎరుగఁ జాలవు నీసుఖంబయిన యెంచేదినన్మహాభోగ భా
గ్య రమాధీశు వరింతురంగనలు నీకై తెల్పుచున్నాడనే
చిరకాలంబు దపంబొనర్చి ధనమక్షీణంబు గన్పొందిపై
చిరజీవత్వముగంటి నన్ను పతిగా సేవింపు మబ్జాననా॥
వచ॥ నన్నుగోఁతివని యెరింగిన నీ తలిదండ్రులును సమ్మతించెదరు
అన పార్వతి—

మంజ—చురచురజూచుచు తిడచయ్యెను నిక। నరుగుడు మీరాదారి
మరిమాటాడక నిలువక మరిమీ। మాన ప్రాణములు నోరి
2. అనుచు నరుగ నుంకింపగ బాలా। యతనుడు వేధించు
మనజాలను నీకౌగిట నను చేర్చి। మంబున లాలించు॥
తే॥ గీ॥ మని కపటభూసురుడు పార్వతిని కరంబు
పట్టి కౌగిట దార్చి ము ద్దాడినంత
పర్వతాత్మజ విదళించి పరిచిమాడ
భూసురుడు మాకెపన్నగ భూషుడగుచు॥
వచ॥ పార్వతీదేవి అంజలి పెట్టి—
మలయమారుతి—త్రిపుట.
ప॥ జయజయ శంకర। శివమదన శంకర
అ॥ జయజయ దురితా। చయమనా శంకర ॥జయ॥
1. తవదర్శనముకై। తప మొనరించితి
భవనాజన్మము। పావనంబయ్యెను ॥జయ॥
వచ॥ అని ప్రార్థించు పార్వతిని దనయంకమ్మున జేర్చుకొని భక్తజనవశం కరుండు విదా! నీ తలిదండ్రుల వలన నిను బరిగ్రహించెద గాని చోరత్వమేల నిక తపంబుడిగి నిలయంబున కరుగుము. యని యనిపి పుచ్చి నారదాదిమునుల పెండ్లి రాయబార మంపిన వారింగని హిమవంతుడు—
శ్రీనడ—చతుశ్రగతి.
ప॥ ఎట్టులిత్తును। తనయా నాబూచికాని ॥కట్టు॥
అ॥ పెట్టసొమ్ము లేదు। గట్టబట్టలేదు ॥యెట్టు॥
మి॥ పట్టినియా శంకరునకు గట్టుటయా యెల్లరుననుదిట్టుటయా
బళిబళిముని జెట్టులార యెట్టులాడిరిట్టుల ॥యెట్టు॥
2. లేక లేక గల్గినయీ లేమ పార్వతి
చీకాకు లేక పెంచిన మదపతి

మి॥ లోకమునా సౌఖ్యముఁగనలేకగనా। మళనంబున యస్తోకత నా
శంకరుండు నిలుచు। గానె వాసకీమె ॥నెం్రు॥

తే॥ గీ అనివయేమనజాల కయ్యమరమునులు
పాకశాసను కెటిగించి పంపిన యత
షార సామంబు కొరగామి చూనుబవడ
నం బటంచని హిమవంతువకనె నిట్లు॥

వచ॥ నీకుమారియగు పార్వతి పూర్వజన్మంబున శంకరుని దారయగు దాక్షాయణిదేవి దక్షయాగంబున నశించి నీచిరపుణ్యా ప్రాభవంబున నీకుమారియై జనియించెను. గాన, నా యమనయ్యానఘుఁ కుగూర్చి ధన్యుండవై మాయెల్లర సన్నుతులందుము. కాదేని మదీయ వజ్రాయుధంబే గలవెన హిమవంతుండు వెరచి యీశ్వరుని రావించి సకల దేవముని ప్రికాండంబు నెదుటసాలంకృత కన్యాదానంబు గావించె॥

మంజ—స్వాయంభువమను వంశంబందున జననంబందెను ఘనుడు
శ్రీయుతుండు యుత్తాన పాదుడన చెలువారు నతండు
2. ఆనరపాలుని సతులిర్వురు గల రధిక సౌందర్యవతులు
దీనావనులు జ్వలగుణ తేజోధిక నిధిమణులు॥

వచ॥ సునీతియు, సురుచియను నామంబుల చెలంగువారు నరపాలుండు సురుచియందు బద్ధానురాగుండై ధరా పాలనంబాచరింపుచుండ సునీతికి ధృవుండును, సురుచికి యుత్తముండునను కుమారులు జనించిరి. నృపతి చిన్నభార్య కుమారుండగు నుత్తముని యంకతంబునం గూర్చుండబెట్టుకొని సురుచీ నిలయంబునందుండ—

తే॥ గీ॥ ధృవుడు యుత్తానపాదుని దవులకరిగి
అనుజునింబలె తన తొడనధివసించ
నెంచిన ధరిత్రి పాలుడగ్గించి కరము
వట్టితివియడు సురుచిదా భయము కతన॥

భైరవి—రూపకం.

ప॥ పరబాలకా తగుదని। యిట్టులు జనుదెంచితౌర ॥యేర॥

కుడుచునొక్క । డిన్నియు డగబంచి యిడుట నెచ్చెలితనమంచు బం
తెన గుండు లాడునొకడు గీ॥ కృష్ణుజూడుమంచు గికురించి యొరు
మోవిలి । మేలిభక్ష్యరాశి మెసవునొకడు । నవ్వునొకడు సఖుల
నవ్వించునొక్కడు । ముచ్చటాడునొకడు మురియునొకడు॥
మంజ— యీగతిచల్దుల నారగించుతరి । నెరిగి గోగోపకులను
వేగొనిరొయొక్కడ దాచియుంచె నా । విధి మాయావిధమునను॥
వచ॥ కృష్ణుండారసి యిదిధాతపనిగా దలంచి—
మ॥ తన మాయావిధి జూపనెంచి పశువత్సాకారముల్ దాల్చి లే
చినలేపచ్చిక నారగింపనొకచో సేమంబుమైనుండి పి
ల్లనగ్రోవింబలికించియాను హరినిన్ లక్షించి లజ్జించి కృ
ష్ణుని పాదంబుల కంజలొగ్గి సురజ్యేష్టుండిట్లు ప్రార్థించెనున్॥
మోహన—ఖండగతి.

ప॥ నినుబోలనేనెంత । నీరజాక్షా కృష్ణ ॥నిను॥
అ॥ సనకాదిమునిగణ । సంసేవితాపాద ॥నిను॥
మి॥ అనయంబును తవపాదా । బ్జాతంబులు సేవింతున్
ననుపుత్రునికరుణన్ । పాలించుము మేలెంచుము ॥నిను॥
2 బృందారకాదిముని॥ వందిత మిమ్మెరుగగ జా
లం దమకెగ్గునుదలచితి । రక్షింపుమిపుడెరిగితి
మి॥ సుందర ముల్లోకావన । శుభదాత యఘుతాత
కందర్పజనక నన్ను । గనుము తప్పులొప్పులుగా ॥నిన్ను॥
గీ॥ అనుచుప్రార్థించి శ్రీకృష్ణు నాదరంబు । వడసి గోగోపకులనిచ్చి
బ్రహ్మచనిన । తోడిబాలురతో క్రీడలాడుకొనుచు । పశువులం
గాచు కృష్ణుండు వనులయందు॥

——:0:——

14. శ్రీకృష్ణ లీలలు

గీ॥ అవధరింపుము శ్రీకృష్ణు డవ్వనంబు । నందొక జలాశయంబున
యందునున్న । కాళియాహిని మర్దించి గడపెననిన । శుకునకయ్యా
భిమన్యుని సూనుడనియె॥

మంజ—కాళీయమాహిని యెట్లుజంపె నా । బాలకృష్ణుఁ డాలింపన్
బాళిగల్గె నెఱిగింపవె మ్రొక్కెద । పరమపావని యనుకంపన్॥

వచ॥ అనిన శుకుండిట్లనియె.—

శా॥ కాంతారంబున గోగణంబును గృహంగాపాడుచుండంగ ని
శ్చింతన్ లేగ యొకండు కాళియహ్రదశ్రీ డాసినీరంబు దా
నంతే ద్రావుచు సర్పదృష్టియగుట నీక్షించి కృష్ణుండు నా
చెంతన్ వృక్షమొకండు నెక్కి దుమికెన్ జేటుంచకన్ మడుగ్వర్నన్॥
గీ॥ నీటబడి యెంతకేనియు నెవ్వలికి రాక । యుంటయున్సర్పము బుసలు
యొక్కుమొగిని । జలము కల్లోలముంబుచ్చ జడిసిగోప । బాలుర
రిగి యశోదతో బలికిరిట్లు॥

భూపాళి ధ్యాని—చతురశ్రగతి.

ప॥ ఏమిచెప్పగలమమ్మా । యింతీ యశోదమ్మా ॥యేమి॥
అ॥ కోమలాంగుడైనచిన్ని । గోపాలుని కథమేము ॥యేమి॥
2 కాళియహ్రదమందున । గూలెను మాచెలికాడు
యేలనో లేవడురాడు । యించుకేనింగనరాడు ॥యేమి॥

వచ॥ అనియెరింగించిన యశోదానందులును వ్రేపల్లెవాస వ్రజాంగనలు
ను యాదవులు నొక్కుమొగి నమ్మడుపుదరిసి విలపించుచుండు నంత
కొంతవడి కందుండి—

మంజ—కాళీయుని ఫణములపై నాట్యము । గావింపుచు కృష్ణుండు
దేలెను జలమధ్యంబున చూడర । దృష్టి సఫలముగజంతు॥
గీ॥ కాళియాహిఫణంబులం దోలినిలచి । పుచ్ఛమొకకేల ధరియించి
మురళినధర । మందుసంధించి గాననాట్యములు సల్పి । కృష్ణుడెం
తయు తాండవ కృష్ణుడయ్యె—

వచ॥ఇట్లు కృష్ణపదఘట్టనంబున తలలుపగిలి రక్తంబుగార మరణావస్థం
గాంచుతరి యతనిభార్యలందుండి వెలికరుదెంచి అంజలిమోడ్చి—
గీ॥ శరణుదేవకీనందనా సకలలోక । రక్షణాదీనపాల మాప్రాణనాథు।
విడచి మాకొగిపతిబిక్ష బెట్టుమయ్య । యనగ కృష్ణుండు వారల
కనియె నిటుల॥

వచ॥ మిూపార్థనలకలరి యీాసు రాత్మ్నని వీడుచుంటి సికనిందువసియింప కెందేనిం బొండన కాళీయుండు భార్యలతో నానదినివీడి మొదో జనియె. నావలకొంతకాలంబుగడువ శ్రీకృష్ణునకు ద్వాదశాబ్దంబు లుగడచన్న—

మంజ—యమునానదిలో జలకములాడగి । నాత్మ్మలందు దలపోసి
భ్రమరాలకలగు గోపికాంగనలు । వసనంబులు వెసబాసి॥

గీ॥ సైకతస్థలినిడి యజ్జలజాకరమున । డిగి : జలకములానందతాడెడి తరినలు । కరిగి గోపాలకృష్ణుండు యతివలవలు । వలనుగొనిపొన్న చెట్టుకెక్కె వార్షిమెరయు॥

వచ॥ జలక్రీడానంతరయంగనలు తీరంబు శేరి వలువలం గానక—

తోడి—చతురశ్రగతి

ప॥ ఏవే వసనంబు లింకు లేవే। యేమూాయెనో గనవేమే ॥యేవే॥

అ॥ స్నానమొనరుపగ నేడీ జల । జాకరము దరిని నుంచితిమిగద
చానవాని కేచోరుండిటు । బూనిచారసిల్లెనే చెలి ॥యేవే॥

2 ఇంతవింత మున్నెన్నడైన విని । యేవియుంటిమే యీానాటికిమన
కింతకీడు గావించిన యా । వంతకారి యెవ్వరోగద ॥యేవే॥

సీ॥ యెంతయో ప్రీతి నాయేలికమంగోర వచ్చిన నీలంపు పట్టుచీరె
సాదరంబున భాదసాలకు మాావారు తెచ్చిన కరకంచు తెల్లచీరె
పుట్టిటికై మొన్నబోవగా మాాయన్న సారెయిచ్చిన యెఱ్ఱచారచీరె
సంక్రాంతినాడు వేడగ నామామాామ తెచ్చిన యట్టిరేమను సిల్కుచీరె

గీ॥ మొన్న నాముహూర్తమునకు మురిపెములర । తెచ్చియిచ్చిన పువ్వుల పచ్చచీరె । నాది నాదని చెలువలు ఖేద విభ్ర । మాాళిగారింప వగచు చున్నంతలోన॥

కం॥ తరువుపయి నిలచి కృష్ణుడు । మురళీనాదంబు సకలమోహన గతిగా
. విరచింప గోపికాంగన । లరసిరి తలఎత్తి దొంగ యజ్ఞాతుఁముగా॥

వచ॥ మరల జలంబులందూాకి కంఠాధఃకటి పర్యంతము మునిఁగి గోపాల కృష్ణునింగాంచి—

దేశగాంధారి—రూపకం.

ప॥ తగునె యింతకొంటెపనికి। దారసిలగనీవు కృష్ణ ॥తగు॥
అ॥ మగువల చేలంబులు గొని। మహీజముపై నెక్కి చూడ ॥తగు॥
మి॥ మగవాడవుగావె యిట్టి। మాటవిన్న లోకులునిను
నగరె మాకుసిగ్గుగాదె। న్యాయమార్గ మూహింపవె ॥తగు॥
2 లేరేమును బాలకులు। కారె కొంటెవారిట్లులు
చీరెలు దొంగిలి సతుల। శీలము గొనువారు గలరె
మి॥ నేరిచితివా నీవెట్టులో। పేరుగొంటి వతి తుంటరి మా
వారిదెవచ్చిరి నిన్నిక। బట్టికొట్టెదరు పాపముయిటు ॥తగు॥
గీ॥ అనుచు బెదిరించు గోపికలను గనుగొని। కృష్ణుడను జవ్వనులు మీ
కిదేల సిగ్గు। లజ్జ విడకాముష్మికము లలవియగునని। తలతురే వెఱ్ఱి
లార నీర్వెలికిరండు॥

మ॥ ననుచింతింపుచు దానధర్మములు చానల్ మీరుగావించుటల్
గని మీకోరిక దీర్చ నీపగిది మీలజ్జాదికంబూన్చి నా
డను తీరంబరుదెంచి చేతులను వీలైనంత పైకెత్తి వం
దనముంజేశిన చీరలుత్తలపులుఁ దైవారగా నిచ్చెదన్॥
వచ॥ నే నెరుంగనిది లేదు. మీకేల లజ్జ వెలికిరండని పదింబదిగా బిల్చిన
యకాంతలు తద్దత్తచిత్తలగుట మోహాయత్తలగుట జలంబుల
నుండి వెలికరుదెంచి కరములెత్తి అంజలులుమోడ్చి—

కేదారగౌళ—ఆది.

ప॥ కృష్ణా పరాత్పరా। అఖిలలోక పాలనకరా ॥కృష్ణా॥
అ॥ అనఘభక్తలోకమం। దారా దురితహారా
వినుతదేవసంఘ నిన్ను। వేడెదమిక చేలములిము ॥కృష్ణా॥
2 నిన్ను నమ్మియున్న వ్రజ। కన్నెలనిటు పరాభవింప
వెన్నలదొంగా తగునా। వేదజనక నిన్నెరుగమె॥ కృష్ణా॥
గీ॥ అనుచు ప్రార్థించు నాగోపికాంగనలకు। చేలములొసంగి కృపజూచి
శ్రీరమేశు। డాలగాయుచునుండ గోపాలురెల్ల। రొక్కయెడ పెద్ద
సభజేశి యుండిరంత॥

కం॥ నందుండను పత్రియబ్బను। నందేవేంద్రునకు పూజనముసేయగనెం
దుందరుగులేని కసవున। మందలపాలించుకొంచు మనుటలెరుగమే॥

వచ॥ గానరేపు యిందపూజనం బాచరింతమన నందరందులకు వలయు యత్నంబు లాచరించుచుండ కృష్ణుండాలించి వారిందరిసి——

మంజ——యెంకుల కిందుని పూజనంబు। గావింపుచుండెదరు తెలియక
ముందుగ నాకెరిగింపుండన। యానందుడు కొమరునకనియెన్॥

2 ఇందునిపూజన మొనరించిన దా। నెంతో సంతసము గాంచున్
సాందదయను మేఘంబుల! బంచివర్షంబెంతయు గురిపించున్॥

3 వర్షముపడుటను పచ్చిక శాద్వల। భాగంబుల దగపెరుగన్
హర్షమ్మున పసుగణము దానిదిని। అతిశయ సంపదగలుగున్॥

వచ॥ అందులకై పత్రియబ్బం బిట్లాచరింపు చున్నారమనవిని కృష్ణుండు నవ్వి మీారలెంతి వెర్రివారలు, యింద్రునిపూజంపమి వర్షంబులు గురియవా! యిందులకేమీాకు వెర్రిగొల్లలని పేరబ్బినది——

సీ॥ కర్మంబువలనన గాదె జన్మంబును వృద్ధిక్షయంబులు పృథ్వికర్మ విడివడజాల రిందుడు విష్ణుశంకరు లట్టికర్మను బట్టియనుభవంబు లబ్బు కర్మను బొందుచమ రేందుగొల్చుట పతివిడియొరు వెంటబడిన యట్లు। గానకర్మంబుచుగడచు యత్నముసేయవలయు మీారలువిప్ర వందనంబు గీ॥ యర్చనము దానమునుసల్పి యవలకొండ। నొక్క దానిపూజించిన మన్నదిఫల। మట్లుగావింపుడని యొప్పు నట్లుజేశి। గిరినిపూజింప నొనరించె కృష్ణమూర్తి॥

వచ॥ పూప సూపాదికంబుల నాగిరిముందునిచి నమస్కరింప శ్రీకృష్ణుండు.

మంజ——యాదవులాశా మీారందరు జన। గాదగు నవ్వల దెసకున్
మోదంబున యాశామహాపిగిరి। భుజియించును పై మనకున్॥

వచ॥ కామ్యంబు లొసంగునని నమ్మించి——

గీ॥ అనుచువారల నొకమెడకంపి భక్ష్య। భోజ్యములు మెక్కి రండికభూ ధరమతి। సంతసిలె మీారొసంగిన సకలవస్తు। జాలమును యాహారిం చె నిశ్చయము ఫలము॥

వచ॥ అని మొరలిడించినంత నిందు్రిం డేటేటనాకొనర్చు ప్రాజలుమరచి యాదవులు యీకొంటెబాలు నాజ్ఞాయత్తులైరి. వీరిని కసిమసగింత మని తలంచి ప్రళయప్రవర్తకంబులగు సంవర్తకనవ మేఘంబులంబు త్తెంచిన నవి ఘోరపాషాణంబులతో వానగురియింప గోగోప బృందంబులు హాహారవంబుల విలపించుచుండ కృష్ణుండు—

మంజ—వెరువవలదు వర్షంబున కీయెడ । వినుడు నామాటలెందు బిరబిర నీపర్వతము కేల వయి । కెత్తి గాచెదను రండు॥

మలయమారుతం—రూపకం.

ప॥ శంకింపకు డో గోప । సంఘముక్రిందకు రండు ॥శం॥

అ॥ బింకపు మాటలుగావు । వెరవవలదు మీరందరు ॥శం॥

2 బాలుండీతడు శైలము । భారము వహియింపగనెటు జాలండనకుడు రండు । శైలమునెత్తితి కేలను ॥శం॥

3 చాలగ నీనగపుర భూ । చక్రిమంత పైబడినను కేలల్లాడదు గోపకు । లేలా వెరచెదరు రండు ॥శం॥

వచ॥ అని ధైర్యంబుగొల్పి దక్షిణకరంబు నడా కేలంగిరినెత్తిన గోగోపసంఘంబు దానిక్రిందందూరి నిలచిననిందు్రిడు సప్తరాత్రంబులెడ తెరపిలేకుండవర్షించి విసవి (శ్రీ)కృష్ణపరమాత్మలీల కబ్బురమంది యేతెంచి పదంబులంబడి ప్రార్థించి యభయంబంది చనియె. నంత గోగోపకులు సుఖంబుండిరి. అటమధురానగరంబున—

గీ॥ కంసనృపు డోలగంబుండ ఘనుడు నార । దుండు యరుదెంచిసంపూజితుండయియిట్లు లనియె దేవకికొడుకు కృష్ణునకు సుఖము । నీకశుభ మురానున్నది నేలరేడ॥

వచ॥ అనికంసుని కోరిక యశోదకు బిడ్డబుట్టుటయు, వసుదేవుడు దేవకీపుత్రినటబెట్టి యాబాలికన్మార్చుటయు. శ్రీకృష్ణుడను నామంబున నతండు రోహిణీతనయుండగు బలరాముని గూడి మందనుండుటయు, నెరిగించి చనిన కంసరాజు అవురా! వసుదేవుం డెంతమోసమాచరించె. కానిమ్మతని పనిచూచెదగాకని అక్రూరునింగని యిట్లనియె—

మంజ—బృందావనమున కేగి నీవుయము। నీరుకృష్ణునింగాంచి
యుందునకే తేరగ జేయుమునీ। వెటులైనను వంచించి॥

గీ॥ అతనితో నిట్టులను ధనుర్యాగ మొకటు। చేయదలపూనె వినా
మాము చిత్రగతుల। మిమ్మునాహ్వానపరచెను రమ్మటంచు। రామ
కృష్ణుల తోడి తేరంగ జనుము॥

వచ॥ అనిన అకూ్రరుండిది మేలుగాదని పెక్కు తెరంగుల బోధించి అయి
నను నీపంపు చేయకుండరాదని యరదం బెక్కి యట బృందావనం
బున శ్రీకృష్ణునికడకుచని నమస్కరించి కంసునాన నెరిగింప రామ
కృష్ణు లానందంబున మధురానగర ప్రయాణంబున కుత్సహింప
యశోద—

ఆసావేరి—త్రిశ్రగతి.

ప॥ పోవకుమా కష్టంబాదవును। ప్రియనందన ॥పో॥

అ॥ యేవేళను వానినమ్మి। యేగరాదు దరికి దుష్టుడు ॥పో॥

2 ఆదినుండి నీవన్నను। అదేమో యోర్వడయ్యొ
యేదోమోసనము యాగము। కుత్సహించె మధురకునీ ॥పో॥

వచ॥ కొంతవడి యకూ్రరుండు తెచ్చిన యరదంబున పయనించి మధ్యా
హ్నిక కృత్యంబుల కకూ్రరునకు సెలవిడ నతండు యమునానది
మునింగి కృతస్నాతుండై—

మంజ—జలమధ్యంబున శ్రీకృష్ణునిగని। సాశ్చర్యంబున వెనుకకా
గలరథమున జూడగ నందుండెను। గంభీరంబున గడకకా॥

కం॥ జలమధ్యంబున రథమున। గలకృష్ణునిజూచి మింట గననటకృష్ణుం
డెలనవ్వుననుండిన హరి ను। జ్వలమతినక్రూరు డధికభక్తి నిటులనెకా॥

భైరవి—రూపకం.

యూవే సర్వాధారుడ। విందిరేశుడవునిక్కము॥ యూ॥
దేవా నీమహిమదెలియ। దేవాదులశక్యులనగ

మి॥ నావల్లను నేమగునో। నారాయణదుష్టులవధ
భావన దేవకిగర్భము। లోవసియించి జనించితి॥ యీవే॥

2 నిగమమ్ములునీపాద। నీరజములు దెల్పుగాదె
భుజగశయన కంసాదుల। బొలియింపగతరివచ్చెను
మి॥ జగములననుబోలుభాగ్య। శాలిలేడు యేమనమిము
బొగడ పూజనము చేయగ। పొడగానగ వచ్చెగాన ॥యీవే॥

వచ॥ అని ప్రార్థించు నక్రూరుని దీవించి రథారూఢులై మధురానగరంబు చేరంజని గ్రామంబువెలుపలండిగి, యక్రూరా! నీవరిగి మా మామగారికి మా రాక నెరిగించుమనిపంప నతండు దేవా! నాయిల్లు పావనంబాచరింపవేయన వారలు వల్లెయన నతండు చనిన—

గీ॥ రామకృష్ణులు యమ్మధురాపురంబు। కలయగనుగొనుచుండ వీథులను హర్మ్యౌ। తలములన్నిల్చి కాంతలు తమమనముల। కృష్ణునింగాంచి తలపోసి రిట్లుగాను॥

*సీ॥ వీడటేరక్కసి విగతజీవగ చన్నుపాలుద్రావినమేటి బాలకుండు
వీడటేనందుని వెలదికిజగమెల్ల మొగమునంజూపిన ముద్దులాడు
వీడటేమందలో వెన్నలుదొంగిలి దర్పించి మెసవిన దాపరీడు
వీడటేయులయించి వేత్రలమానంబు చూరలాడిన లోకసుందరుండు
వీడులేకున్న పురమట వీస్థలంబు। వీనిబొందనిజన్మంబు విగతఫలము
వీనిబలుకని వచనంబు విహాగరుతము। వీనిచూడనిచూడ్కులు వృథలువృథలు॥

వచ॥ ఇట్లు బల్కుచుండ నగరద్వారంబు కడకుంజని కంస నృపాలునకుగా శుభ్రవస్త్రంబులం గొంపోవు రజకునింగాంచి కృష్ణుం డిట్లనియె-

తోడి—చతురశ్రగతి.

వలువలివ్వరా రజక। వలువలివ్వరా॥ వలు॥
కలుగవు మా మందలోన। ఘనచేలంబులు యిప్పుడె
వలయు గట్టుకొనగనీకు। వచ్చుపుణ్యము నిజముమాకు॥వలువ॥
రజ—యెట్లులెటులురా గొల్ల। యెట్లులెటులురా॥ యెట్లు॥
గట్టుకొనగ దగుమరె భూ। కాంతునిచేలములుమీరు
యిట్టులాడ గొల్లపల్లెయే। పొందు బ్రదుకగచా॥ లెట్లు॥

గీ॥ అనిన రోషించికృష్ణుండు యతనిమూర్ధ్న । మూడిపోవంగఁ గొట్టి యాజాడవచ్చు । వాయకుఁడొసంగుభూషలు వస్త్రవితతి । దాల్చి సింగారమునసుండి జరిగెలంగు॥

వచ॥ సుదాముని యింటికరుగ నతండు బలరామకృష్ణుల నభినందించి సుమదామంబుల నొసంగి పూజించిన యాతనిం గరుణించి దీవించి యచ్చోటుగదలి వీధివెంటజనుచుండ గంధమాల్యాదులం గొని చను కంసభూపు దాసియు వక్రయగు కుబ్జాంగాంచి కృష్ణుండు॥

కం॥ యెవ్వరిదానవు గంధము । లెవ్వరికశ కిపుడుఁగొంచు నేగెదు నీవే రెవ్వరు మాకిత్తువెయివి । జవ్వనిచక్కదనముగల్గి జరియింతువొగిన్॥

వచ॥ అనిన నాకుబ్జ యిట్లనియె—

మంజ—చక్కనివాడవు గొనుమిచ్చెద నీ । చందనముగా ననుగరుణగా మక్కువదీర్పుము నాగొని దానికి । మూన్నొవంకరలు గనగన్॥

వచ॥ మత్కామితంబుదీరినపయి నీయింటికరుదెంచెదననియొప్పించి కంస నృపాలు ధనుశ్శాలకరిగి ధనురాదులన్నియుం గరంబులందెమల్చి విరచెనని శుకుండెరిగింప పరీక్షిన్నరేంద్రుండు—

మంజ—ఆవలకంసుండేమొనర్చె హరి । యతని నెట్లు దునుమాడెన్ దేవా జన్మముధన్యతనొందెను । దెల్పుముద్దాని గూడన్॥

---

15 రుక్మిణీ సందేశము

—:0:—

మంజ— కంసుడింత వాలించి యదరిపడి । ఘనమల్లుర బిలిపించెన్॥ హింసింపుడు బాలకునంచని సభలో । యిష్టములర శాసించెన్॥

గీ॥ కువలయాపీడ మనునొక కుంజరమును । నగరి మొగసాలనిల్పిన నంద తనయు । డెరిగి యద్దాని కరమట్టి నరికినంత । కొండవలె నేలకూలె నాదండిగజము॥

వచ॥ ఆవలనద్దాని దంతంబులంబెరికి వానిచే కావలివారల మర్దించి బిర బిర సభాగారంబుజేరి కంసునింగాంచి యిట్లనిరి—

కేదారగౌళ—చతురశ్రగతి.

ప॥ మామావినుమా । మాదెసగనుమా ॥మామా॥
అ॥ నీమేనల్లుర । నేల రప్పించితివి ॥మామా॥
2 దుష్టులచేపట్టి । దోర్బలముంగని
శిష్టుల హింసను । చేయగన్యాయమె ॥మామా॥
3 ధనుర్యాగంబని । దగదీవానరుష
ధను విర్మూలన । మును జేసితిమో ॥మామా॥

మ॥ అనుచున్నిర్భయ చిత్తులై పలుక రౌద్రావేశుడై కంస రా
జనియెన్ బాలకులార దుర్బలుర ప్రాణాంతంబు గావింప భీ
షణ శౌర్యాన్వితులైతిరే నిలుగు వీక్షా మాత్ర నిర్భిన్న హృ
ద్ఘనితారి ప్రబలుర్మదీయపుర శశ్వన్మల్లురం గెల్వడీ॥

వచ॥ అని నియమించిన మల్లురతో రామకృష్ణులు డీకొని వివిధాభీల ర
ణంబున ముష్టాముష్టిని బాహాబాహిని బెనంగి వధించిరి. అవల కృ
ష్ణుండు రాముని కిట్లనియె—

శా॥ అన్నాయింకిట కంసమర్దనము సేయునొండొడె కార్యంబు ని
ల్చి న్నేనందులకుంగడంగుదును నీచేవన్మహాసైన్య మిం
దెన్నే రీతుల నడ్డుమంచని తెరంగీరీతి విన్పించి దా
కె న్నిరేజదళాక్షుడొక్క మొగియుత్కీర్ణ కంస భూకాంతుపై॥

మోహన—తిశ్రగతి.

ప॥ వడిదాకెను హరి కరిపైగవిసెడు । భంగిచూపరులు వెగనుజెందగా
అ॥ కదువడి స్వర్ణచేలము నడుమున । నడగనొత్తి మొగమొత్తి నగవునన్
2 క ర్తవ్యంబెరుగంగ జాలకా । కంసనృపతి వెర్రినిబడి చూడగ
ఆ ర్తనాదముల సేనగదలిరా । నందర రాముండడ్డి నిల్వగా ॥వడి॥

గీ॥ ఇటుల కంసుదాకి యింతలోమకుటంబు । డుల్చి కేశపాళి డాల్చి కేల
నేలయందుబడగ నీడ్చి వక్షస్థలం । బెక్కి ముష్టితోడ హింసజేసె॥

ఝంప—విలవిలదన్నుక కంసుండప్పుడు । విడచెప్రాణ పంచకముల్
ఖలజలధివిజాసీకము పూవులు । చాలగురిసె మోదమునన్॥

2 వారమడాడెను దేవదుందుభుల। నాదంబులు సెలరేఁగఁ
దీరెదుష్టుఁడని చూచిమధురగల। వారలంద రటమూఁగఁ॥

వచ॥ ఇట్లు కంసునిభంజించి తదనుచరుల వధించి చెఱయందున్న యుగ్ర
సేనునివిడిపించి రాజ్యాధికారంబొసంగి దేవకీవసుదేవుల చెఱవాపి
మధురానగరంబున కెల్లయాదవులరావించి కాపురంబుండె. నంత
కొన్నిదినంబులకు ఉపవీతులై—

గీ॥ తల్లిదండ్రుల యానతిం దరలి రామ। కృష్ణులిద్దఱునుంగాశికేగి యందు
సాందిపునిమొద్ద సకలశాస్త్రార్థగరిమ। నేర్చికొనుచుండ గురుఁడు యనె
నిటులంత॥

అఠాణ—రూపకం.

ప॥ గురుదక్షిణ యేమిత్తురో। కుర్రలార చదువుదీరె ॥గురు॥

అ॥ పరమానంద మొసంగెను। భావసుద్ధిభక్తిగరిమ ॥గురు॥

చ॥ చిర శుశ్రూషలొనర్చిన। వసులైనను శాస్త్రార్థము లి
ల్లెరుగ రచిరకాలమందె। యెంత తెలివితేటలున్న ॥గురు॥

2 నాకొమరుండుజలంబున। నోకృష్ణా మునిగిరాడు
లేకొక్కరు డేగల్గెను। లేఖవా డికేమిసేతు

చ॥ నీకసాధ్యమౌకార్య మే। లోకంబున లేదెయగుచు
నాకుఁబ్రనిదెచ్చి గురు ఋ। ణంబు దీర్చుకొమ్ము చాలు ॥గురు॥

గీ॥ అనుచు గురుడు కోర నాతనిపుత్రుని। కొఱకు ధర్మరాజు పురికిఁజరిగి
యమునినడల బెట్టి యర్భకుఁగొనివచ్చి।గురునివలనమేటి వరములందె.

వచ॥ ఇట్లు విద్యాభ్యాసంబు గావించి తిరిగి రామకృష్ణులు మధురా
పురంబుజేరి కుబ్జాసతి కోరికదీర్చి యామెకు వైకుంఠంబొసంగి య
క్రూరునిబంపి హస్తినాపురివార్తలాలించి సుఖంబుండిన—

మంజ—కంసునిభార్యలు హస్తిబాస్తియును। గాఢచింతతో వరిగీ
ధ్వంసమయ్యె మాకోర్కెలంచుతమ। తండ్రిజరాసంధు కెరగీ॥

కం॥ యెరిగించిన నాతండని। తరదుర్వార విక్రమంబు తనరగసైన్యా
కరుడైవడిజని మధురా।పురిముట్టడిసల్పె జయముపొందెదుకాంక్షఁ॥

గీ॥ ఆజరాసంధుడాహవ మాచరింప। నెదిరి శ్రీరామకృష్ణులు విదితశరవి తానములనొంప నాత డత్యధిక క్రోధ! ఘూర్ణమానసుడై పల్కె-ఘోరలీల॥

*సీ॥ ఆదలించిరొప్పంగ యాలమందలుగావు గంధగజేంద్ర సంఘములు గాని। పరికించిపినగ సంభారవంబులుగావు వాజీంద్ర హేషారవములు గాని। పదహతి గూల్పంగ పాత్రబండ్లివిగావు నగసమాన స్యందన ములుగాని। ప్రియములాడంగ నాభీర లోకముగాదు కాలాభ వైరి వర్గంబుగాని గీ॥ యార్పవన వహ్నిగాదు బాణాగ్నిగాని। మరియు బృందావనముగాదు మొనలుగాని। యమునగాదు నటింప ఘోరాజి గాని। పోరునీకేల గోపాల పొమ్ముపొమ్ము॥

వచ॥ అని వచియించు జరాసంధుని పదునుగల నారసంబులం బెంను వడగొట్టిన నిలువంజాలక మగుడ తనపురికింజని కొన్ని దినంబులకు మరల నరుదెంచి వెనుకటివోలెనే పారిపోయి యాపాట్లుమరచి మరల కొంతకాలంబున కరుదెంచు నిట్లుపదునేడుమారులు మధురా నగరంబుపై జరాసంధుండు దండెత్తి విరమించుకునె. నివార్త నాలించి యతని మామయగు కాలయవనుండు——

భూపాల—చతురశ్రగతి

ప॥ కాలయవను డరుదెంచెను। ఘనమధురానగరుపైకి ॥కాల॥

అ॥ చాలినంత సేనగూడి। స్యందన గజహయములతో ॥కాల॥

2 క్రూరయస్త్ర శస్త్రధరులై। కుంభిని యదుర్వనడచు
వీరసైన్యములతో భేరీ। ఘోరనాదముల తోడుత ॥కాల॥

3 నవరత్నస్థాపితమై। పవిమల శోభాకరమై
తవురథస్థుడై చేతకో। దండమొకడు ధరియించి॥ కాల॥

గీ॥ ఇట్లు కాల యవనుడేతెంచి పురమును। ముట్టడింప వానిమొనలనిల్చి జయముగొనగ మదిని శంకించికృష్ణుండు। కరుణమీర విశ్వకర్మ బిలచి॥

వచ॥ యమునానదీమధ్యంబున నొక నగరు కట్టుమని నియోగించిన నతం

డతిచిత్రంబుగా నొక పట్టణంబు నిర్మించి దానినుండి మధురాపురి లోనికి భూబిలంబు గల్పించిన నామార్గంబున మధురవాసులందరు నందుజేరి యుండి రద్దానికి శ్రీకృష్ణుండు ద్వారకయను నామంబు నిల్పె నదియెట్టిదనిన-

కేదారగౌళ—చతురశ్రగతి.

ద్వారకాపురంబు జన। వారంబులడంబు॥ ద్వార॥
శ్రీరమణీకాపురంబు। చెలువంబుల దాపురంబు॥ ద్వార॥

చ॥ వారణములు వాజులుపలు। తోరణములు పందిరులు
వారణసేయగరాని। బంటులు రణమునగంటులు॥ ద్వార॥

2. వింతవింతతోటలు పలు। విధములైన బాటలు
సంతసంబు గలిగించెడు। చాలయున్నతపుమేడలు

చ॥ సంతలు నగరులునూతులు। దంతినివహములు హయముల
రంతులు పూదీవలచే। నెంతోవింతైయొసగెడు ॥ద్వార॥

వచ॥ ఇట్టి ద్వారకానగరంబు నిర్మించి శ్రీకృష్ణుండొక్కరుండు మధురా నగరంబువెడలి కాలయవనుని కగుపడ నతండదో కృష్ణుండనివెంటం దవిలిన పెనుదవ్వు పరువిడి యొక గిరిగుహాంజొచ్చి యందుం దపో వృత్తినొడలు మరచియున్న ముచికుందుడను మునిండాసి తనచేలం బతనిపైగప్పి తానొందుచో డాగున్న కాలయవనుండు సమీపించి-

గీ॥ తపమొనర్చెడు ముచికుందు దరిసి కృష్ణు। డనుచుకోపించి తన్నినం తనె మునీంద్రు। డక్షియుగ్మంబు దెరచిన యంతలోన। కాలయవ నుండు భస్మమై గలసెభువిని॥

మంజ—అనుచు శుకుండెరిగించిన విని। యాయవనీశుండిటులనియె
వినిపింపుడు ముచికుందు డెవ్వ। డెటుజనియెపిదప నది తెలియ॥

సీ॥ ముచికుందుడెవరన మున్ను యిక్ష్వాకువంశోద్భవు మాంధాతకుద్భ వించె। బలశాలి ధీశాలి ఖలదానవులబారినుండి దేవతలకు యండ గాగ। నిలచిపెక్కేడులా యిలరేడు గాపాడ భూలోకమున వాని పుత్రమిత్రు। లందరుగతియింప హరిహాయు డెరిగింప శోకించియెటు

జనబోతు మోక్షు॥ గీ॥ మాశతో గోరి యీగుహానధికతపము। జేయుచుండె తపోబలమాయె యథము। కాలయువనుని గాల్పగా గడగె నతని। నుతినిగని కృష్ణుడు త్తమ గతినొసంగె॥

వచ॥ ఆవల జరాసంధుడు యవనమ్లేచ్ఛ సైన్యంబువోడురా మథురానగరంబుపై విడసిన రామకృష్ణులు యుక్తిగా నతనిందప్పించుకొన దలంచి నమ్మిన సేవకులంగొని ప్రవర్షణాద్రిపయింజేరిన జరాసంధుడెరిగి వెదకివేసారి గుహామార్గంబుల కాష్ఠంబులంగూర్చి దహింపంజేశి రామకృష్ణాదులందు నశించిరని నిశ్చయించుకొని వెనుదిరిగి చనియె-నీవిధంబున శ్రీకృష్ణుండు శత్రువుల నిర్జించి మధురానగరంబుగ్రసేనునకొసంగి తాను ద్వారకాధీశుడై చెలువందె-నంత—

మంజ—రైవతుడను రాజేంద్రుడు కూతును। రేవతి నాబడు బాలక భావములర బలరాముని పత్నిగ। గావించెను జనులలరక॥

కం॥ ఖగపతి మున్నమృతము। నగభేదిని గెల్చి తెచ్చినటు కృష్ణుడు దా జగతీనాథులు నందరు। దెగిపారగ భీష్మతనయ దెచ్చివరించెక॥

వచ॥ అనియెఱింగింప పరీక్షితుండు విశదీకరించుమన శుకుండిట్లనియె—

సీ॥ ఘన విదర్భాపురమును భీష్మకుండను ధర్మవర్తనుడు వదాన్యుడేలు నతనికి బుత్రులు నైదుగురందులో పెద్దరుక్మి ధర్మవిరహీను డార్యదూషకుడగు నందరకడసారి చెల్లెలురుక్మిణీచెలువ వివిధ విద్యాగుణాలయ పెద్దలబూజించు శ్రీకృష్ణునాధుగా చిత్తమందు

గీ॥ దలచి తల్లడమందు యుక్తవయసునను। యున్నయాబాల పెండిలి నెన్నిభీష్మ। డెరిగి కృష్ణుని వరియించుటెల్ల సంత। సించినంతట రుక్మి వచించునిట్లు॥

భైరవి—చతురశ్ర.

ప॥ గొల్లవానికొకట్టా। పిల్లనిచ్చుటా ॥గొల్ల॥

అ॥ కల్లరీడు వాడుమాయ। కాదు నల్లనివాడు ॥గొల్ల॥

చ॥ చెల్లెలికా। కృష్ణుడుపతిగా। చెల్లదుగా। మీకిటు లుల్లముగా చాలుచాలు తలపకుడిక ॥గొల్ల॥

2 అతిరూపశాలి। యగునీరుక్మిణికి
పతిగాగ శిశుపాలుడే తగువాడు

మి॥ వెతకితిరా। దుష్టుని చెలి। కతికెదరా। ముందగు గతిగనరా।
చాలుచాలు పెద్దవారు ॥గొల్ల॥

మ॥ కులమా గొల్లడు రూపమా నలుపు దాగోష్టింబోవర్ష్వ సదా
లలనాసంఘముతోడ జారతయు చోరత్వంబులున్నావి సొ
మ్ములు బాహాబలమన్నసున్న పశులంబోషించు బృందావనం
బుల నాకృష్ణున కెట్టులిచ్చుటలు పూబోడిక్ మదిందల్పరే॥

వచ॥ అని రుక్మి కృష్ణునధిక్షేపించి రుక్మిణీదేవిని శిశుపాలునకిచ్చుటకే
నిశ్చయించి యతనంబు లాచరించుచున్నంత రుక్మిణి యవ్విధం
బెరింగి——

ముఖారి——రూపకం.

ప॥ ఎటుదోచదే నిం। కేమిసేయుదాన ॥నెటు॥

అ॥ కటకటా శిశుపాలు। గట్టుకొనగజాల ॥నెటు॥

మి॥ కుటిలుండై యగ్రజన్ము। డిటుగావింప దలంచెను
పటుతర వైరము కృష్ణుని। పైదాలిచె నయ్యో నా ॥నెటు॥

2 చిత్తము శ్రీవాసుదేవు। చేరినిలచి నాదినుండి
తత్తర మొదవెను నాకిక। దక్కడనుచు ప్రియనాథుడు ॥నెటు॥

మి॥ యిత్తరినేనేమిజేసి। యేనియునతనిం గూడక
పొత్తు చేదివిభుతోడ। బూనజాల నక్కటకట ॥యెటు॥

వచ॥ యివ్విధంబంతయు శ్రీకృష్ణున కెరుంగజేయ దలపూని రుక్మిణీదేవి
యగ్నిద్యోతనుడను విప్రుంబిలిపించి యర్ఘ్యపాద్యాదులంబూజించి.

మంజ——భూసురవర నీకిదె మ్రొక్కెద నను। బ్రోచు కర్తవని జోకగ
యాసరసీజాక్షుడు శ్రీకృష్ణుని। యావాసంబును వీకగ॥

వచ॥ అని శ్రీకృష్ణపరమాత్మతో సమయంబెరింగి విన్నెరింగించుకొని——

సీ॥ భువనపావనమైన ముద్దుపదంబుల పెక్కుసారులుభక్తి మ్రొక్కితను
ము। దర్శనీయంబగు తవదివ్యరూపంబు కనులజూడగ నాసగంటి

ననుము । త్రికరణశుద్ధిగా దేవదేవుడవీవెయని పెక్కుసారులు యాడి
తనుము । తలిదండ్రులేనన్ను తవదేవిగావింతురని కాలముంబుచ్చ
జనియె ననుము గీ॥ అన్నయగు రుక్మిచేదిశ రావనీను । నాధుగా
జేయ నెంచియున్నాడునేడు । గావనీ కెరిగింపగా గంటిననుము । దిక్కు
నీవనివమ్మితి దేవయనుము॥

మంజ—మూడుదినంబులుయుండె వివాహము। మూర్ఖశిశుపాలుతోడన్
కూడదీవు రాకుండిన ప్రాణముకున్ వెగుటయె నిజమిూడన్॥

గీ॥ అనిమొరింగించి తోడి తెమ్మనిఘన వి । భూషణాంబరములనిచ్చి భూమి
సురుని। బంపిరుక్మిణి కృష్ణుడేభంగిదలచు। నో కొ యనిమది తలపోసి
యున్మలించె॥

వచ॥ అంత నయ్యగ్నిద్యోతనుండు కతిపయదినప్రయాణంబుల విదర్భ
గదలి ఘోరాటవిందాటి యమునానదిండాసి కృత స్నానాది
కర్మడై బల్లకట్టడం బూతగాగడచి ద్వారకానగర ప్రవేశమాచ
రించి శ్రీకృష్ణభవనాంతరంబుచేరిన శ్రీకృష్ణుండెదురేగి తోడి తెచ్చి
యర్ఘ్యపాద్యాది విధులపూజించిన—

కళ్యాణి—రూపకం.

ప॥ ధన్యాత్ములలోనకడు । ధన్యాత్ముండైతి కృష్ణ ॥ధన్యా॥
అ॥ మాన్యంబయ్యెనుదేహం । బమలచరిత భక్తిభరిత ॥ధన్యా॥
మి॥ కన్యారత్నమె కర్తుక । కడుబాళిం బంపెమిూకు
నన్యోన్యమును కూర్చ । దూతనై వచ్చితి మదిమెచ్చితి ॥ధన్యా॥
2 ఏరినను బోలునట్టి। వారుపుడమిలోన కృష్ణ
నారాయణునకు లక్ష్మికి । నడుమ రాయబారినైతి
మి॥ ఘోరాఘంబులుడుల్లెను । నారదనుత నినుగనుగొన
నారుక్మిణి చెప్పుమాట। నానోటన యాలింతువె ॥ధన్యా॥
మ॥ ధరణీభారవిదూర నీపయిని చిత్తంబర్మిలిం డాసె నా
వరుడీవంచుదలంచి నీమృదుపదాబ్జాతంబులం గొల్చుచున్
తరికై వేచిన నన్మదగ్రజుడు చైద్యాధీశుకున్నిచ్చి పెర
ళిలిగావింపగబూనె వచ్చిననను బాళింగై కొనం జూడరే॥

వచ॥ మెల్లియే వివాహముహూర్తంబు గాన—

గీ॥ లగ్నముకుముందు గౌరియాలయములోని। కెలమిగొంపోయి పూజ గావింపజేసి। దీసికొనివచ్చువేళకుం దెగువజేశి। నన్నుగొంపోదు వీ వని నమ్మియుంటి॥

వచ॥ అనియామె యెరిగించినది—

మంజ—అనియగ్నిద్యోతను డెరిగించిన। యాలకించి కృష్ణుండు
మనమున సంతసమూరగ నాతని। కనియెనీగతి వినుండు॥

2 అవతూరి సోయగము గుణంబుల। నాలకించి తీవరకు
భావమామెపై జిక్కవచ్చెదను। పరిణయ కాలంబునకు॥

సీ॥ అనితరసామాన్యమై వింతగొల్పు నీయాననంబుకు ముద్దులంటినను
చిన్ననాటనుగోలె యున్నగినీయెడ బాళి యెత్తిరి నెడబాయనను
ననునమ్మియుండినవరులకు యేవేళనైన కష్టసుఖంబు లంటవనుము
రుక్మిపోద్బలముచే దోహి చేదీశుండు నీకరంబుచుబట్ట నేరడనుము

గీ॥ లగ్నకాలంబునకు నేనురాకపోను। నిన్నుగొనిపోకపోను నీయున్న గర్వ। భంగమొనరింపకనుపోను భావమందు। దిగులుడిగి ధైర్యము వహింపు తెరవమిన్న॥

వచ॥ అని యెరిగించి కర్పూరవిడియు వస్త్రమాల్యాదులం బూజించి షడ్రసోపేతంబుగా సాదంబిడి యానాటికి నిల్పుకొని మరుదినంబు ప్రదోషకాలంబున దారకుండు బూన్చి తెచ్చినయరదంబుపై శ్రీకృష్ణ పరమాత్మ యగ్నిద్యోతనునితో నధివసించి ద్వారక వెడలి విదర్భ సమీపించి యొకపూవనంబునందవిడిసి ముందు విప్రవరుని రుక్మిణీ దేవికడకంపె—

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ.

16. సత్యావివాహము.

—:0:—

గీ॥ వినుము శ్రీరుక్మిణీదేవి పెండిలికయి। పురమురుక్మి యలంకారముంబొనర్చె। పలువిధంబుల వాద్యసంపదలు జెలగ। దరలివచ్చెను శిశుపాల ధరణి ధవుడు॥

మంజ—రుక్మివారి శౌను రేగి తెచ్చిదన। పోగ్రిలని ల్వ విడిపింటఁ
రుక్మిణి పెండ్లికొమార్తెయయ్యె హరి। రో(వజూచు గడకంటఁ॥

వచ॥ అంత నగ్నిద్యోతనుండరుదెంచి—

హంసనంధ్యోడి—త్రిశ్రగతి.

ప॥ అమ్మ యెట్టి పున్నము నీ। వాచరించితో ॥అ॥

అ॥ యిమ్మహి నీవంటిభాగ్య। మెవరికున్నదమ్మా కొమ్మ ॥అమ్మ॥

2 మారజనకు ప్రేమంబును। చూరగొంటివే
కోరికలర వానిజతం। గూడనుంటివే ॥అమ్మ॥

3 అతనికీడునీవె నీ। కాతడేతగునే
కుతుకంబరయె నాకు మీాదం। పతులజూచినా ॥అమ్మ॥

మ॥ చనుదెంచెఁ భవదీయనాధుడిట కీచందంబు దామెచ్చె పూ
షనిలో నిల్చెను నన్నుబంపె నెరిగింపఁ నీకిట్టుల్ శూరతం
గానిపోవఁ వెరపేది నిల్వుమని మాన్యుండై ధరాదేవు డే
గిన నారుక్మిణి సంతసించె నతిభక్తిఁ గొల్చె కాత్యాయనిఁ॥

గీ॥ అంతలగ్నము దరికొన నందరధిక। కుతుకమున పెండ్లి పందిటఁ
గూరుచుండి। యంబికాదేవి పూజకైయంపి రెంద। రో చెలులుసేవ
కులతోడ రుక్మిణినటు॥

వచ॥ గౌరీయాలయంబునం బురోహితోక్త మంత్రంబులందేవి నర్చించి
అంజలిబద్ధురాలై—

కళ్యాణి—రూపకం.

ప॥ నీవేనాయిలవేల్పవు। నిఖలలోకమాతా ...ఆ... ॥నీవే॥

అ॥ దేవకార్య నిర్వాహకి। దితిజహారిణి పతితపావని ॥నీవే॥

మి॥ భావజహరు ప్రియకాంతా। పండిత పామరవంద్యా
బోధ్రుము నన్నేశ్యామల। భువనమాత పరమపూత ॥నీవే॥

2 శూలధారిణీ ప్రకృతి। శూలిరాణి న్యాల్లేఖని
బాలత్రిపుర సుందరీ। బ్రహ్మరూపిణి లోకేశ్వరి గో

మి॥ పాలకృష్ణపోషిణీఖల। పాపదనుజ నాశినీ
లీలావన ఖేలిని మాం। పాలయ కరుణాళినీ ॥నీవే॥

వచ॥ యిట్లు ప్రార్థించి బయలువెడలి ముందు నందమునను పొంగి వింత వింత దుస్తులచే సింగారించబడి యిరువైపుల నగారాలు బిగించి పై నధిష్ఠించి మేళవించువాని యిష్టంబెరింగి వర్తించు హయంబులును- ఆవెనుక రజకుల పాలకీముందు బొంగులవలె నతిదీర్ఘంబులగు తమ మెడల నమితదూరంబుగాజాపి తిలకించువారి నెక్కిరించుచు నడచు బేగిరావులపై స్థిమితంబుగా గూర్చుండి నౌబోతును ధ్వనించు పరి చారకులును, ఆపిదప తూతూబాకా, సన్నాయి, పీరణము, మురజాది మంగళవాద్యంబులును, ఆవెనుకచూపరుల మనంబులు చూరగొనునట్లు యభినయంబు గావించుచు భరత శాస్త్ర ప్రకారంబుగా శృతియుక్తంబుగా పాడియాడు వేశ్యలును, ఆతరువాత విలువదుస్తుల సింగారించబడి పిల్లకొండవలెనడతెంచు మదకరీంద్రముపై నధివసించి వీధులవెంట వివాహ వేదిక కడకువచ్చు రుక్మిణీదేవిని శ్రీకృష్ణుండో డిసిపట్టియెత్తి తనయరదంబునం జేర్చుకొని పోవుచుండ—

గీ॥ పెండ్లివారికి చారులీవిధి నెరుంగ। జేయశిశుపాల రుక్మియ శేషసైన్య। యుతముగా వేగపరచి తారొక్కమొగిని। హరిరథముజూసి భల్లముల్ పరపిరంత॥

మంజ—కృష్ణుడంతతనని శితమార్గణము। లేసి వానిదునుమాడక కృష్ణునిపై నరిసైన్యంబంతయు। గేరుచు గ్రమ్మగ జూడక॥

2 అందరకన్నివిధంబుల శరముల। నాతండు తలంకకను చిందరవందర గావించినగని। శిశుపాలుడు యనునికను॥

గీ॥ చోరతనమున మేనత్తసుతునిదార। నపహరింతువె నీచుడా తిరిపయు సిగ్గు। లేదె నినుయుంతకాలయం బీదినంబె। జేర్చి శత్రు నిశ్శేషంబు జేయువాడ॥

వచ॥ అనిషేరలుక రణంబునకుం దొడరినంతలో బలరాముడు లఘుదెంచి కృష్ణునకు బాసటయైనిల్చి దురంబున శిశుపాలుం బరాజితుజేసి జరాసంధుని నిరాయుధుంజేసి పుచ్చి దుర్యోధనుని నిర్వీర్యుం గావించి కర్ణుని దుర్ణయుంబడచి పెక్కురురాజుల నుక్కడంచిన రుక్మి శ్రీకృష్ణునిపై జూసి—

కామవర్ధని—చతురశ్రగతి.

ప॥ గొల్లడా। యెంతపనికి దలపడితివి ॥గొ॥

అ॥ నా చెల్లెలినిటులపహరింప। చెల్లునా నిన్నదివల్లునా ॥గొల్ల॥

2 నిలువరా। ఘోరసమర ముఖమునను గెలువరా
తలనిలువదు నాచేతిలో। తాల్చుడ గూలుదు నిజముగ ॥గొల్ల॥

మ॥ అనిరౌద్రంబున విల్లునెక్కిడి మహాస్త్రాళిన్ పయింగప్ప నా
తని నొక్కమ్మున చాపనిర్గత కరుణ్ దాజేసి పైపాసి యి
ట్లను శ్రీకృష్ణుడు బావ నీకుదగు మర్యాద న్నిడంబోలదే
యని యారుక్మి శిరోజముల్ పయిని మీసాదుల్ విడందీసినన్॥

వచ॥ సిగ్గంది తలవంచిన రుక్మిణి యిట్లనియె—

మంజ—తగునె యిట్లుగావింపగ నగ। ధర మీబోంట్లకటన్నన్
వగవకు బావమరందిగాన యిటు। పరిహాసించితి నటన్నన్॥

గీ॥ రోసపడనేల నీతల మీసములను। చక్కపరచెను మంగలిశౌరిగాగ।
యేరికబ్బును నీవంటి కీరితియని। అన్ననూరార్చి రుక్మిణియంపెపురికి॥

వచ॥ అంత శ్రీరుక్మిణీ కృష్ణులు ద్వారావతికరిగి జగన్మోహనంబుగా
వివాహంబైన యావల కొన్ని దినంబులకు శ్రీరుక్మిణీగర్భంబున నొక
యర్భకుం డుదయించె. శ్రీకృష్ణుండు జాతకర్మాదికంబు లాచరించి
ప్రద్యుమ్నుండను నామంబిడి పెనుచుచుండె నొకనాడు—

మంజ—శంబరుడను దనుజేశుడొకడు యీ। జాడనెరిగి మదిలోనన్
డంబముతో తనవైరియగునని। టక్కరి మాయావిధినన్॥

గీ॥ నిదురబోయెడు ప్రద్యుమ్ను నెత్తి పిన్న। నాట జలధిని బడవైచినన్
జలచర। మత్స్యమొక్కటి బాలునిం బట్టిమ్రింగె। నెంతచిత్రమొ
గనుగొనుం డీశుమాయ॥

వచ॥ అంత జాలరులు వలందగుల్కొను మత్స్యంబులం గొన్నింటి నా శం
బరాసురునకు కానుకగానిడ నతండు వానిచపనార్థము మహానసగృ
హంబునకంపె నందు వానిపరిచారికయగు రతీదేవి యామత్స్యగర్భ
స్థబాలునిం గాంచి నిజనాథుండుగా మున్ను నారదునివలన భవిష్య

డిప్పవృత్తాంతం బాలించిన కతంబున నెఱింగి శంబరునికడకరిగి బాలునిం జూపి యిట్లనియె—

మ॥ ధనుజాధీశ్వర మత్స్యగర్భజని యీతం డేను పుత్రార్థి న
ట్టన గాంక్షించితి స్వీకరింప కృపతో డెం నాకునీ బాలునిం
గొను నాజ్ఞందయచేయుడంచనగ నాసూ రాత్ముడట్లై సుతుం
గని పోషించుమటంచు బల్కె తనపాణింబూకున్నసంచెంచకఁ॥

గీ॥ అట్లు రతిపోషణతవృద్ధి నంది రుక్మి। ణీసుతుడు ప్రాప్తయవ్వనుండై
సురుచిర। రూపుడైనంత రతివాని మోహలనిలచి। అంజలి ఘటించి
యిట్లనె నధిపవినుము॥

కీరవాణి—రూపకం.

ప॥ సుందరాకార ధీర। చూడుమునను ప్రేమమీర ॥సుంద॥

అ॥ కందర్పా సురతసుఖము। నందేల్పుము కోరితిరా ॥సుంద॥

2 నిన్నె నాధునిగ గోరి। యున్నదాన నాసమీర
వన్నెకాడ కౌగిలొసగి। పాలింపర తాళజాల ॥సుంద॥

3 తలపకు వేరొండుగతిని। దరియుము ననుమారరతిని
నిలిపితి నీకొరకు ప్రాణా। నిలము సదయహృదయమార ॥సుం॥

సీ॥ శంకింపవలవదో జగదేక సుందర వినుమీవు పూర్వము విష్ణుతనయు
డవుమన్మథుండవు భవదీయదారను రతియనుదాన భైరవుని కంటి
మంటచేనీవు భస్మమ్మయి నేగోరు వరమున శ్రీకృష్ణు పట్టివగుచు
జనియించితివి నినుశత్రుభీతిని శంబరాసురు డంబుధి వేసినంత

గీ॥ మత్స్యమొందుమ్రింగె మరిదానిజాలరుల్। దెచ్చిశంబరునకు యిచ్చి
నంత। దాసిగతిని యున్నదాననొటదిగని। వండుమనుచు నాకుబంపె
వాడు॥

వచ॥ మున్ను నారదుని కతంబున నిది యిట్లగునని యెఱింగియున్న కతన వానియాన నిన్ను బెంచితి. నని యెఱింగించిన ప్రద్యుమ్నుండువిని—

మంజ—మగువా శంబర దానవునిపుడే। మ్రిందింపెద గనుగొనుము
తగుననిదోచిన పిమ్మట నీయెద। తవులు కోర్కెయగు నిజము॥

గీ॥ అనుచు ప్రద్యుమ్ను డాశంబరాసురు జము। నాలయంబునకంపి ప్రి
యాంగనగొను। మనుచు నరిగించు నారదు మనవిపైని। కుతుక
మున నారతీసతిఁ గూడెరతిని॥

వచ॥ అంత రతిప్రద్యుమ్నులు ద్వారకా నగరంబుచేరి సుతవియోగం
బున వాడియున్నరుక్మిణీకృష్ణులకు నమస్కరించి రంత కొన్నాళ్ళకు
సత్రాజిత్తను నృపాలుండు కృష్ణుదర్శనార్థమై యరుదెంచినకృష్ణుండు.

మంజ—— అనఘ నీగళమునందలరెడు నా। మాకాంతివంతమగుచు
ఘనమణి నిత్తువె దానికైనవెల। గనగనావల్ల గొనుచు

గీ॥ అనగ నాతడనియె నాదిత్యువలన నా। కిదిశ్యమంతకాఖ్య నెసగు
మణి ల। భించె దినమునూరు యంచితభారువు। లనుసువర్ణమిచ్చు
నయ్యవింకెు॥

వచ॥ యొసంగజాలనని సత్రాజిత్తుడరిగె. నామరుదినంబు నతనితమ్ముం
డగుప్రసేనుండామణిని ధరించి హయంబెక్కి వేటకరిగిన మణికాంతిని
జూచి యొకమృగపతి మాంస ఖండంబుగా దలంచి హయప్రసేనుల
జంపి దానిం దననోట గరచుకొని పోవుచుండ భల్లూకాధి పతి
యగు జాంబవంతుండెదిరి దానింజంపి యామణిం గ్రహించికొని,
గిరిగుహయందు తాను బెంచుచున్న బాలికామణిడోలికామధ్యంబున
వ్రేలాడంజేశిన——

మంజ——అంతట సత్రాజిత్తు తమ్ముగనకు। నై పెద్దతడవు పరికించి
అంతుగానమిఁ చింతిలి యీగతి। యనియె నాత్మశోధించి॥

పూరికళ్యాణి——ఖండగతి.

ప॥ ఎంతపని గావించె। నేమిసేయుదు కృష్ణు ॥యెంత॥

అ॥ డింతమోసమొనర్చు। టెరుగనైతినిమదిని ॥యెంత॥

2 నను గోరినంత నెమణి। తనకీయ కుంటినని
ఘనుడైన నాతమ్ముని। గని జంపి మణిగొనియె ॥నెంత॥

3 అకటకట మణిపోయె। ననుజన్ముడాపోయె
యిక నేమి గావింతు। నెట్టువాని నిర్జింతు ॥నెంత॥

గీ॥ అను వచనములు కృష్ణుండు నాలకించి। నిందసైరింపజాలక చెందము
ధృతి। బాయనీయక నొంటిగా వనులవెంట। నడచెనచ్చటను ప్రసేను గడగి వెనుక॥

మంజ॥ చనిచనియొకచో గాంచెతునుకలయి। చచ్చిపడియున్న హయమును
గనియెదాని చెంగటనె ప్రసేనుని। కాయమును గొనె విస్మయమును

2 అటసింహపదంబుల గుర్తుల। నరసివాని గతిజనియెను
అటుపడిచచ్చిన మృగపతి గనుగొని। యకటాయేమిది యనియెను॥

గీ॥ అవల భల్లూక పదరేఖలరసి వాని। పట్టి చని చని యొకపెను పర్వ
తంపు। గుహాను గని దానిలోచేరి యహహా యనుచు। మెచ్చె మణి
కాంతి గనుగొని మించిదాని॥

వచ॥ కేలం గ్రహించిన జాంబవత్కుమారి విలపింప నా జాంబవంతుం
డరుదెంచి కృష్ణునింగాంచి——

శా॥ ఔరా యెవ్వడ వీవు నా మణిని నాహ్లాదంబుగా గొంచు వే
బారగ జూచెదు చండ విక్రముడ నా బాహాబలంబించుకగ
ఘోరాజింగని జీవమున్న చనుమీ కూరాత్మ యంచంత పై
జేరన్నిద్దర కబ్బె పోరు ఘనమై చింతింపగా రాకొగిగ॥

గీ॥ అట్లు పెనగుచుండ నా జాంబవంతుని। బలము తగ్గుటను కృపామ
యాత్మ। నీవె రామమూర్తి వెనుగక పోరాడి। తిని క్షమింపు మ్రొ
క్కి తనియె హరికి॥

మోహన——ఆది.

ప॥ గిరి ధర నీ మృదు పదముల నమ్మితి ॥ గిరి ॥

అ॥ కరుణాకర భక్త సంకట హర ॥ గిరి ॥

1. నీ, కరుణ జూపినను భవ నీ, రధి దాటింపు మునీ, శ్వర వందిత
రజ నీ, చరనాశనుడవని ॥ గిరి ॥

2. వాదా, యింకనైన నీదయ రాదా। నీపాద భక్తుడను గాదా,
శరణన్న బ్రోచుటెది, లేదా, యిటులుంట నీకు మర్యాదా, భక్తా
ర్తిబాపచేగాదా, శ్రీశ్రీదా, ॥ గిరి॥

కం॥ అనివార్యింబచియునాతఁడు। తనయను శ్రీకృష్ణుకొసగితన్మయభంగిన్
జనెతపమొనర్ప కృష్ణుఁడు। తననగరముచేరి బలికె తల్లికి నిట్టుల్॥

మంజ॥ అమ్మ యీకోడలిం జూడుము దయ నీ। ననుచు నప్పగించెన్
రమ్మని సత్రాజిన్నృపాలుని। రయమున బిల్వగ బంచెన్॥

వచ॥ సత్రాజిత్తరుదెంచిన కృష్ణుండు యుదంతంబంతయు సభాముఖం
బున వెలువరించి—

తోడి—చతురశ్రగతి.

ప॥ ధన్యుడనైతిని, సత్రాజిన్నృప ॥ధన్య॥

అ॥ మాన్యుడవిడునిందం। బాసితీ నాటికి ॥ధన్య॥

2 నీమణికై కొనిపేర్మిమముతోజరు। నామదినూరట నంసునుయికపై॥ధ॥

3 నిందబొందుకన్న, నిలరేడావిను।బొందినివిడచుటే,ముఖ్యసుఖంబగు॥ధ॥

చ॥ అని మణిమెప్పగించిన మహామహు డీవని నీచబుద్ధినై
గనుగొనలేక నిట్టులాడి గట్టితిపాపము నిందబూన్చి నీ
మనమున దీనినెంచక కుమారిని సత్యను పెండ్లియాడి మ
త్తనువును వంశమున్ భువిని ధన్యమొనర్పుము నందనందనా॥

వచ॥ మణింగొని సత్యనిచ్చి వివాహమొనర్చె.

మంజ॥ పాండవేయులను జూడ నడవికై। పుండరీకాక్షుడరిగీ
ఖాండవంబు దహియింపజేసె నా। గాండివిదోడుగబరగీ॥

సీ॥ ధవునిగామదిగోరి తపమొనరించు సాధ్వియగుకాళిందిని పెండ్లియయ్యె
మేనయత్తతనూజ మిత్రవిందనుకూర్మి తోడుతవరియించి తోడితెచ్చె
కోసలాత్మజ నేడుగోవృషభంబుల నిర్జించి పెండిలి నెమ్మియాడె
నందునిచెల్లెలినందన భద్రయున్ కువలయాక్షిని గవకూడియుండె

గీ॥ నలస్వయంవరమున రాజులందరను జ। యించి మద్రభూమీశ్వరు
నిల్లుచేరి। లక్షణవరించె నిట్లు భార్యలనుగూడి। శుభము లందెను
కృష్ణుండు శూరవర్య॥

కం॥ నరకాసురుడను దనుజుడు। సురలోకం బొడిచిప్పై నిసురమాతచెవిన్
మెరుగారు కుండలంబులు। దెరలించిన కృష్ణుకడకు దేవేంద్రుడుల్॥

వచ॥ యరుదెంచి మురనరకాసురుల కెరంగెరింగించి చనిన కృష్ణుండు రణముఖుండై చననుండ సత్యభామ యిట్లనియె—

నాదనామక్రియ—రూపకం.

ప॥ చిత్తగించు మానునవి। శ్రీవితేశ్వరా కృష్ణా ॥చిత్త॥

అ॥ యిత్తరి నాదౌకకోరిక। రిత్తజేయక దీర్పుడు దయ ॥చిత్త॥

2 మీరొనర్చు కదనముగను। కోరిక పెద్దయు గలదు బోరెద పనిగల్గునెడల। పొందు నన్నుగొని యటకు ॥ చిత్త ॥

3 నరకుం డతిమూర్ఖుండని। సురలెల్లరు బల్కిరిగద తరి యబ్బిన చూపెదము। దర్పము మీకండగాగ ॥ చిత్త ॥

గీ॥ అనుచు గోరిన సత్యను హరివలదని। చెప్పి కోపంబు నందుటచేతరమ్ము టంచు గరుడుని పైనెక్కి యతిరయమున । నరకుని పురంబుజేరి భీకర శరముల ॥

వచ॥ సింహ ద్వారంబు గూల్చి కోటబగిల్చిన నరకాసురుని తమ్ముడగు మురాసురుడు వాని నందనులగు దాముండు, నంతరిక్షుండు, శ్రవణుండు, విభావసుండు, వసుండు, నభస్వంతుండు, నరుణుండు ననునేడ్వురు యోధులును రణంబున కాయితంబై వచ్చిన—

మంజ॥ రణ రంగంబున కృష్ణుడు మురసుతు। లను నేడ్వుర శరమొకటన్ అణగార్చెను మురు వేరొక్కమ్మున। అంత నరకుండు వనటన్ ॥

2 గని కదనమ్మున శతమార్గణములు। గాడినంత కృష్ణుండు దునిమె వాని మధ్యమ్మునసే పలు। ఘన నారాచంబులజుండు॥

గీ॥ అపుడు కృష్ణుండు సత్య బలాధికత గ। నంగ దలపూని నరకు రణాంగణమున। శరము దవిలిన మూర్ఛిల్లి యొఱిగినట్లు। గరుడు మూపున చల్లగా నొరిగెనంత ॥

మంజ॥ సత్యభామ విలుబూని నిలచి పలు। శస్త్రాస్త్రంబులు విసరన్ అత్యాశ్చర్యముతో నరకుండను। యతివా మెచ్చితి నినుదనరన్॥

కేదారగౌళ— త్రిశ్రగతి.

ప॥ భళిర యెంత గట్టిదానవె। బాలకృష్ణునకు దగవే ॥ భళి॥

అ॥ విలు బూనుట శరమేయుట। వీర పురుష లక్షణముగదె ॥ భళి ॥

2 భుజబలం బింతయొప్ప । పురుషునిగా జేయుమండ
నజుడిటు చెలువగి జేసెను । నతని నేమనగ వలయు ॥భళి॥

మ॥ అను నంతన్నరిలేచి సత్య నెదలో హర్షించి విల్లంది భీ
షణ నారాచము బట్టి నారికిని దా సంధించి పైలాగి పై
చిన ఘోరంబగు శబ్దయుక్తముగ రక్షేశుని శిరంబుని భువిన్
దునిమెన్ దేవతలెల్ల పుష్పములు చే తో మోదులై రాల్పగన్॥

వచ॥ అంత శ్రీకృష్ణుండు సత్యాయుతంబుగా ద్వారకం జేరి సుఖంబుండె.

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

17. ఉషా పరిణయము.

—:o:—

వచ॥ అవధరింపుము రుక్మిణీదేవి, ప్రద్యుమ్న, చారుదేష్ణ, సుదేష్ణ, చారుదేవ, సుచారువు, చారుగుప్త, భద్రచారు, చారుభద్రుండు, విచారువునను కుమారులం గనియె. నట్లే, సత్యభామా, జాంబవతీ, నాగ్నజిత్తి, కాళింది, లక్షణ, మిత్రవింద, భద్రలును కుమారులం గనిరి. రుక్మిణీ కుమారులలో ప్రద్యుమ్నుండు మేనమామపుత్రి యగు రుక్మవతినిన్వరించి వివాహంబాడె నన పరీక్షిత్తిట్లనియె—

మంజ॥ మునివర కృష్ణ కృతావమానమును । పొంది యెట్లు సుతనిచ్చెన్
మనమున గడుసందియము గల్గె దీనిని । మానుపదగు నిచ్చన్॥

వచ॥ శుకుండిట్లనియె—

గీ॥ రుక్మిసుతను రాజలోకంబు నిర్జించి । తెచ్చి పెండ్లియాడె విచ్చలవిడి
రణములోననిల్చు ప్రద్యుమ్ను నోడించు । బలుడు ముజ్జగాళి గలడె చూడ॥

వచ॥ అంత నారుక్మవతీ ప్రద్యుమ్నుల కనిరుద్ధుండను కుమారుం డుద యించె. నతండు రుక్మిమనుమరాలగు రుక్మకాంతిని పరిణయంబయ్యె. నావివాహానంతరము రుక్మి బలరామునితో జూదంబాడి యోడి గెల్చితినని బింకంబులు పల్కిన బలరాముండు వానిని వాని సహ చరులం బట్టి పరేతాలయంబున కనిచె. నాపల—

కం॥ బలిచక్రవర్తికిని తన। యులు నూర్వురు దానవెద్ద యుజ్వలబాహా
బలకలితుడు బాణాసురు। డెలమిమహేశ్వరునిభక్తు డింగితుడరయన్॥

మంజ॥ ఆబాణాసురు డీశ్వరుకై తప। మత్యుగ్రంబుగ సల్పన్
ఆభూతేశుడు ప్రత్యక్షుండై। యడిగెనే వరమిదెల్పన్॥

ఆనందభైరవి—ఆదితాళం.

ప॥ జయమహాదేవ శంకర నిను। మదిన్ గొల్చెదనురా ॥జయ॥

అ॥ దయాభరణ నుత। దాసకరుణ ధృత
భయంబుడిపి నను। పాలింపుమురా ॥జయ॥

2 హరా, నాకు దయ వరా, లోసగెదవ పరా, కేలగిరి
ధరా, వినుము మదిదెల్పుదురా, గిరీంద్ర తనయా కుమారులతో
నీ వరుదెంచియు నా ద్వారము గాయుము ॥జయ॥

మ॥ అని ప్రార్థించిన వల్లెయంచు భవుడా యర్ధాంగినిన్ పుత్రినిన్
గొని బాణాసురునిల్లుచేరి సతులం గొంచుండె నారక్కసుం
డును వేబాహుల తీటదీరుటకు ముల్లోకంబులం గెల్చె నా
తకిం గూరిమి పుత్రియొక్కతె యుషాతన్వంగియుండెన్ న్నపా॥

జంఝూటి—త్రిశ్రగతి.

ప॥ ఆయింతి, పూవిల్తు। చేబంతి, పూర్వదిగ్భదంతి, వర్ణింపతరమా

అ॥ కాయజు చేతికటారి। గాదె యామెరుగు మిటారి ॥ఆయిం॥

2 కన్నూలారాలేడి యన్నూనుదిగదొక్కుచున్నా వి కెంపులీనుమోవి
ముక్కు, నెన్నగా సంపగి రీవి। నాభి, యన్నను సరినడబావి.
కురులు, దన్నుతమంబును। సున్న, నడుము భళిర ॥ఆయిం॥

వచ॥ యిట్టి సురూపయగు నుషాకాంతకు యవ్వనంబు పొడసూపినతరి
నొకరేయి పూలపాన్పున శయనించి నిమరించుచుండ—

మ॥ కలలో నొక్క మనోహరాంగు డెలమిన్ గావించి ముద్దాడి క్రీ
డల దేలించిన యట్లుగాగ నది వీక్షన్ దెల్వినింగాంచి పూ
వుల బాణుండిడు వేదనాభరమునన్ పొల్పేది యుండంగ న
జ్జలజాక్షింగని చిత్రరేఖయను ప్రజ్ఞాశాలి దానిట్లనున్॥

గీ॥ ప్రియ వయస్యను నాకు చెప్పిన ఫలమ్ము। గలదు గద యేల
యిట్టింట గల తెరంగు। తెల్ల మొనరింపు మేదేని తీర్చి నీకు। చిత్త
శాంతిని గావింతు నిత్తరినన॥

పున్నాగవరాళి—త్రిపుట.

ప॥ కలగంటి కలగంటినే। ఓ సఖినేను ॥కల॥

అ॥ కలగంటి నోకజాణ। కాదు నాప్రక్కకు
కిలకిల నవ్వుచుక। కలికీ యేతెంచినట్లు ॥ కల ॥

2 నునుసిగ్గున నేను। కనియు కననియట్లు
ననవిల్తు డమ్ములు। నాపై విసరినట్లు
వనితా రమ్మని కేలు। బట్టి లాగినట్లు
జనునె సిగ్గని కౌగి। టను దార్చినట్టులు ॥ కల ॥

3 ప్రక్కను చేరియు। చెక్కిలి నొక్కినట్లు
చక్కగ రతికేళి ॥ సుక్కజేసినట్లు
మక్కువ దీరిన। మరలి పోనున్నట్లు
దక్కితి వని నేను! తను నిల్పినట్టులు ॥ కల ॥

చ॥ వనితరో నన్ను కౌగిట కృపామతి జేర్చి సుఖంపజేసి నా
మనము హరించినట్టి సుకుమారుడె నాథుడుగా దలంచి వా
ని నిలయు వర్తనంబులెటు నేనెఱుగంగలదాన సేవ జే
యను నెటులభ్యమౌననుచు నాత్మను వందురు చుంటి నీగతిక॥

వచ॥ అనిమొరింగించి నిడూర్పుపుచ్చిన యుషా కుమారినిగని కుంభాండు
నందనయగు చిత్రరేఖ యిట్లనియె—

మంజ॥ కలలోపల గనినట్టి వానిపై। వలపు నిలుపదగునే
చెలి యాతండెవ్వరై నది మనకుం। దెలియగాను వశమగునే॥

కం॥ అన వినియుష సఖియిట్లను। వనితాకలలోన నన్ను వరియించిన యా
మనసిజ సుందరు దక్కడు। మనమున దలపోయ చూడమాటలికేలా॥

మంజ॥ కలలో దోచినపురుషుం డిలపై। గలిగిన పెండిలియగాను
కలుగనిచో మరణంబె పొసగు నా। కైన నిశ్చయమువినుము॥

2 అని విచారమును వెలిబుచ్చిన యా। యతివనుగని కాంతా
విను ముల్లోకంబుల యువకుల। విధము చిత్రింతు నంతా॥
3 నీకలలో నిను వరియించిన ప్రియు। నీవు గనుగొని వచింపన్
యేకడ నుండిన దెచ్చి నీకిడెద। నేనిటు రజ్జులు వచింపన్॥
గీ॥ అని యెరింగించి చిత్రవిద్యా నిపుణత। గల్గినది యాట సకల భూ
కాంతుల సుర। తనయులను నాగయువకుల దగుగతి లిఖ। యించి
గొనివచ్చి యుషకు చూపించె నిట్లు॥
మం॥ అతుల వివిధ సంగీత పాటకులు। నాగంధర్వులు వీరల్
సతత యవ్వనులు సిద్ధసాధ్యులు। చారణులన గను వీరల్
2 విమల సౌందర్య సంపదల దేలుమను। ద్వీరయక్షు లివ్వారల్
అమల కళావిభవాస్పదులగు కా। మాకారులు నగు వీరల్
*ఉ॥ మాళవ కొంకణ ద్రవిళమత్స్య పుళింద కళింగ భోజ నే
పాళవి పాండ్యదేశకురు బర్బర సింధు యుగంధ రాంధ్రబం
గాళ కరూశ కొంకణ త్రిగర్త సుదేష్ణ మరాటలాట పాం
చాల నిషాద ఘూర్జరక సాళ్వమహీశులు వీరె కోమలీ॥
కేదారగౌళ — చతురశ్రగతి.
ప॥ ఇతని జూడుమా। సతీ॥ యిత ॥
అ॥ చతురుండతి బలుడు జరా। సంధుడు మాగధ తనయుం ॥డిత॥
2 సకల ధరాతల నాయక। సన్నుతుండు భూరిబలుడు
అకలంకుడగు భీష్మకు। నాత్మజుండు రుక్మినాము ॥డిత॥
3 సుగుణంబుల నెలవని బుధ। స్తోమమెన్ను బలవంతుడు
భగదత్తుడు నరకుని సుతు। డగణిత సంపన్నుడు విను ॥యిత॥
4 నందక చక్రాబ్జగదా। నందిత హస్తుడు ఆశ్రిత
వందితుండు పౌండ్రకుడను। వాసుదేవ నాముడు వీ ॥డిత॥
కం॥ కనుమిదె ధర్మజభీమా। ర్జునమాద్రేయులను పాండుజనపతిసుతులన్
వినుత పరాక్రమవిక్రమ। ఘనులను దేవాంశజాత కరులన్ సఖియా॥
గీ॥ ధార్తరాష్ట్రుల గాంధారి తనయులను సు। యోధనాదుల నూర్గుర

యుజ్వలబల। విక్రముల సౌఖ్యవంతుల వెలదిమిన్న। యని వచించిన యుషయారకనె నిలచిన॥

భైరవి—రూపకం.

ప॥ వీడే వసుదేవ సుతుడు। వేదవేద్యు డభవుడగను ॥వీడే॥

అ॥ నాడుకంస దనుజు జంపి। నట్టిబలుడు మురహరుడు ॥వీడే॥

మి॥ చూడచిత్రముగ గోవర్ధనగిరి। నాడుకేలనెత్తి గోపకు
లోడకుడంచని గాచిన। యుజ్వల తేజోనిధిచూడుము॥ వీడే॥

2. గోపాలకుడనగ బరగి। పాపాత్ముల శిక్షింపుచు
కోపంబున కాళీయుని। గుండెలదరగా నర్తన

మి॥ మోపికగావించినహరి। యుర్విసాటిలేనిమేటి
చేపట్టిన దేవాదులు। చేరి సేవజేయుసురిక॥ వీడే॥

వచ॥ ఉషాసుందరి యిట్లనియె-

గీ॥ అతివ నాకలదోచిన యతనికితడు। రూప చిహ్నంబులను సాటి-చరా
పడుచు ద। నంబుగల వాడతండు ప్రాయంబు మొగ్గి। నట్టిడీతండు
గాన నాకెట్టులీడు-

చ॥ అనిన యుపాకనుంగొనుము నాతనినందను డంగజుండనగ
ననవిలుతుండనగ బరగు నమ్రతనుండు భుజాబలుండు భీ
ముని మనశంబరాసురుని పోరజయించి వధించినాడు యీ
తని వరియించినన్సఖి యుతంబని వేరుగ జెప్ప నేటికిగ॥

మంజ——అనపటంబు పరికించిచూచి యుష। యనిమెనిట్లుతలయూపి
వినుమీతడు నా విభుడుగాడుకడు। వేసటనందితిచూపి

2. అతనినూగు మీసంబులేడ యీ। యతనుని మీసములేడ
చతురుడైన నగుగాక వరింపగ। జాలమది వానివీడ॥

వచ॥ అన చిరునవ్వునవ్వి చిత్రరేఖ యిట్లనియె.

మ॥ సకలోర్వీతలనాథ సన్నుతుడు శత్రుదుర్వారి బాహాబలా
ధికు డుగ్రాహవకోవిదుండు త్రిజగద్విఖ్యాత చారిత్రకుం
డకలంకోజ్వల దివ్యభూషుడు విదర్భాధీశ్వరుండైన భీ
ష్మకభూపాల కుమార పౌత్రుడితడో మత్తద్విరేఫాలకా॥

వ॥ అని చూపిన సంతసించి యుషాసుందరి,

నాటకురంజి—రూపకం.

ప॥ ఔనుపో్డే నామానస। హరుకుసుందరాంగీ॥ ఔను॥

అ॥ మానము చూరలబుచ్చిన। మాయదొంగనేడుదొరికె॥ ఔను॥

చ॥ యీనవయవ్వనుపొందు। నెపుడుతనివి దీరగందు
మానిని నీదయ నేమంచు। మంచిమేలుచేశితిందు॥ ఔను॥

2 కలలోపల నరుదెంచి। కామంబెదగల్పించి
సొలయగ రతిదేలించి! సూనశరుని బారివైచి

చ॥ తలపగ రానివిధంబున। దానేగిన దొంగవాని
దెలిపితివతి ముదమొదవెను। ధీశాలివి సతులందుము॥ యౌను॥

మ॥ అనియూర్పుల్ నిగుడించు కోమలికనుర్ అయ్యంతియోపాలోయుషా
నను చింతింపవె యింద్రజాలివని యీనాడేగి నాశాంబరిన్
ననవిల్కాని కుమారుదెచ్చి తవసన్మానంబు గైకొంను నీ
తనుగ్రైసేత ముగింపు నంతకని యాతన్వంగి మాయావిధిన్॥

మంజ॥ వినువీధిం జని గాంచె త్రివిష్ట। పవిభవ ద్వారకాపురమ్మున్
కనులకు పండువు జేసెడు రుక్మ। కాంతి దివ్యహర్మ్యమ్మున్॥

గీ॥ అర్ధ రాత్రింబునింటిలోనరిగి రుక్మ। కాంతిపర్యంకమను శయినించి గాఢ
నిద్ర। మునిగియుండిన యనిరుద్ధు గొనిచనె దివి। చిత్రగతి నైంద్ర
జాలి యాచిత్రరేఖ॥

వచ॥ అనిరుద్ధునిం గొనివచ్చి యుషానిలయంబు నన్నిల్పి యామెచేనుత
బహుమతులనంది చిత్రరేఖ చనిన కొండొక తడవున కాచిలుక
వజీనుముద్దారు నందనుండు తెలివింగని తనగృహంబు గామికించుక
విచారించు సమయమ్మున యుషాసుందరి నను సిగ్గున సమీపించిన-

మంజ॥ అతివా యెవ్వతెవీవు నేనుయిట। కరుదెంచితి నేగతి నీ
పతియెవ్వరు యేపురమిది నీవిటు। వచ్చుటేమి సంగతి నీ

వచ॥ అనిన నయ్యా! యిది శోణనగరము నేనీనగరాధీను నేకపుత్రికను
అవివాహితను నీవు నాకలయందు దోచి నన్ను రతింగలసిన కతన
నిన్నే వరించి తెప్పించితిని—

పూరికళ్యాణి—చతురశ్రగతి.

ప॥ కరుణింపుమా। నాజీవితేశ ॥కరు॥

అ॥ వరుడీవెయంచు। మదినమ్మియుంటినిశ్రీ॥కరు॥

2 యొరుల గోరలేదింతకు। పరిణయంబు గాలేదికి
సురతం బొనరించితి కలలో। సుందరాంగ నతిగావను ॥కరు॥

గీ॥ అనుచుప్రార్థించునయ్యుషా యందమునకు। ముగ్ధుడై యనిరుద్ధుండు
ముద్దులాడి। కౌగిటంజిక్కి రతికేళి కలసి మెలసి। సొలసి సొలయించి
యచ్చోట మెలగుచుండె॥

మంజ॥ అంతకొన్నాళ్ళు జనినపైని నా। యింతికి నెలసరి దప్పగ
చింతిలి పరిచారికలు భయమ్మున। చిత్తంబులనిగురొప్పగ॥

2 మిన్నకున్న మోసంబువచ్చునని। కన్నెన జనిబాణునకుగ
విన్నవించిరది చేతులు మొగిడిచి। వినయంబున ప్రభువరునకుగ॥

గీ॥ అటులెరింగించినంత బాణాసురుండు। కటముల దరగ దంత సంఘ
టనక్రోధ। ముట్టిపడ వీరసైనికు లొక్క మొగిని। తన్ను వెనుకొన
కూతు సదనము జొచ్చె॥

వచ॥ ఇట్లరుదెంచి కుమారికా నిలయంబు కలయంబరికించి అనిరుద్ధువిం
గాంచి రోషావేశంబున దూరిన నతండలుక దలపక వినయంబుజూప
బాణుండదయుండై సైనికులంజూచి యీగొల్లనిబంధింపుడన వారలు
పైరాకృష్ణు పౌత్రుండు. సగుణ కార్ముకుండై పదింట నేనింట నిర్వ
దింట నందరం బడగూల్చి బాణుండు దారసిలి శతప్రదరంబులనతని
నదలింప నతండిరువదియైదు బాణంబుల దొడిన బలిపుత్రుం డతని
కార్ముకంబును విరచి పైబడి బంధించి చెరయందుంచె-నావల—

మంజ॥ ఒక్కదినంబున ద్వారక కృష్ణుం। డోలగంబు నందుండగ
అక్కడ కరుదెంచెను వారదుడను సం। యమీంద్రుడొక్కండదుగ॥

2 హలికృష్ణాదులు యామునిని। నర్ఘ్యపాద్యాదుల వలరించి
బలికిరిట్లు తమబంధుమిత్రులకు। శలమ్ముల నెరిగించి॥

గీ॥ నారదా సర్వలోక సంచారి వగుట। నడుగుచున్నార మనిరుద్ధుడంతి

పురము । లోనశయనించి మరునాడు　గానరాడు । చింతిలుచునుంటి
మతని వృత్తాంతమేమి॥

వచ॥ నీకెరుగవచ్చునంతవర కెరిగింపుమన నారదుం డిట్లనియె-

మలయమారుతము—రూపకం.

ప॥ అఖలభువన ధారుడవీ । వదియెరుంగవా ...ఆ...ఆ ॥అఖి॥

అ॥ నిఖల మెరిగినట్టి నీకు । నేదెల్పం గలాడనా ॥అఖి॥

మి॥ సుఖముగ నిదురించెడు మన । సూనశరుని తనయునితో
సుఖయింపగ బాణాసురు । సుతమాయంగొని చనియెను ॥అఖి॥

2 అనిరుద్ధుండా యంగన । నతిను కేళి దన్పుచుండ
వనితకు చూలొదవె తండ్రి । వినికోపంబున సంగర

మి॥ మున జామాతను బంధిం । చెను కారాగారంబున
మనిచె శోణనగరంబున । నుండెను మీపౌత్రుండిపు ॥పఖి॥

చ॥ అని యెరిగించినంత చటులాగ్రహ దుస్సహ చిత్తుడై రణం
బున దనుజేశు గీడ్పరచి ముగ్ధుల పౌత్రుని దెత్తమురదరుగా
జనవలె లెండటంచు హరి । సాత్యకి సాంబయుతంపు సేపలం
గొనిచన శోణపూర్వరముర్గా వినెనంతట బాణుడింతయున్॥

వచ॥ నేటికింగదా? నాసహస్ర భుజంబుల తీటదీరు పోరొనగూడినదని
సంతసించి దనుజచమూ సమేతుండై పురినిర్గమించి యాదవ బలం
బుల డీకొనె—

గీ॥ నింతగనుగొని బాణుని యింటబంటు । వలెనటించెడు హరుడునుప్ర
మథగణము । తోడనడువగ రణభూమి వేడుకలర । జేరెదివిజసమూ
హంబు దేరిచూడ॥

వచ॥ నంత నిరువాగుల రణంబావహిల్లె, నందొండొరుల ద్వంద్వ సమ
రంబు వర్ణింప నశక్యంబు. శ్రీకృష్ణ శంకరులును, కుమార మారు
లును, కుంభాండ కామపాలుడును, బాణతనయ సాంబులును,
బాణసాత్యకులును, రథిక రథికులు, నాశ్వికాశ్వికులు, గజారోహక
గజారోహకులును, పదాతులు పదాతులును, తలపడిఘోరంబుగా
పోరాడుచుండ—

మంజ॥ వివిధాస్త్రంబులతో శంకర । మురభేది రణం బెల్లరకున్
తవుభయ మొదవించెను కొండొక । తడవుకు హరిభల్లముకున్॥

గీ॥ నిస్పృహత బొంది శార్వాణి నేత వృషభ । రాజమూపున వ్రాలిన రాక్షసేంద్రు। డెరిగి శ్రీకృష్ణునిం దాకి శరముల విలు । నెడసి రథ సారథుల బాసి గుడిచెచింత॥

వచ॥ అంత బాణుండు పురికి బరువిడి శైవజ్వరమను శక్తినొండు బంపిన నద్దానిపై కృష్ణుండు వైష్ణవ జ్వరంబు వైచిన నదిమోడి హరిశరణు జొచ్చె నావల శంకరుండు దెప్పరిల్లి ప్రాంజలియై

కమాచి—త్రిశ్రగతి.

ప॥ కరుణాకర మానేరము । క్షమియింపుము పరమాత్మా హరి ॥కరు॥

అ॥ దురితంబొనరించినాడు । యెరుగక భక్తుడు బాణుడు ॥కరు॥

చ॥ పరమ పావనంబయ్యె వానితను । భావంబులు నీదర్శనమున
చిరుతని దీవించి నన్ను । చింతించి వరంబొసగుము ॥కరు॥

2 మనుమని వదలించి పుత్రి । మదిరంజిల నిచ్చి పెండ్లి
ఘనగతి గావించి పుచ్చు । మని బాణుని యొప్పించెద

చ॥ మును ప్రహ్లాదుని వంశం । బును గాచెదనని యనవే
కినుక బూనవలదు హేళన । క్రీడగ దలపుము మురహర॥కరు॥

చ॥ అనుచు నుతించి శంకరుడు యాహరి మన్ననలంది బాణునిన్
గని హరితోడి బాంధవము గల్గున యెంతటి వారికేని నీ
మనమున శంకబూనక కుమారిని య య్యనిరుద్ధు కిచ్చి య
త్యనుపమ లీల పెండిలి రయంబున సల్పుము నాగనాథరున్॥

వచ॥ సమ్మతించి హరితో సఖ్యంబు గావించి యుషానిరుద్ధుల వివాహం బాచరించి యరణంబుల నొసంగి పీడ్కొల్పిన—

సీ॥ పౌత్రునితో పౌత్రితో మురవైరి ద్వారకా ప్రవేశము గావించె తన్మావరుడగు । నృగుని శాపంబు దీర్చె నానృపుడనె నెటు । లవలి వృత్తాంతమంతయు నానతీవె॥

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

18. కుచేలోపాఖ్యానము.

సీ॥ ధరణీశవినుసుయోధను పుత్రిలక్షణ వాసుదేవునకు జాంబవతికతన
గలిగిననందను ఘనబాహుబలయుతు సాంబునివరియించి సాహసించి
హస్తినాపురినుండి యతనితో వెడలిన కౌరవేశునుఁవిని కర్ణముఖుల
తో వెంటడివిలి పెన్దురమున సాంబుని నిర్జించిబంధించి నిలిపెజెరను
గీ॥ నారదునిమూలమునవిని నందతనయు। డింతపోరికిగవిసిన చెంతనున్న
సీరి సంధినిగావించి చేసెసాంబ। లక్షణాపరియము సలక్షణముగ॥

మంజ॥ ఆవల కుశలంబుగ ద్వారక పుర। మందు కృష్ణుడుండంగ
పావన గానరతుండు నారదుఁడు। పద్మనాభు జూడంగ॥

వచ॥ అరుదెంచి హరికినమస్కరించి సుఖోపవిష్టుండై యిట్లనియె॥

కాపడ—త్రిశ్రిగతి.

ప॥ మనవిగైకొనుమయ శౌరీ। మహితస్వర్ణ వసనధారీ॥ మన॥
అ॥ మునిజనమానస విహారి। మురదానవ సంహారీ॥ మన॥
2 నాకొక కోరికగల్గి। శ్రీకరమిము జేరితివిని
చీకొట్టెదో పోనిమ్మని। చేతువోసాయము దెలియదు॥ మన॥
3 మదనుడదయుఁడైనా।' యెదచూరల బుచ్చెగాన
సుదతినొకతె నొసగికామ। సుఖముపరార గొనజేయుము॥ మన॥
మ॥ అనిప్రార్థించిన కృష్ణుడిట్లను మహాత్మా నాపదార్వేలకా
మినులందొక్కతె నీనెయింతటి తలంపే మీకు సంధిల్ల నే
వనజాతాక్షి గృహంబునందిపుడు నేవాసంబుగావింపనో
గనియాలింగన చుంబనాది క్రియలన్ గావింపుమానారదా॥
మంజ—అనియెరిగించిన వల్లెయంచుచని। యానారదు డంతంతన్
వనజాతాక్షుని మాయనెరుంగక। వాడవాడలకు జనెవింతన్॥
గీ॥ ఒకటపాడుచుండు నొక్కచో నాడుచు। నుండు నొకటనవ్వు నొకట
తగుల। మందునొక్కచోట నారగించు నొకంట। పవ్వళించు కృష్ణ
పతిముదమున॥
వచ॥ నారదుండిట్లెల్లర గృహంబు లందును కృష్ణ పరమాత్మం గాంచి
యతని మాయా మహిమ కబ్బురమంది యొకయెడ కృష్ణుపాదంబు
లంబడి—

కీల్వా—ఆది.

ప॥ దేవా! నీమహిమ గనగలనా ॥దేవ॥

అ॥ భావజ జనకా నీ। భక్తుడ దయగనుము ॥దేవా॥

2 నిన్ను నమ్మియున్నవారి। కెన్న మోక్షము పెరటి సురభి
యన్నమాట మదిని నమ్మి। యున్నవాడ దయాశరథి ॥దేవా॥

3 ఒక్కరుండ వెట్టులుదయ। పెక్కురు కాంతల నేలుమ
వొక్కొ-యనుచు శంకదోచి। యుంట నిటులు గావించితి
పెక్కు-లేల దేలసితీ వక్షలిత। బ్రహ్మచారి వనియో ॥దేవా॥

వచ॥ యిట్లు ప్రార్థించి కృష్ణానుగ్రహంబంది నారదుండరిగె. నావల నానాదేశాధీశులకు దెంచి దేవా! జరాసంధుని దుండగంబుల సైరింప జాలమనిన వారల నూరార్చి పంపి కృష్ణుండు నారదుని ప్రేరేప నతండిందప్రస్తంబున—

సీ॥ ఆచార్యునొద్ద విద్యాభ్యాసంబు గావించుతరి కౌరవులు పాండుతన యులపస। నోర్వజాలక విషంబోగిరంబుననిడి పాముల గరపించి పవనతనయు। జలములం బడవైచి చంపగాజాలక లాక్షాగృహంబున లాఘవముగ। పాండుతనయుల కుంతి పవ్వళింపగజేశి యగ్నిరగు ల్కొల్పి టరసిభీము॥ గీ॥ సాయమున చావుదప్పి వేషములు విప్ర బాలురట్టులు ధరియించి పరచి యేక। చక్రపురినుండి ద్రుపదు మత్స్యంపు యంత్రి। ముడిపి ద్రౌపది పెండ్లాడి యుంట నెరిగి॥

మంజ॥ ధృతరాష్ట్రుడు పిలపించి సగము ధా।త్రీతలము వారికిడగ నా అతిమోదంబున నిందప్రస్తము నం। బాండవు లుండంగనా॥

వచ॥ నారదర్షిచని రాజసూయాధ్వరం బాచరింప నొప్పించిన ధర్మ జుండు శ్రీకృష్ణుని రావించి యెరింగించిన కృష్ణుండు—

గీ॥ భీమపార్థుల గొనిచని భీమణబలు। డగు జరాసంధు నురుమాడి యఖిలరాజ। లోకమును గెల్చి మునిబంధు లోకమలర। యాగమును ధర్మజుని పేరసాగజేసె॥

వచ॥ అందగ్ర తాంబూలంబెవరికిచ్చుటయను సందర్భంబునంభీష్ముండు—

తోడి—చతురశ్రగతి.

ప॥ ఇపదగునా ధర్మజా ॥యిడ॥

అ॥ పుడమీశుకు శ్రీకృష్ణ మూర్తి కగ్రతాంబూలం ॥బిడ॥

2 సకలలోక పూజ్యుడు సుర। సంఘవందితుడు దయామయు
డకలంకుడు వేదవేద్యు। డద్భుత చరితుడు ముఖ్యుడు ॥నిడ॥

మంజ॥ అనియొరిగించిన శిశుపాలుండతి। కనలుచు నిట్లనియోనా
చనదీతని బూజింప వెర్రి గా। ల్లనికి యేలనివి తెలియనా॥

జంఝూటి—త్రిశ్రగతి.

ప॥ ఇంత తెలివి తక్కువపనియా। యిటుసేయుదే ధర్మజా ॥యింత॥

అ॥ స్వాంతమందు జంకులేక యెట్టులు। శాంతనవుడు చెప్పనీకు ॥నింత॥

1 జలకమాడు స్త్రీజభామల। వలువలు గొనినందుల కా
కలికిని యాలనుజంపి। కులికిన ఘనకార్యము కా
తలప సత్యభామ కాలి। తన్నులు దిని నందులకా
తెలుపు మగ్రతాంబూలము। దేనికి యీతనికిడుట ॥యింత॥

సీ॥ వృద్ధుడంచెంచిగావించెదే పూజయీవసుదేవుకన్నను వయసుగలదె
శూరత్వమదినీవు చూచిపూజింతువే జరతనయునకు నోడిపరచెగాదె
ధర్మజ్ఞుడనిమదిదలచి చేయుదెపూజ నాపగాతనయున కగునెనాటి
చక్రవర్తియటంచు చక్రిని పూజింతె రారాజుకున్నంత రాజ్యమేది

గీ॥ గొల్లకొంపలవెంబడి చల్లపాలు। దొంగిలుచు జీవనముచేయు చుండ
గీడు। యేమితిలకించినా నామహీశులున్న। సభనుకృష్ణుని పూజింప
సాగితీవు॥

వచ॥ అనిన భీష్ముడిట్లనియె—

సీ॥ బాలహంతకి యయిపాలలో విషముంచుకొనివచ్చు పూతనంగూల్చి
నాడు। తల్లిగట్టినరోట తగముద్దులంగూల్చిగంధర్వ యుగమనుగాచి
నాడు। మన్నుదిన్నాడని యన్నచెప్పగ తననోటిలో బ్రహ్మాండ
కోటిజూపె। కాళీయఫణి ఫణాగ్రములపైని తాండవమాడె సురలు
వేడంగ మున్ను॥ గీ॥ కంసునిం గాలయవనునిన్ కసిమసంగె। కొండ

పైకెత్తి రక్షించె గోపకులను। యిట్టి శ్రీకృష్ణు సరిపోల్ప నెవరి
కగును। యగ్రపూజకు తగునట్టి యనఘుడితడె॥

మంజ॥ అనవిని కృష్ణుడు శిశుపాలునకే। యాచరింపుడీపూజ
మనుజేశ్వరుడను గాను నాకిదే। మాక్కిదగు సల్పుపూజ॥

వచ॥ అనిన దమఘోషాత్మజుండిట్లనియె—

గీ॥ అద్దిరా గొల్లడా నీవయారసంబు। క్రోధమున కేరుజడియను రుక్మి
ణీసతి। దొంగిలిననాడు నీచావుతొలగె నిందు। తప్పదిక నగ్రపూజ
కతంబునవిను॥

గీ॥ కృష్ణుడిట్లను యీాదుండగీడు నాకు। మేనమరదియగుట తల్లి మేలు
గోరి। యుంటశతపరాధముల్ సైచియుంటినింక। నూరకొనజాలవీని
యాయువిదెతీరె॥

మంజ॥ అనికృష్ణుడు ధర్మజు డొసంగిన। యాపళ్ళెరముగ్ బూని
కనలుచు విసరిన దునిమెనతని చ। క్రాయుధంబునై పూని॥

వచ॥ అంత రాజసూయాధ్వరంబు పూర్తియయ్యె—

గీ॥ హలధరుడునంత తీర్థయాత్రాభిలాష। నరిగెయావంతి కాశ్యయోధ్య
ప్రయాగ। గయకురుక్షేత్రమాయు శ్రీకాళహస్తి। రామగుండము
నాదిక్షేత్రంబులకును॥

దేవగాంధారి—ఏకతాళం.

ప॥ కురువంశోద్ధారవినుము। కుచేలుడొకడు పేద ॥కురు॥

అ॥ ధరణిసురుడు యోగరతుడు। దైవభక్తి తత్పరుడు ॥కురు॥

2 శ్రీకృష్ణుని బాల్యసఖుడు। చిరిగిన వలువలు దాల్చి
తేకువ మునిపల్లెలోన। దివిరి తపంబొనరించెను ॥కురు॥

వచ॥ ఆకుచేలున కర్థాంగియగు వామాక్షియందు యిరువది యేడ్గురు
కుమారు లుదయింప-

గీ॥ వీరవరచూడమే నిరుపేదవాని। కధికసంతాన మొకనాకు ఆకటనక
నకలుపడి విప్రనందనుల్ యొకగతి తమ। జననికడకేగి యిటులేడ్వ
ఖాగిరంత॥

హిందుస్తానిముఖారి— చతురశ్రగతి.

ప॥ అమ్మా మేమాగలేమే యీ । యాకలిబాధకు వరనిముసంబైన॥ అ॥

1 ప్రొద్దునెత్తికొచ్చెనే యొక । ముద్దైన మాకీయజాల వేమిగతి॥ అమ్మ॥

2 కడుపుసొదబెట్టెనే యిక । గడిగ్రాసమైన తిండిలేక జీవింపగాలేమె॥ అ॥

మ॥ అని వాపోయెడు పుత్రులంగనుచు దానాత్మేశు సాన్నిధ్యముం
జని నాథాయిటు జూడుడీ నిసువు లన్నా కాళ్లకుంజుట్టిరే
మనియూరార్చెద నాకటం బడిరిటుల్ యాలోచనల్లేక కూ
ర్చొనిన న్నేమిఫలంబు లెండనిన పారుం డుస్స్వరం చిట్లనుం॥

మంజ— వనితా దారిద్ర్యాంబుధి లోపల । బడిమునిగెదు మనకుం
గనదరియించెడు నౌకగిలదెయెటు । గడచునేమిగావింతుం॥

వచ॥ వామాక్షి యిట్లనియె.

గీ॥ మీరు ద్వారకనాథుని కూరిమిసఖు । లంచువింటినిగాన నయ్యనఘు
దరిసి । లేమినిందెల్ప సాయంబు నేమియేని । సేయడే పోయిరండు
మీచిత్తమువల॥

వచ॥ అన కుచేలుం డబలా! అతండు నేనును బాల్యసఖులము. ఏడి చా
లాకాలంబయ్యె నదిగాక నేనా కడు పేద నతండా రాజాధిరాజ భోగ
పరుండు. నన్నిపుడు నిరసింపక పూర్వమైత్రిం జూపునే॥

గీ॥ యెట్టులైనను శ్రీకృష్ణు పట్టణంబు । చేరుటయెటెన్ను దర్శన శ్రీలభించు
గాని రిత్తచేతుల ప్రభు గానబోదు । నాయనుచు చింతగల్గునో
హంసగమన॥

మంజ—అన వామాక్షియు నాథాయటుకులు। గొని తెచ్చితినొకరింటం
జినబాలుని పోరుడుప వానిగొని । శ్రీకృష్ణుని గనుగంటం
2 మంచిదిలేయని యాకుచేలుడుం । పంచచెరుగు నందుం
కొంచెము యటుకులుగట్టిద్వారక । కుం జనెగనగ ముకుందుం॥

వచ॥ మెల్లమెల్లగా నడచుచు పాంథజనంబుల పదంబుల వాడిసూదుల
క్రియగుచ్చుకొని వెచ్చరక్తంబు నూద్చు తుమ్మముండులతో
నొప్పారి, జననిష్ఠనమూర్ధంబులందావ్రు హరికిశోరంబులదరి పారజేయు

సింహశరభ వ్యాఘ్రాది దుష్టమృగసంతాన ధ్వనులతోకూడి, గంధర్వయువతీజనగాన ప్రముది తోల్లాసంబున ఫణంబులవిప్పి యాడు భుజంగ సమూహముతో మీరి ప్రచండవండకరకరోష్ణ వేదనా నివారణో ద్రిక్తచిత్తమత్త మాతంగవిహారిత ఫుల్లకల్హారార విందాలంకృత సరోవరంబులం జెన్నారి, శుకపిక శారికానికాయ సమృద్ధంబై యలరారు కాంతారంబు నిర్గమించి యనేక జనపదంబులం దాటి యమునానదిం బల్లకట్టుకంబునం గడచి ద్వారకానగరంబుచేరి శ్రీకృష్ణుని దివ్యభవనంబుండాసి లోజొరంబోవ ద్వారపాలకులు అడ్డగించి—

పంతువరావళి—చతురశ్రగతి.

ప॥ బాపడా। నిలునిలుమిక ॥బాప॥

అ॥ లోపలకేగగ నీవెటు। లోపెదు చిరిగిన గుడ్డల ॥బాప॥

2 రాజాధి రాజులదె। యీజనులందర గనుము
మోజకృష్ణు దర్శనమున। కుండిరి నీకెటులౌను ॥బాప॥

3 పొద్దున నిద్దురలేచి నీ। మొగముచూడ గతులుండవు
వద్దన్నను వినక లోని। కద్దిరపోనుంటివి చాల్ ॥బాప॥

గీ॥ అనుచు నడ్డగింప నాకుచేలుండేమి। బలుకలేక ద్వారపాలురకడ। నిలచి మదినిహరిని నిల్పి యీగతి ప్రార్థ। నంబు సల్పదొడగె నర పతివిను॥

సావేరి—రూపకం.

ప॥ మురళీ ధరవర। గోపకిశోరా ॥ముర॥

అ॥ శరణంటిని నను। కరుణింపుమురా ॥ముర॥

2 నీమూర్తిని గను। నాశవచ్చితిరా
శ్రీమనోహరా। చెలికాడనురా ॥ముర॥

3 ద్వారపాలు రిటనిల్పిరిరా నా
నేరమేమి నేకుచేలుడనురా ॥ముర॥

ఉ॥ అంతిపురంబునందు దనయంగనలందరు చేరిసేవ ల
త్యంతము సల్పుచుండ మృదు తల్పమునం బవళించి రుక్మిణీ
కాంతుడు నేకుచేలుడను గావుము నిల్పిరి ద్వారమందు నం
చెంతయొకర్ణగోళమున కేగిన దిగ్గనలేచి ప్రేమమీఱ॥

వచ॥ ద్వారముకడ కరుదెంచి కుచేలునిం గౌగలించుకొని యెదహత్తు
కొని లోనికిం దగురీతిగొనిచని తనహంసతూలికా తల్పముంజేర్చి—

మంజ॥ జలములు రుక్మిణిపోయ పాదములు। చక్కగాగడగి కృష్ణుండు
వెలగల చీనాంబరముల పాద। మ్ముల తడియొత్తెనుజుండు॥

గీ॥ తక్కగల కాంతలెంతయో మొక్కి వీవ। నలను వీవగ గంధమ్ము
నలదకృష్ణు। డాకుచేలుని పాదంబులంటి మర్ద। నంబుచేయుచుదారల
నరసియనియె॥

మంజ॥ నాకుభక్తుడై సతమునన్ను విడ। నాడక కొల్చునెవండు
తేకువ వానికి నేభక్తుడనై। దివిరిసేవింతు జుండు॥

కం॥ మిత్రమ కుశలమె నీదు క। ళత్రంబుకు నీకుశుభమె లావణ్యవతుల్
పుత్రులు పుత్రికలెందరు। యాత్రిజగమ్ములను ధన్యుడీవె కుచేలా॥

వచ॥ అన దేవా! నీకృపామహిమంబు కతన నందరుంగుశలమే. పుత్రు
లిర్వదియేడుగురు జనించిరని మిన్నకున్న శ్రీకృష్ణుండు తలయూచి-

భాగేశ్వరి—చతురశ్రగతి.

ప॥ చెలికాడా మరచితివా। చిన్ననాటి మననడతలు ॥చెలి॥

అ॥ తలపులొకటి గాగగురుని। ధామంబున మెలగుటలో ॥ చెలి ॥

2 గురుసతి యొకదినము వంట। చెరకు దెండు యడవిలోన
కరిగి యనగ నీవేనును। యరుగమా? వర్షము రాదె ॥చెలి॥

గీ॥ యిట్లు చిన్ననాటి వెరిగించి కృష్ణుండు। నన్నుచూడ వచ్చినాడ
విదియె। చాలునాకుకాన్క సాదరంబున నేమి। తెచ్చినాడ వేది
తెమ్ము సఖుడ॥

వచ॥ అని గోర కుచేలుండటుకుల నిడుటకు శంకించి మిన్నకున్నంత

కృష్ణుండు వాని చేలాంచలంబునన్ముడిచిన యటుకులువిప్పి బ్రహ్మా
నందంబున నొకపిడికిలి భుజించి వేరొక పిడికిలిం బట్టిన—

మంజ॥ ధవుని కరము తెమలించి పట్టి వై। దర్భి యిట్లు తానని యెఁ
యివియే చాలును భోగ భాగ్యముల। నిడుట కింక వలదని యెఁ॥

గీ॥ కృష్ణుఁడావల మిత్రున కిడిచిరత్న। రత్నభూషలు చీనాంబరంబు
లొసగి। వీడుకొలిపిన పారుండు వెడలి నిజపు। రంబుగనుగొనియమిత
విభ్రాంతుడయ్యె॥

కేదారగౌళ—ఏకతాళం.

ప॥ అతుల విభవమీపురంబు। నొరావర్ణింప దరమె ॥అతు॥
అ॥ నుతియింప గదగి భవనము। లతియున్నతమై దనరెను ॥అతు॥
2 వీధులతి విశాలమ్ములు। వివిధ విపణి వారమ్ములు
సాధుజనుల యాశీస్సులు। సౌఖ్యమె రూపందె ననగ ॥నతు॥

మ॥ అనివర్ణింపుచు యీపురం బెదియొ నయ్యబ్జాక్షు శ్రీద్వారకఁ
గొనదాజీరికి నంచు వింతవడు నగ్గోవింద పాదార విం
దనతద్భక్తియుతుఁ కుచేలుదరి కాంతారత్నముల్ చేరి పా
వనచారిత్రి భవత్పురంబిదియె దివ్యద్దేహమ్ముఁ మీయదే॥

వచ॥ అని యొక దివ్యమందిరాంతరమునకుం గొనిచని రంత వా మాక్షి
సభూషయై యరుదెంచి నమస్కరించి దేవా యిదియంతయు తమ
దయయును శ్రీకృష్ణానుగ్రహంబునను లభించెనని యెరిగించిన నా
కుచేలుండు సంపద తనకుగానట్లుగా దలంచిభగవద్భక్తివీడక తరించె.
సూర్యోపరాగ సమయంబున—

మంజ॥ గ్రహణస్నానమ్మును గావింపగ। రామకృష్ణు లెదదలచీ
గృహిణుల బంధుల పరిచారకులతో। గేహంబులెల్ల విడచీ
2 మునుభార్గవ రాముండు క్షత్రియుల! దునిమి వారిర క్తమునఁ
ఘనసదులను శమంత పంచకము। గానగు వానినొసర్చెఁ॥

వచ॥ అట్టి శమంతపంచక నదీస్నానార్థంబుచని కృతస్నాతులై యటకరు దెంచిన యౌశీనర, మాత్స్య, కురు, కోసల, విదర్భ, సృంజయ, కాంభోజ, కేకయ, మద్ర, కుంతల, ఆరట్ట, కేరళాది భూపతులను నందగోపాది గోపాలురను, ధర్మభీమార్జున నకుల సహదేవులును, భీష్మ ద్రోణధృతరాష్ట్ర గాంధారి, కుంతి, ద్రోవది, హిడింబిసంజయ విదుర, కృప, విరాట, భీష్మక, ద్రుపద, శైబ్య, దృష్టకేతు,కాశీరాజ, దమఘోష, విశాలాక్ష, బాహ్లిక, భూరిశ్రవ, సోమ దత్తి, యయూ రోగ్రసేన, యుద్ధవాదులంగలసి యిష్టాగోష్ఠిం బ్రొద్దు పుచ్చుచుండ నందు నందయశోదలంగని దేవకీవసుదేవులు—

శా॥ మాకుంగల్గిన నార్వు రాత్మజుల ప్రేమంబూన్చి దుష్టుండు ము న్నాకంసుడు వధించె. వీనిని త్వదీయానంత కారుణ్య ప్ర జ్ఞా కార్యంబుగ చూడగంటిమని సంప్రార్థింప నాలించి యా శ్రీకృష్ణుండు శిరః ప్రకంపనత లేచెఁ యేరికిం జెప్పరే॥

గీ॥ దాతయగు బలినిలయ రసాతలంబు । కరిగి బలిచక్రవర్తి సేవాదు లంది । యతనికడనున్న దేవకి సుతులనార్వు । రను గొనుచు వచ్చి యిచ్చెను జననికంత॥

వచ॥ దేవకీ దర్శనంబునను శ్రీకృష్ణమాత్మ. తను స్పర్శంబునను యా బా లురు దేవతామూర్తులం దాల్చి హరికినమస్కరించి సత్యలోకమరిగిరి॥

మంజ—అనపరీక్షితుడు దేవతలీగతి । యగుటకే కత మొజుండీ
వినవేడుకగల్గెను వృత్తాంతము । వినిపింపు దఘము జెండీ॥

వచ॥ పూర్వము మరీచియను వానికి నర్ణయను కామినికిని వీరు నందను లై జనించిరి. భారతీవిధాతలంగని తండ్రి కొమరితలకే సరసమా యని నవ్విన విధాత బ్రహ్మరాక్షసులుగా శపించిన వీరు హిరణ్యా కశ్యపునకు పుత్రులై జన్మాంతరంబున శ్రీకృష్ణ సోదరులై జనించి కంసుచే నిహతులైరి.

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

---

19. సుభద్రాపరిణయము

—:0:—

మోహన—ఖండజాత్యేకతాళం

ప॥ ఆలింపు హరిచరిత। దూలింపు పాపమ్ముల ॥నాలిం॥

అ॥ మేలెంచి భాగవత। మీావుసర్వమును ప్రేమ.॥ నాలిం॥

2 హరితనయుడు యతియై। హరిసోదరింగూడి
దురమందు హలిప్రముఖ వరులను నిర్జించిన కథ ॥నాలిం॥

వచన—యిందప్రస్థ పురంబునపాండవు। లింద్రవైభవము తోడఁ
సాంద్రకీర్తితో రాజ్యపాలనము। సల్పుచుండిరొకజాడఁ॥

గీ॥ యొక్కనాడుచేరె నక్కడ కతిప్రేమ। శౌరిగాన రతుడు నారదుండు,
అర్ఘ్యపాద్యవిధుల నతనిపూజించి ధ। ర్మజుడు గోరెనిట్లు మర్మ
మొకటి॥

పూరికల్యాణి—రూపకం.

ప॥ మానిచంద్ర సుగుణసాంద్ర। మానితనిర్జర చంద్ర॥ మాని॥

అ॥ మాననీయ నామదినొక సం। శయము బాధగొల్పుచుండె ॥ మా॥

చ॥ దేనికైన మాతమ్ములలో। గానికలహ ముదయింపదు యీ
మానిని ద్రోవదికతమ్మును। మానంబై నన్నునేచు ॥ మాని॥

2 తరుణినొకతె నేవురుదగ। వరియించిరిగాన మెప్పు
దరమటిక కలుగునోయని। నిరతము క్షోభించుచుందు

చ॥ పెరవూహింపుడుదీనికి। సురముని వాగమవినుడవు
నిరసింపగలేము జనని। యెరిగించెను యేవురకని॥ మాని॥

సీ॥ అనిన నాతడిట్టు లనియె నొక్కయుపాయ మెరిగింతు మీారలేవురు
వినుడు। యొకొక్కరీతిసనొక్కొక్క వత్సరంబేలుడు తగవురాదించు కేని
యింకొండుయొక్కడు యీాసతినేలుచునుండ పైవారలీయఁగ్మలిగృహ
సీమకేతేరగా చెల్లదగ్గైన పండ్రెండు మాసంబులు నిండుభ క్తి

గీ॥ తీర్థయాత్రాభి గమనంబు, దేవపూజ। సల్పగావలె నీరీతి సమయ
మాను। డనగనెల్లరు నట్లొప్పిరంత కొంత। కాలమరిగెను యొకనాడు
కౌరవేశ॥

వ॥ విప్రసంరక్షణార్థ మర్జునుండు ధర్మజుపాలి వత్సరంబున ఆయుధ స్వీకారమాచరించి పాంచాలీనిలయ ప్రాంగణంబున జనుటతటస్థించె॥

కం॥ సమయంబు తెరగు పార్థుడు । యమనందనునాజ్ఞ నొక్కహాయన మును యా। త్రామతిజనె నరులంటి మ । హామతులకు నొరులుచె ప్పగావలయు నొకో॥

వ॥ యిట్లుచని గంగానదిని మున్గుచుండ నులూపియను నాగాంగన వరియించిన నద్దానిం బెండ్లాడి కొంతకాలముండి వెడలి చందనావతీ పురంబుడాసి పూవనంబుం జేర॥

ఉ॥ అంగజుశాతమార్గణము నాబడు సుందరదేహవల్లి దూ లంగ సఖీజనంబులతి శ్రావ్యమనోహర గీతిబాడ స ర్వాంగదుపూజకై కుసుమ రాజిగ్రహించుచు రాజకన్య చి త్రాంగదగాంచె నిర్జిత మదారిపరాక్రము శక్రనందనుౝ॥

మంజ——కనిమోహంబెదనాటిన తండ్రికి । వినిపించెనంత నతడుౝ జనిపార్థునిగొనివచ్చి కూతునిడి । సల్పెపెండ్లి నతివేడ్కౝ॥

వ॥ ఆతరి నచ్చిత్రాంగదకు జనించిన పుత్రుండు బభ్రువాహనుండన బరగి మాతామహ కులోద్ధారకుండయ్యె నంత ఫల్గుణుండు రైవతకాద్రిచేరినట్లు నరకమారకుం డెరిగి వానిందరిసి యిట్లనియె-

సురట——చతురశ్రగతి,

ప॥ ధర్మరతా కుంతిసుతా। ద్వారకలో కథవింటివె॥ ధర్మ॥

అ॥ నిర్మలమ్మాది మాచెల్లెలు। నిన్నువలచె నెరుగుదుగద॥ ధర్మ॥

2 అగ్రజుడగు సీరపాణి। యంకుల కొడబడకయె మా యగ్రజనకు తనయునకిడ । నాలోచన సల్పుచుండె ॥ ధర్మ॥

కం॥ కావున నీవిటనొకయతి । గావేషము వేశియుండగావలె రాముం డేవేళ యతులనమ్ముచు। సేవించును దాననిన్ను జేర్చునింటికిౝ॥

వ॥ ఆవల సమయంబుచూచి సుభద్రం గొనిచనుమని రహస్యంబుగా నెరిగించి చనిన——

సీ॥ కస్తూరికా తిలకంబున నలరు మోమందున సూర్ధ్వపుండ్రంబుదీర్చి
తపనీయచేల బంధనసొప్పకటియందు సరవికాషాయవస్త్రంబుదాల్చి
శరణాగతా భయాభరణ యుక్తంబైన దక్షిణకరమున దండమూని
శత్రునిర్మథన భాస్వద్గాండీవముదాల్చు డాకేలనేక కమండులువుదాల్చి
గీ॥ నిలచెసంయమియన భూమినేతయార ।అంగనల పొందురోశిసన్యాసి
యగుట । భావ్యమెటనైన నిప్పుడీ పార్థుడిచట । అంగనామణి గోరి
సన్యాసియయ్యె॥
వచ॥ శ్రీకృష్ణు మాయావచనంబుల బలరామాదులు రైవతకాద్రి
కరుదెంచి అందంబుగల చిత్రంబుల కన్నులపంగువు గావించుకొని
నిర్గమించెనుతరి నమ్మాయాపానింగాంచి——
మంజ॥ శ్రీకృష్ణుండామాయ యోగికడ । జేరి యంజలి ఘటించి
ప్రాక్కృత కర్మంబులు సర్వంబును । బాసెననుచు పూజించి॥
గీ॥ వందనంబిడ నాతని వనితలెల్ల । రటులగావించి రతడు శర్వార్పణంబ
టంచు బలుకుచుంకాని యొండనడుకన్ను । లెత్తిచూడడు వారల
నించుకేని॥
వచ॥ బలరాముండా యోగిని సమీపించి పూజా నమస్కారంబు
లొనరించి——

భైరవి——త్రిశ్రగతి.

ప॥ మనవివినుము వో । మునినాథా నా ॥మనవి॥
అ॥ గనుకుమమ్మ మీా । కరుణ తోడుతను ॥మన॥
2 చాతుర్మాస్యలు । జల్పుడు మాయింట
సేతుము మీాపూజ । సేవలు భక్తితో ॥మన॥
మ॥ అనిపం గృష్ణుడు వల్కునగ్రజ యితండాలోచనంజేయ నా
మనమేమో మృషయోగిగా దెలుపు నేమానోపయి న్నింటిలో
ననిల్పుందగదన్న శేవతిథవుం డ్లబించ రాదంచు నా
మునినిన్వొండి సభక్తిగోర నగి యోభూపాల యాతండనుక॥

ఆనందభైరవి—చతురశ్రగతి.

ప॥ బలరామా! బలరామా!

అ॥ ఖలశాత్రవ భీ। కర సంగ్రామా ॥ బల ॥

2 ఆనందమొందవెను నీమాటలు। నాలకింప నేవ్రతమొక
డూనితి నటుజల్పుదేని। మీనిలయంబున నిల్చెద ॥బల॥

3 అవివాహితయగు ను క్షవ। యస్కను పావనచరితను
తవ్రగతి సేవింపనాకు। దార్పగలవె యోచింపుము ॥బల॥

గీ॥ అనిన బలరాము డార్యయోజన లవేల। కలదు సోదరి మాకు విద్య
లను వాణి। రూపమునరతి శాంతికుద్దీపనంబు। యాసుభద్రను మీ
సేవకై నిలుపుదు॥

వచ॥ అని యొడంబరచిన కృష్ణుండు—

మంజ॥ అన్నా యీవ్రతమొందైనను మును। విన్నామే యోజింపక
కన్నామే యిటువంటిమునిని చెలి। గావింతువె పూజింపక॥

సీ॥ కాషాయవస్త్రముల్ గట్టిగా మొలజుట్టి శిరమున పెంజెడల్ చేర్చి
చుట్టి। రుద్రాక్షపేర్లు పేరురమున ధరియించి। మోమునిండుగ తెలి
బూదిబూశి। జపమాల కరమున చక్కగా నమరించి పాదములందు
పావాలుదొడిగి। పర్వతవనములంబడి సంచరింపుచు ముక్కుబట్టుక
లోన మూల్గుచుండి గీ॥ మునులమనుచును కొందరు బుధుల
మంచు। గురువులమటంచు స్త్రీల నెక్కువగ దరికి। దీశి వారల
మోసంబుజేశి మాన। మును గ్రహింతురునిక్కంబు మోసగాండు॥

వచ॥ యీయోగియు నట్టిడేయని నామంబునందనుమానంబు పొడము
చున్నది. ఆవల నీయిష్టంబన హలాయుధుండు—

కేదార—చతురశ్రగతి.

ప॥ చాలుచాలు పలుకకురా ॥చాలు॥

అ॥ యేలయిట్టి మానుల శం। కింపవలదురా సోదర ॥చాలు॥

2 పరమ తపోధనులౌముని। వరులపట్ల నిట్లగు నే
మెరుగమె పెక్కుర నీకిపు। డిటులోచె నిదేమొ ॥ చాలు॥

3 మునులన నింద్రియములు లణచి। వనుల కందమూలంబు
లను భక్షింపుచు నుందురు। యనదగదిటువంటిమాట ॥చాలు॥

వచ॥ అనిన కృష్ణుండిట్లనియె—

సీ॥ మేనకారతిలోన మెలగి చేసినతపంబుమగు కౌశికుండు మునియెగాదె
వారనారీ స్తన భరిత దేహుండైన ఘనరుష్యశృంగుడు మునియెగాదె
మాంధాతతనయుల గాంధర్వవిధిగూడి తనిసిన సౌభరి మునియెగాదె
శర్యాతినృపతికిజామాతయైసుకన్యనుగూడు చ్యవనుండుమునియెగాదె
మునులతపములు నిట్టలు మోహనాంగి। దరియు దనుకనె యితని
వద్దను సుభద్ర। నందముల బ్రోవు నవయవ్వనాంగి నుంప। జనదనగ
హాలి వినక యమ్మునినిచూచి॥

వచ॥ దేవా దయచేయుండని సభక్తియు క్తంబుగా దోడ్కొని చని యొక
నిలయంబున న్నిల్పి సుభద్ర నతనిసేవకై నియోగించిన కొన్ని దిన
మ్ములు గడ చన-

మంజ—వలసిన యుపచారంబులొనర్చు సు। భద్రనుగని పార్థుండు
చిలుకవజీరు శరంబుల కులికియు। చేయిబట్టగానుండు॥

గీ॥ బాలయిాగదవే మంచిపానకమ్ము। తెమ్ముతరుణాంగి మేలుఫలమ్ము
లిపుడు। వలయుచూపించు మల్లె మొగ్గలుయటంచు। చతురవచ
నంబులన్మది నతడుదెల్ప॥

మంజ—ఒక్కదినంబు సుభద్రపార్థునకు। నోగిరంబు నమరించీ
మ్రొక్కియిట్లుల నె మునివరకోరగ। బుద్ధిగలిగె నాలించీ

2 మంచియుత్తరం బిందుతప్పేవ। మన్నింపుండనగా
నంచయాన సంశయ మదేలతగు। నభిలాషనుయడుగంగా॥

వచ॥ అనిన సుభద్రియిట్లనియె-

గీ॥ మిారుగనబోని దేశంబు లేరుచూచి। యుందురైనను నడిగెద యో
గివర్య। యింద్రప్రస్తపురంబు మిారెన్నడైన। గంటిరా పాండవుల
నందు గాంచినార॥

కం॥ వారందరు నొకచోను। న్నారా వీరాగ్రగణ్యు నరునెరుగుదురా
చేరెనె యాత్రాదిక సం। పూరితి గావించియిల్లు మునికులవర్యా॥

వచ॥ మాయాయోగి యిట్లనియె—

ఆఠాణ—రూపకం

ప॥ అతివావిను దెల్పెద నీ। వడిగిన ప్రశ్నకు నుత్తర ॥యతి॥
అ॥ సతతము నేనింద్రప్ర। స్థ పురంబుననె యుందు ॥యతి॥
చ॥ అతిబాహుశాలి క్రీడి। కమిత హితుడ నేనతఁడుఁ
యతడే నేనుగ వర్తిలు। గతి యెల్లరెరింగినదియే ॥యతి॥
2 యిరువురమును యాత్ర। పరత దిరుగుచుంటి మిట
కరుదెంచితి గోకర్ణము। నందునుండి పాండవులం
చ॥ దరునీకు చుట్టలెగద వారం। దరిలోన పార్థునడిగెదు
తరుణీ నీమది నాతడు। దగిలెనేమొ వచియింపుము ॥యతి॥

ఉ॥ దాపగనేల నీపయి నతండనురక్తుడునాట కోమలీ
తాపసి వేసమూని నిరతంబు త్వదీయ సపర్యలంది నీ
చూపుల పల్కులన్మదిని। జొక్కుచు నియ్యెడనుండెక్రీడి సం
తాపముబాపి కౌగిట నతంబతిప్రేమ వసింపజేయవే॥

వచ॥ అని చిరునవ్వునవ్వి యోగివేసంబుజ్జగించిన సుభద్ర సిగ్గిలి బిరబిర
పరవంబోవ నర్జునుండడ్డిన నాపెయిట్లనియె—

మంజ॥ పెద్దలుగల్గిరి వారలగోరిన। బావా సమ్మోదమొందీ
ముద్దుగ బెండిలి గావింతురు యిటు। మూర్ఖత యేలను జెండీ ॥

గీ॥ అనిన పార్థుండుబేల నీ జననిజనకు। లన్నలును వారిభార్యలు · నంద
రెరిగి। యేయిటులు యిష్టపడిరి నీకేమిభయము ! రమ్మురమ్మని
యామెకరమ్ముబట్టె॥

వచ॥ యిట్లు కౌగిటందార్చి ముద్దాడి శ్రీకృష్ణునిపంపున వాకిటనిలచిన
యరదంబుపై నర్జునుండు సుభద్రనునిల్పికొని యింద్రప్రస్థపురంబు
తెరవుబట్టిన యవ్వార్త నెరింగి బలరాముండు సేనలం గూర్చుకొని
కవిసిన—

మంజ॥ కవ్వడి భీకరసంగ్రామంబున। గడగి యదుబలంబుఁ

దవ్వులబుచ్చిన హాలాంకుడాహవ। దర్పమ్మున పైరాగ॥

గీ॥ కూరిరనారాచముల హాలింబారజేసి। పార్థుడరదంబు నిలుపక పరపి యిందరి। ప్రస్త పురమునుచేరె ద్వారకను రాము। కడకుకృష్ణుండు నల్లన నడచి యనిరె॥

వచ॥ అన్నా! విచారమేల. మేనత్తకుమారుండగుట స్వతంత్రించి గొని పోయెనని యూరడించి—

గీ॥ తల్లిదండ్రులనెల్ల బాంధవజనముల। తోడగొంపోయి ధర్మజుతోడ కుంతి। తోడమోచించి యచట పార్థునకు సుగుణ। సల్పిరతి వైభవంబున సంతసమున॥

వచ॥ ఆవల శ్రీకృష్ణపరమాత్మ భార్యలందరు సంతానంబుగల్గి వంశాభివృద్ధిని గావించిరి. వారిలో ప్రద్యుమ్న, అనిరుద్ధ, దీప్తిమంత, సాంబ, మిత్ర, బృహద్భాను, మిత్రవింద, వృక, అరుణ, పుష్కర, దేవబాహు, శృతదేవ, సునంద, చిత్రభాను, వరూధక, కవి, అగ్రోధ, అను పదునెనమండ్రు ప్రముఖులు. బలపరాక్రమ శేముషీదురంధరులు. కృష్ణునకు కుబ్జయందు, యశోకుడనువాడు జనించి నారద శిష్యుండై విష్ణుభక్తి నవలంబించె—

మంజ॥ విను శ్రీకృష్ణుని వంశంబును నే। వినుపించెద భూపాలా
వినదగు జన్మము పావనమై తగు। వేధనుతంబది చాలా

2. పట్టమహిషియగు రుక్మిణిగర్భము। ప్రద్యుమ్నుడు గలిగె
దిట్టయాతనికి యనిరుద్ధుండను। దేవనుతుండొగి గలిగె॥

గీ॥ అతనికుదయించె వజ్రుండు నతనికి ప్రతి। బాహుడు జనించె నరయ సుబాహుడతని। కుద్భవంబయ్యె వానికి నుగ్రసేను। డతనికతిబాహు బలుడు జన్మంబునందె॥

కం॥ వానికి శతసేనుండను। ధీనిధిజనియించె నిట్లు ధీవర శ్రీకృ
ష్ణుని వంశవృద్ధి నందెను। భువనావన పార్థపౌత్ర పుణ్యచరిత్రా॥

వచ॥ ఇది శ్రీమద్భాగవతంబను మహాపురాణంబునందు దశమస్కంధంబని శుకమహర్షి పరీక్షిన్నరేంద్రున కెరిగించె నావల—

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



శ్రీరస్తు—అవిఘ్నమస్తు.

శ్రీగురుపరబ్రహ్మణేనమః.

శ్రీ కృష్ణ భాగవతము.

(హరికథ)

ఏకాదశస్కంధము

—————:౦.—————

20 జనమేజయ రాజ్యప్రాప్తి.

వచ॥ ఇట్లు సుఖంబులందేలు శ్రీకృష్ణపరమాత్మకడకు వాణీపురందరాది
బృందారకు లరుదెంచి నమస్కరించి—

కళ్యాణి—రూపకం.

ప॥ అఖిల లోకేశ కృష్ణ। అఘవినాశ సర్వేశ ॥అఖ॥

అ॥ సుఖము లందె లోకమ్ములు। చూడ దుష్టహతమయ్యెను ॥అఖ॥

చ॥ ఇక వైకుంఠము జేరగ। నిదే యదను సమకూరెను
సకలముడిగె భూభారము। శరణుభక్త మందారమ ॥అఖ॥

2 భూలోకంబున నీవు। బుట్టి నూటయిర్వదైదు
శ్రీలలనాధీశ యేండ్లు। జెల్లె కలియుగంబుడాసె

చ॥ నేలయందుంట నీకోహరి। చాలుదుష్టదమనమయ్యె
బాళిదేవతలు మొక్కుచు। బల్కుమనిరి యిటు శ్రీకృష్ణ ॥అఖ॥

వ॥ అని మొరిగించి యాజ్ఞగొని యందరుచన్న ముకుందు డాసువ్రా
జ్ఞనములజేరి యేడుదివసంబులకు న్గలివచ్చు ద్వారకా
జనపద మబ్ధిలో గలయు సత్వరమంత ప్రభాసతీర్థమం
దునవసియింప బోండనుచు తొందరబుచ్చిన యుద్ధవుండనున్॥

మంజ॥ దేవానీపాదంబుల నెత్తరి। నేవిడువక ప్రాణింతుర్
భావంబున శంకాతంకంబులు। పరిమార్పవె భావింతుర్॥

వచ॥ అనిన శ్రీకృష్ణుండు యుద్ధవుని దరిజేర్చుకొని ద్వారక నిశ్శేషంబు గావించి యుద్ధవా! యింద్రియసౌఖ్యంబుల గోరక మానస వాగక్షి శ్రోత్ర ఘ్రాణేంద్రియ గృహ్యమానంబగు వస్తుజాతంబులెల్ల నశ్వరంబని నమ్మి దారేషణ, పుత్రేషణ, ధనేషణంబుల వర్జించి మోదఖేదంబు లసయుండ వైవర్తింపుము. దారుమధ్యభాగంబున ననలుండు సూక్ష్మరూపున వర్తించునట్లు శరీరంబున జీవుండు వసియించినటించు గావున పంచేంద్రియంబులకు దృష్టంబగు పదార్థంబనిత్యంబు. నిత్యదృష్టి బ్రహ్మంబని తెలియుము. దేహి కర్మలబ్ధ దేహుండై యుండియు సంసారమమతలు విడచి నిశ్చయజ్ఞానయుతుండై స్వప్నలబ్ధపదార్థము నిజము. గాని క్రియ మాయాకల్పిత ప్రపంచము. అనిత్యమేయని నిశ్చయించుకొని యమని యమయాసన ప్రాణాయామ ప్రత్యాహార, ధ్యాన, ధారణసమాధియను నష్టాంగ యోగమ్ముల లభించు అణిమాద్యష్ట సిద్ధులు యీమాయలోని వేననిసద్గురు చరణార విందంబుల దరిజేరి చతుర్విధ శుశ్రూషల నాచరించి జీవబ్రహ్మైక్య సంధానం బెరింగి తత్వమసీతి వాక్యార్థ లక్ష్యార్థంబులం దెలిసి అదియు ననిత్యం బేనని యావల నిర్వికార పరిపూర్ణంబు నెరింగి యొరుకను విసర్జించిననరుండే జన్మరాహిత్యపదవి గాంచునని యెరిగించిన యుద్ధవుం డిట్లనియె.

మంజ—దేవా నీరూపంబే యేయెడ। దివురునద్దాని దెలియర్
నాపీనుల పర్వంబుగ దెల్పుము। నావినుమని హరియనియెర్॥

వచ॥ కురుక్షేత్రంబున జరిగిన కురుపాండవ రణమధ్యంబున పార్థునకు నాయెరింగించిన గీతలలో దశమాధ్యాయంబు నంగల యద్దానిని వినుము. భూతంబులం దాధార భూతంబు నేను. సూక్ష్మంబులజీవుండను. దేవతలయందు పద్మగర్భుడను. వసువుల హవ్యవాహను

డను. ఆదిత్యులలో విష్ణువును. రుద్రులలో నీలలోహితుడను. ఋషు లలో నారదుడను, ధేనువులలో కామధేనువును, సిద్ధులలో కపిలు డను. దానవులలో ప్రహ్లాదుడను. గ్రహములలో చంద్రుడను. నాగములలో వాసుకిని. మృగములందు సింహంబును. వర్ణంబుల నోంకారంబును. నదులలో గంగానదిని. గిరులలో మేరువును వృక్ష ములలో నశ్వత్థంబును. వ్రతములలో నహింసయు. భాషణమ్ముల సత్యభాషణమ్మును. ఋతువులలో వసంతఋతువును. మాసంబులలో మార్గశీర్షంబును. యుగములలో కృతయుగమ్మును. యక్షులలో కుబేరుండను. వానరులలో నాంజనేయుడను. రత్నంబులలో పద్మ రాగంబును. దానంబులలో అన్నదానంబును. తిథులయందేకా దశియు. మద్విభూతులుగా నెరుంగుమని యెరిగించి—

గీ॥ యాదవులు యన్యోన్య వైరానుభూతు। లై రథగజాదులం గూడి ప్రాణములను। వీడిరను వార్తవిని హరివెడలి రాము। మూర్తితో ఘోరకాననమునకు జనియె॥

మంజ॥ మార్గమధ్యమున హాలి శ్రీకృష్ణుని। మాటపై నొకటనిలచీ నిర్గమించె వైకుంఠము హరియొక। నికుంజము క్రిందనిలచీ॥

సీ॥ శయనించి దక్షిణచరణంబు వామపాదంబుపైనిల్పి మోదంబుతోడ సంగుప్త మాడించుటరసి యొక్కకిరాతుడియొక హరిణికర్ణాగ్రమనుచు దలపోసి కరమునందలి శరమ్మునువీడ గానది శ్రీకృష్ణు కాలియందు దవిలిన వాడతి తందరనంచుచు హరిపాదముల వ్రాలియఘమొనర్చి

గీ॥ వాడనాకిది బాయునే నరసురముఖ। వినుతు గొట్టితినని యతిభీతిపేర లుంగుననుయేమ్ము బోయకేలుంగవగోని। యనియె మోదంబుతోడ శ్రీహరియిట్టులను॥

తోడి—చతురశ్రగతి.

ప॥ వగవనేల యీాచిన్నిపనికి నో। భక్తాగ్రణి గుణశాలీ వాలీ ॥వగ॥

అ॥ తగదెయిట్లు నన్ను చేయు నీ। పగదీరెను నామాటచెల్లెను ॥వగ॥

2 పూర్వజన్మమున నీవువాలివై । పుట్టినపుడు నేరఘురాముడ
పర్వతధీరుని నినునేనొక । వలనుచాటు నుండి కొట్టితిని ॥వ॥
3 రామనన్ను మోసమున నీవిటు । ప్రాణంబులకుం బాసితివే నిను
యీమాత్రిని గావింతునంచంటి ! వెరుగ వేదానిని త్తరిని దీర్చితి॥వ॥
మ॥ అనియారార్చినవాడు శ్రీహరిని భక్త్యావేశతన్ చూచుచున్
తనువున్ వీడి వికుంఠమేగెను సురల్ దైత్యారికిం బుష్పచం
దన యుక్తంపు విమానముందిగిచి పైనంజేర్చి జైశబ్ద నా
ద నినాదంబులతోడజేర్చిరి మహాత్మా దివ్యవైకుంఠమున్॥
వచ॥ పరీక్షున్మహారాజా! యిది శ్రీమహాభాగవతంబునం దేకాదశస్కంధ
మని యెఱిగించి—

ద్వాదశస్కంధము

కం॥ వినుభావి కాలగతులున్
జననాథ బురంజయాఖ్య జనపతివంశం
బును కొంతకాలమేలిన
వెనుకను మౌర్యులు ధరిత్రి విభులౌదు రొగిన్॥
మంజ॥ ఆమౌర్యుల పాలనమున నొక్క మ । హా బలుండు చెన్నొందున్
భూమినిగనగా చంద్రగుప్తుడని । మోయుకీర్తి జగమందున్॥
వచ॥ మౌర్యుల పాలన పన్నెండువందలయేండ్లు చన్న వెనుక కణ్వవంశ్యు
లేలుదురు. వీరలు మున్నూట నలుబది యేనబ్దంబులు పాలించిన
ఆవల మ్లేచ్ఛాదు లీధరాపాలనంబాచరింతురు. యవనులెనమండ్రును
బర్బరులు పదునాల్గురు, గురుండులు పదమువ్వురుం బాలింతురు.
అప్పటికి కలివి జృంభించి ధర్మసత్య దయాహీనులై జనులుక్రోధ
మాత్సర్యంబులంబొందుచు స్త్రీబాలగో ద్విజాదుల సంహారంబు
నకు జంకక రోయక పరధన పరస్త్రీకాములై రజస్తమోగుణరతులై
యల్పబల యల్పజీవులై అన్యోన్యవైరాను భూతులై ప్రభు వేష

భాషాను రక్తులై వర్తింతు రంత మేఘంబులు జలసూన్యంబులు యోషధులల్పఫలదంబులు. సస్యంబులు నిస్సారంబులు నగునట్టితరి దేవదేవుండగు నారాయణుండు ప్రజాపాలన తత్పరతశంభలగ్రామం బున విష్ణుయశుండను విప్రునకు కల్క్యవతారుండై జనించి కౄర ఖండనం బాచరించు నత్తరి శంతనుని అగ్రజుండగు దేవాపియు నిక్ష్వాకువంశజుండగు మరుత్తును ప్రభువులై ధరాపాలనంబు గావిం తురు. కృతయుగ ధర్మంబు నడచును—

మంజ॥ నేనుమృతుడ నౌదునంచు మదిలో । నేలరేడ చింతిలకు
మానిత భాగవతం బాలించితి । మరలరావు యీయిలకు
2 పదునెన్మిది పురాణముల లోపల। నిదికడుముఖ్యంబు
సదమల మోక్షంబొసంగు దీనివిన । జాలినవారికి నిక్కంబు॥

వచ॥ ఇకపురాణంబుల వివరంబాలింపుము. నాజనకుండగు వ్యాసుండు బ్రహ్మపురాణంబు పదివేలును (10000) పద్మం బేబదియైదు వేలు (55000) విష్ణుపురాణ మిరువదిమూడువేలును. (23000) శైవం బిరువదినాల్గువేలు (24000) భాగవతము పదునెనిమిదివేలు (18000) నారదం బిరువదియైదువేలు (25000) మార్కండేయంబు తొమ్మిదివేలు(9000) ఆగ్నేయంబు పదునైదువేలనన్నూరు(15400) భవిష్యోత్తరంబు పదునాల్గువేలయైదువందలు (14500) బ్రహ్మకై వర్తంబు పదునెనిమిదివేలు (18000) లైంగంబు పదకొండువేలు (11000) వరాహంబు యిరువదినాల్గువేలు (24000) స్కాందంబెను బదియొక్కవేల నూరు (81100) వామనంబు పదివేలు (10000) కూర్మంబు పదునేడువేలు (17000) మాత్స్యంబు పదునాల్గువేలు (14000) గారుడంబు పందొమ్మిదివేలు (19000) బ్రహ్మాండంబు పన్నెండువేలు (12000) మొత్తము నాల్గులక్షల (400000) గ్రంథం బని యెరిగించెనని సూతుండు శౌనకాదుల కిట్లనియె.

మంజ—తక్షకుండు కోలాహలమాంత్రికు । దారిలోనగనిమణులన్
లక్షలకొలది నిచ్చిపంపె వెను। రానీయక నృపుకడకున్॥

చ॥ ధరణిసురుండు వాక్కరుడు ధాత్రివిభుంగను కాంక్షపంచు దా
కరమునబూని యేగుట తగంగని తక్షకుడంకుజొచ్చె భూ
సురుడు నృపాలుకిచ్చుట విషోరగమంటిన తోన శ్రీహరీ
శరణని యాపరీక్షితుడు చయ్యగనేగె వికుంఠమంతటన్॥

వచ॥ నృపాలుమరణంబున కందరు విచారించి రతనికుమారుండగు జనమే
జయుం డొక్కింత విచారించి కృత్యంబులందీర్చి సర్పయాగం బాచ
రించుచు శ్రీవిష్ణువుచే వారింపబడినవెనుక మునులు రాజులు జనమే
జయునకు—

కేదారగౌళ—చతురశ్రగతి.

ప॥ పట్టాభిషేకముగా। వించిరి జనమేజయునకు॥ పట్టా॥

అ॥ దిట్టప్రజాపాలనమున। ధీరుడు రణకోవిదుడని॥ పట్టా॥

2 మంగళతూర్యములు మ్రోయ। అంగనలు సేసలిడ వా
రాంగన నృత్యములు సెలగ। సకలమునులు దీవింపగ ॥పట్టా॥

3 గోపాలకృష్ణకవి। కోరికకావ్యములు వ్రాయ
భూపాలురెల్లమెచ్చి। పొగడకనుల పండువుగ॥ పట్టా॥

ఇది శ్రీమహాభాగవత పురాణంబునం ద్వాదశస్కంధము.

—♦ గద్య. ♦—

ఇది శ్రీమద్బాలా త్రిపురసుందరీ వరప్రసాద లబ్ధ కవితా లంకార
శ్రీమత్కౌండిన్యసగోత్ర పవిత్ర కొప్పరపువంశ పయఃపారా
వార తారాజార అప్పయామాత్య పౌత్ర గుర్వయ
మంత్రిపుత్ర రాజ్యలక్ష్మాంబా గర్భ శుక్తిముక్తా
ఫలాయమాన గోపాల కృష్ణమూర్తి
విరచిత
శ్రీకృష్ణభాగవతము సర్వము
సంపూర్ణం.

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
8	12	గృధ్రి	గృధ్రి
9	22	తవ	తెల
10	28	పుత్రుల	పుత్రులు
11	25	పాదలై	పాదపై
12	22	దేవా	దేహి
19	8	విదురుండై	శల్యుండై
22	8	స్నేరో	స్నేహో
28	18	పద్ది	పడ్డి
30	18	డతి	డ్లతి
31	19	లడి	ఽమడి
34	11	చాల	బాల
	15	కెంను	కెందు
35	16	విజా	యువిజా
36	20	తంబు	తలంబు
40	8	నుండై	నుండే
41	10	వికుతం	వికుంత
	20	కిగ్ల	కీగ్ల
43	25	నిటేల	నిటుల
50	7	పఖి	పఖి
	10	దను	దన
55	13	వర్యో	వరొ
57	13	బిర	చిర
58	14	దుమికి	దురికి
61	2	పధి	పతి
63	16	అమ	అనూ
63	25	కేల	ఏల
65	10	మందు	మంద
68	9	నాడు	నాదు
71	20	హాతు	హాత
73	27	కుక్కు	దిక్కు
74	16	దేని	జేని
76	21	యంద	యండ
78	20	దేగు	దేగి
79	15	యక్షి	యర్థి
80	10	నిందరక్	నిందిరక్
83	23	రమా	రమ్యా
87	20	తిని	తివి
88	6	సుండు	సంసు
	12	యన	యిన
	20	కిపిడి	పిపి
90	11	అర్ఘ్య	అర్ఘ్యశ్రీ
92	13	నాక్షి	నాక్ళి
95	13	బునా	బునసా
98	1	క్కు రుముసల్	క్కు ముసలక్
	16	నిభూ	విభూ
103	20	లాడు	లాడుచు
104	5	పైట్లై	పట్టి
105	6	కునకక్షైపు	కునక్షైపు
106	19	సులలై	సులపై
107	6	గదని	గదలి
108	4	యకు	యశు
109	25	రులై	రుడై
111	17	యింపక	యింపకు
	25	ముస్వ	ములస్వ
113	24	వారి	నారి
115	5	వచ్చినా	వచ్చినా
117	9	నీక	నీక
118	6	వసం	వాసం
	15	తికె	తికి
121	8	నటుం	సంతు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
121	4	నెంచె	నెంచి
123	22	హిన	హీన
124	7	వేదుచ్చు	నేదుచ్చు
127	12	గొవ	గొనగ
129	5	గాధి	గాధికి
	6	హుంకు	హుంఘు
129	20	సైప్ర	సైప
130	27	చెడు	చెవు
131	9	కంతి	కంతు
	20	విటు	నిటు
	28	ఋప్ప	యిప్పు

N. B:—ముఖ్యమైన లోపంబులనే వుదహరించితిని. పాఠకులు ముందుగా సవరించుకొనవలయును.

చందాదారుల పేర్లు.

వరంగల్లు.

నేరెళ్ళ లక్ష్మీనరసయ్య గారు.

తోగర్రాయి (కరీంనగర్ జిల్లా)

నాగమళ్ళవీరయ్య వ॥ వీరమల్లు గారు.
కోటరామారెడ్డి కొ॥ సదాశివరెడ్డి ,,
కోట మల్లారెడ్డి వ॥ రాజిరెడ్డి ,,
తిప్పిరెడ్డి మల్లారెడ్డి వ॥ రామిరెడ్డి ,,
బోనగిరి బుచ్చయ్య వ॥ బాలరాజు ,,
పరాంకుశం లక్ష్మణస్వామి నాయబ్
నగునూరి రాజమల్లు వ॥ బాలగాడు
బోనగిరి గౌరయ్య వ॥ బాలరాజు ,,
నాంపల్లి క్రిష్ణయ్య వ॥ నంబయ్య ,,

కనుకుల.

నాగమళ్ళ సోమయ్యగారు
మీసా వేంకట్రామయ్య వ॥ మల్లయ్య గారు.
రామిడి వెంకట్రామయ్య వ॥ రాజయ్య ,,
ఆలూరి వీరభద్రరావు వ॥ బుచ్చయ్య ,,

మామిడాలపల్లె.

బాణాలబుచ్చయ్య వ॥ చంద్రయ్య గారు.
గొట్టుముక్కల మల్లయ్య వ॥ లక్ష్మయ్య ,,
కొమ్మిడి నరసయ్య వ॥ రామచంద్రయ్య ,,
చింతల రాజిరెడ్డి వ॥ లక్ష్మారెడ్డి ,,
చింతల బుచ్చిరాజిరెడ్డి వ॥ లక్ష్మారెడ్డి ,,
కోట మల్లారెడ్డి వ॥ వెంకటనరసింహారెడ్డి ,,

పెదబొంకూరు.

తాటిపల్లి ముత్తిలింగం వ॥ పాపయ్యగారు

పెదకలువల.

వెలిది వరమ్మగారు
కేశెట్టి రామయ్య వ॥ కిష్టయ్య గారు.
కముటాల రాజయ్య, లింగయ్య ,,
యర్రోజులక్ష్మయ్య ,,

కొత్తపల్లి.

తోడుపునూరు నారాయణ వ॥ మల్లయ్యగారు
కన్నా అనంతమ్మ ,,
చెరుకు రంగారెడ్డి వ॥ రామయ్య ,,
చెరుకు నరసింహారెడ్డి వ॥ వెంకటరెడ్డి గారు.
చెరుకు క్రిష్టారెడ్డి వ॥ కేశవరెడ్డి ,,
చెరుకు నరసింహారెడ్డి వ॥ రామయ్య గారు.
చెల్లూరి రాజయ్య వ॥ చంద్రయ్య ,,

సుల్తానాబాద్.

ముస్తాల బాలరాజు సీతయ్య వగైరా గార్లు

గర్రెపల్లి.

పర్వతభట్లరామచంద్రయ్యరాజేశ్వరరావుగార్లు

పెద్దాపల్లి జాగీరు

యెల్లంకి ముత్తయ్య వ॥ లచ్చయ్య గారు.
యెల్లంకి రాజేశం వ॥ లింగయ్య ,,
అల్లంకి సాంబయ్య వ॥ బాలరాజు ,,
మాడిశెట్టి వేమయ్య వ॥ రామయ్య ,,
రామిడి హనుమంతు వ॥ రాజయ్య ,,
పెనుగొండలచ్చయ్యభార్యరంగమ్మ గారు.
కన్నా లక్ష్మయ్య, వీరేశం ,,
కన్నా సంగయ్య వ॥ లక్ష్మయ్య ,,
నాళ్ళ రామయ్య వ॥ సిద్దయ్య ,,
కొత్తి రామయ్య ,,
ఆకినపల్లిఅగయ్య ,,
బొడ్ల మల్లయ్య ,,
వేముల రామయ్య లక్ష్మయ్య
నైడాశంకరయ్య వ॥ భూమయ్య ,,
నైడా వెంకటేశం వ॥ రాజయ్య ,,
మంతెన మాణిక్యం వ॥ లక్ష్మయ్య ,,
పెనుమళ్ళ రామస్వామి వ॥ ముత్తిలింగం ,,
జవ్వాజి సత్యనారాయణ ,,
అల్లంకి బుచ్చయ్య వ॥ రాజయ్య ,,
తోడుపునూరి నాగయ్య వ॥ రాజలింగం ,,
మూగల బుచ్చయ్య ,,
యెల్లంకి భద్రయ్య వ॥ సాంబయ్య ,,
యెల్లంకి లింగయ్య వ॥ బోజయ్య ,,
కత్తెర్ల రాజన్న ,,

ఊటూరు తా, హుజూర్ అబాద్.

ముద్దసాని వెంకట బుగలారెడ్డి గారు.

తాడికల్లు.

భూపతి శంకరయ్య. గారు.

సీతంప్యాట.

చందా సర్వలింగం గారు.

చంపా రాజేశం గారు.
గంటె లింగయ్య ,,
వర్రెడ్డుల వల్లయ్య ,,

బూచనూరు

గిద్దె రమణారెడ్డి గారు.
కొమురవెల్లి రామచంద్రయ్య ,,
అనంతుల వీరయ్య ,,
అనగం వెంకన్న ,,
అనంతుల విశ్వనాథం ,,
కుసుంబా శేషమ్మ ,,

ములకలపల్లి.

వడిజ వీరన్న వ॥ రాజయ్య గారు
గంగిశెట్టి రాజలింగం వ॥ శ్రీరాములు ,,

ఉయ్యందన తాలూకు.

ఈర్లపాటి నాగభూషణరావు గారు.
పరాశరం వెంకటరమణాచార్యులు ,,
చెరుకూరి సత్యనారాయణదాసు ,,
చెరుకూరి చెలమాదాసు ,,
కటకంచిన కోటయ్య ,,
కటకం రామలింగయ్య ,,
ఉప్పలపాటి వెంకటప్పలరాజు ,,
~~రేపూరి~~ వెంకయ్య ,,
అత్తోట వెంకటాద్రినాయుడు ,,
,, చినవీరయ్య ,,
బండారు రామయ్య ,,
అత్తోట చినకోటయ్య ,,
,, అప్పయ్య ,,
,, పెదఅప్పయ్య ,,
,, జానకయ్య ,,
,, రత్తయ్య ,,
,, నరసింహయ్య ,,
,, చినవెంకయ్య ,,
,, చినఅప్పయ్య ,,
,, శివయ్య ,,
,, వెంకయ్య ,,
,, రా॥ కో॥ వెంకయ్య ,,
,, కోటయ్య ,,
రాయపాటి నాగయ్య గారు.
డిటో రాఘవయ్య డిటో
రాయపాటి సుబ్బయ్య గారు
డిటో నరసింహయ్య డిటో
డిటో కిష్టయ్య డిటో
డిటో శివరామయ్య డిటో
డిటో గురవయ్య డిటో
డిటో వెంకయ్య డిటో
కొట్టెం వీరయ్య డిటో
పులమాల పుల్లయ్య డిటో
కొగ్గమంటు చినకోటయ్య డిటో
వెలమ వెంకయ్య డిటో
వెలమ జమలయ్య డిటో
నూతలపాటి నరసయ్య డిటో
నలజాల నరసయ్య డిటో
రాటాల నూరయ్య డిటో

గుంటూరు.

లంకెల కూరపాటి నరసింహారావు గారు.
కొత్త అలేక దాసోజి డిటో
దేసు వెంకటకోటయ్య డిటో
కొత్తమాసు సత్యనారాయణ డిటో

అచ్చమ్మపేట.

వేములూరి రామయ్య పెరమాళ్ళ బూశికోటయ్య గార్లు.

సత్తెనపల్లి.

చందలూరి శ్రీరాములు గారు.
మట్టా సత్యనారాయణ డిటో
వడ్డి రామలింగం డిటో

చింతిరేల.

వెలిదండ సత్యనారాయణ గారు.
మాగ్గాపురం రామానుజం డిటో
చెరుకూరి కృష్ణాయ డిటో

మల్లారెడ్డి గూడెం.

గుడుంగుంట్ల కృష్ణయ్యగారు.

రేపూరు.

ముడియాల అంకిరెడ్డి గారు.

తెనాలి.

నంబిరాజు సీతమ్మ గారు.

నరసరావుపేట.

వెన్నా కృష్ణమూర్తి గారు.